

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..

4 నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు తెలంగాణ పత్రిక..

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 298 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, ఫిబ్రవరి, 1, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## పేదలు, సామాన్యులపై

# మహాలక్ష్మి కృప ఉండాలి

## పదేళ్లలో విదేశీ జోక్యం లేకుండా జరిగే బడ్జెట్ సెషన్ ఇదే..



ప్రజల ఆశలకు అనుగుణంగా బడ్జెట్: ప్రధాని నరేంద్ర మోడీ

న్యూఢిల్లీ,,జనవరి,31:: బడ్జెట్ సమావేశాలు ప్రజల్లో కొత్త విశ్వాసం, శక్తిని నింపుతాయని.. 140 కోట్ల మంది ప్రజల ఆశలకు అనుగుణంగా బడ్జెట్ ఉంటుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలకు ముందు ప్రధాని నరేంద్ర మోడీ మీడియాతో మాట్లాడారు. 'దేశంలోని ప్రతి పేదలు, సామాన్యులపై లక్ష్మీదేవి ఆశీస్సులు ఎప్పటికీ ఇలానే ఉండాలని ప్రార్థించా. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలి. మూడోసారి ఎన్డీఏకు ప్రజలు అధికారం అప్పగించారు. మూడోసారి సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెడుతున్నాం. భౌగోళికంగా, సామాజికంగా, ఆర్థికంగా సమగ్ర అభివృద్ధి వైపు మిషన్ మోడ్‌లో ముందుకు సాగుతున్నాం. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నాం. కొత్త విధానాల పైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. మహిళలను గౌరవించడం, మహిళలకు సమానహక్కులు, మతఘర్షణలు జరగకుండా తీసుకొచ్చే చట్టాలకు ప్రాముఖ్యం ఇస్తాం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఈ సమావేశాలలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటాం. వేగవంతమైన అభివృద్ధిని సాధించడంలో సంస్కరణ, పనితీరు, పరివర్తన ముఖ్యం.' అని మోడీ అన్నారు. పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరుగుతుందని, ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నానని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశంలో విజన్ ఆఫ్ డెవలపింగ్ ఇండియాను బలోపేతం చేసేందుకు ఎంపీలు సహకరించాలని కోరారు. యువ ఎంపీలకు ఇది ఒక సువర్ణావకాశమని.. సభలో వారి చురుకైన భాగస్వామ్యం, అవగాహన అసరమన్నారు. బడ్జెట్ సమావేశాలు దేశ ఆకాంక్షలను తీరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే పదేళ్ల కాలంలో పార్లమెంట్ సెషన్‌కు ముందు ఈసారే విదేశీ జోక్యం కనిపించలేదని విపక్షాలను ఉద్దేశించి చురకలు ఉంటించారు. విదేశీ వనరుల నుండి అవాంతరాలు సృష్టించే ప్ర యత్నం జరగకపోవడం బహుశా ఇదే మొదటి పార్లమెంటరీ సమావేశం అని చెప్పుకొచ్చారు.

## కేసీఆర్ సరిగా నిలబడితే చాలు..

# కొట్టుడు దేవుడెరుగు

- గోషామహల్ స్టేడియంలో ఆధునిక హంగులతో కొత్త ఆస్పత్రి నిర్మాణం..
- భూమిపూజలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం, దామోదర రాజనర్సింహ

## ఉస్మానియా ఆస్పత్రికి సీఎం రేవంత్ భూమిపూజ



హైదరాబాద్,జనవరి, 31, తెలంగాణ పత్రిక : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభు త్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమానికి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఓడించి ఫామ్‌హౌజ్‌కు పరిమితం చేసినా కేసీఆర్‌లో అహంకారం తగ్గలేదని మండిపడ్డారు. ఫామ్‌హౌజ్ లో ఉండి స్టోరీలు చెప్పొద్దని సీరియస్ అయ్యారు. అసెంబ్లీకి వస్తే ప్రభుత్వం ఏం చేస్తుందో చెబుతామని అన్నారు. ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తే గుమ్మికింద పందికొక్కుల్లా మిగులు బడ్జెట్‌ను మింగేశారని ఆరోపించారు. అబద్ధాల వల్లనే గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని.. పార్లమెంట్ లో గుండు సున్నా వచ్చిందని ఎద్దేవా చేశారు.అయినా.. మళ్లీ ఫామ్‌హౌజ్‌లో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

తమ ప్రభుత్వంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయని అన్నారు. రైతులకు రైతుభరోసా,విద్యార్థులకు ఫీజు రియింబర్స్ మెంట్, రైతులకు ఉచిత కరెంట్,మహిళలకు ఫ్రీ బస్, రూ.500 గ్యాస్‌సిలిండర్స్,యువతకు 50వేల ఉద్యోగాలు ఇలాఅనే పథ కాలు విజయవంతంగా అమలు చేశామని.. బీఆర్ఎస్ హయా ంలోలాగా రాష్ట్రాన్ని దోచుకోవడ ంలేదని అన్నారు. రాఖీసా వంత్‌కు కూడాటిక్‌టాక్‌లోలైకులు బాగానే వస్తాయని.. అదే మాదిరిగా బీఆర్ఎస్‌కు వచ్చాయ నికౌంటర్ ఇచ్చారు.కేసీఆర్ కాలంచెల్లిన రూ.1000నోటుతో సమానం అని..ఆనోటుదగ్గరుంటే జైలుకే తప్పు..ఉపయోగం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు.అధికారం పోగానే ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలతో సంబంధాలు తెగిపోయాయని అన్నారు."కేసీఆర్ సరిగ్గా నిలబడే పరిస్థితేలేదు.ఇకబలంగా కొట్టే దమ్ముఉందా?" అని రేవంత్ రెడ్డిఘాటు వ్యాఖ్యలు చేశారు...

## మార్చి 31లోపు రైతు భరోసా: సీయం



హైదరాబాద్,జనవరి,31, తెలంగాణ పత్రిక: రైతు భరోసాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మార్చి 31 లోపు వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతుభరోసా నిధులు జమచేసే పూచీ నాది అని అన్నారు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. ధనిక రాష్ట్రం అప్పగిస్తే కేసీఆర్) తెలంగాణను అప్పుల కుప్పగా మార్చాడు. ఏనాడు కేసీఆర్ మనం అప్పుల్లో ఉన్నామని చెప్పలేదు. మన దగ్గర సంచుల కొద్ది, గుమ్మిల గొద్ది డబ్బులు ఉన్నాయని అబద్దాలు చెప్పాడు. వచ్చి చూస్తే గుమ్మీలు ఖాళీగా ఉన్నాయి. ఆ గుమ్మీల కింది పందికొక్కుల్లా కేసీఆర్ కుటుంబం మిగులు బడ్జెట్ ను తిని కూర్చుంది. అయినా అధైర్యపడకుండా ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ చేశాం. రూ. 15 వేల రైతుభరోసా ఇస్తామని చెప్పాం. ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కేసీఆర్ ఇచ్చిన రూ. 10 వేలకు పెంచి ఎకరానికి ఏడాదికి రూ. 12 వేలు ఇచ్చేలా రైతుభరోసా కార్యక్రమాన్ని జనవరి 26న ప్రారంభించుకున్నామన్నారు. కేసీఆర్ మాదిరిగా నేను ఎగ్గొట్టేవాడ్ని కాదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, జడ్పీటీసీలు నూటికి నూరు శాతం గెలిపించుకోవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్..

- ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ముర్ము
- అట్టహాసంగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం...



న్యూఢిల్లీ,,జనవరి,31: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలుఅట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ , ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ , లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తో కలిసి పార్లమెంట్‌లోకి ఎంటర్ అయ్యారు. ముఖ్యంగా ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ముకు సెంగోల్ లో లాంఛన స్వాగతం లభించింది. అనంతర ఉభయ సభలకు ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. భారత సామాజిక చేతనుకు మహా కుంభమేళా నిదర్శనంగా నిలుస్తోందని అన్నారు. తమ ప్రభుత్వ మూడో టర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి జరుగుతోందని కొనియాడారు. మూడు కోట్ల పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ రహదారుల అభివృద్ధి కోసం రూ.70 వేల కోట్లను కేటాయించామని పేర్కొన్నారు. దేశాభివృద్ధి ఫలాలలు అందరికీ అందాలనే తమ తపత్రయమని తెలిపారు. 25 కోట్ల మందిని పేదరికమనే ఊబి నుంచి బయటకు తీసుకువచ్చామని అన్నారు. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఉద్యోగులు కోసం 8వ వేతన సంఘాన్ని నియమించామని గుర్తు చేశారు. మూడు లక్షల మంది మహిళలను లక్‌పతీ దీదీగా మార్చాలన్నదే తమ సంకల్పమని అన్నారు. త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారబోతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

## నమ్మి ఓట్లేస్తే ప్రజలను నట్టేట ముంచారు

- రేవంత్ పై కేసీఆర్ ధ్వజం..




హైదరాబాద్,జనవరి,31, తెలంగాణ పత్రిక: కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేసిన ప్రజలను రేవంత్ రెడ్డి నట్టేట ముంచారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ధ్వజమెత్తారు.. ఒక్క హామీ కూడా సరిగా అమలు చేయని అసమర్థ ముఖ్యమంత్రిగా అపఖ్యాతిని ఏడాది కాలంలోనే మూటగట్టుకున్నారం టూ ఫైర్ అయ్యారు.. ఎర్రవెల్లిలోని ఫామ్ హౌజ్ లో నేడు తనను కలసిన పార్టీ నేతలతో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలన పట్ల అన్ని వర్గాలలోనూ అసంతృప్తి ఉందన్నారు. ఈ కాంగ్రెస్ సర్కార్ పై ఇక యుద్ధం చేయా ల్సిందేనని కేసీఆర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చా రు.. రైతులను నిలువు నా ముంచారు.. విద్యుత్ కోతలు వచ్చాయి, సాగునీటి ఇబ్బందుతు రైతులు ఎదుర్కొంటున్నారు.. ఏ ఒక్క పథకం అమలు కావడం లేదు.. కెసిఆర్ కిట్ కు మంగళం.. తల్లి బిడ్డ పథకం అటకపైనా..ప్రశ్నిస్తే కేసులు అంటూ కెసిఆర్ అగ్రహం వ్యక్తం చేశారు..

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై ఇంకెప్పుడు

# చర్యలు..?

## తెలంగాణ స్పీకర్ పై సుప్రీం ఆగ్రహం




హైదరాబాద్, జనవరి,31,తెలంగాణ పత్రిక : బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి ఎళ్లిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్. ముగ్గురు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరిలపై సుప్రీంకోర్టులో వేసింది కారు పార్టీ. వాళ్లపై చర్యలకు టైం ఫ్రేం పెట్టా లని అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. తగిన సమయంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తుది నిర్ణయం తీసుకోవాలని గతంలో రాష్ట్ర హైకోర్ట్ డివిజన్ బెంచ్ ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టులో సవాలు చేసింది బీఆర్ఎస్. బీఆర్ఎస్ పిటిషన్ పై (జనవరి 31) సుప్రీం బెంచ్ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ విచారణ జరి పారు. ఇక,పార్టీ ఫిరాయింపులు జరిగి పది నెలలు అవుతున్న స్పీకర్ ఎటువంటి నిర్ణయం తీసుకోవడం లేదు అని బీఆర్ఎస్ తరపున న్యాయవాది వాదనలు వినిపించారు. కనీసం ఎమ్మెల్యేలకు నోటీసులు కూడా ఇవ్వలేదు అని తేల్చి చెప్పారు. హైకోర్టు రీజనబుల్ టైంలో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

## ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన

# వారి లైసెన్స్ రద్దు

## - మంత్రి పొన్నం



హైదరాబాద్, జనవరి,31, తెలంగాణ పత్రిక: ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారి లైసెన్స్ రద్దు చేస్తాం.. రోడ్ సేఫ్టీఅవేర్నెస్ మాసోత్సవాల్లో భాగంగాగ్రౌండ్ నుంచి ఎన్టీఆర్ మార్గ్ లోవాక్ థాన్ కార్యక్రమాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. రాష్ట్రంలో రోడ్ ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరికి రోడ్ భద్రతపై అవగాహన పెంచేందుకు నెల రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన రవాణా శాఖ. విద్యా సంస్థల్లో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్క్ లను కూడా రవాణా శాఖ ప్రారంభించింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

రోడ్ సేఫ్టీపై అవగాహన చాలా అవసరం.. ఈ అవగాహన వల్ల మనం అందరం ఒక్కొక్కరం ఒక్కరిని కాపా డినా చాలా సంతోషం అన్నారు. జనవరి ఒక టిన ప్రారంభించాం.. గతంలో వారోత్సవాలను మాసోత్సవాలు చేశారు.. బ్లాక్‌స్పాట్స్ ఉన్న వాటిని గుర్తించి వాటిని పూడ్చే ప్రయత్నం మొ దలైంది.. రవాణా శాఖ ద్వారా ప్రజలకు అవగా హనకల్పించాలని అనుకున్నాం అని ఆయన తెలి పారు.

స్పీడ్ థ్రిల్స్, బట్ ఇట్స్ కిల్స్ అని చెప్పారు. ఇక, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి లైసెన్స్ రద్దు చేస్తామని పేర్కొన్నారు.

ఇక, ముందు నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.. ఇక, ఇదిఅందరి సామాజిక బాధ్యత..అందరం పాటిద్దాం..అవగా హన కోసం హైదరాబాద్ నలు మూలల నుంచి విద్యార్థులు కదిలి రావడం చాలా సంతోషంఅన్నారు. రాబోయే కాలంలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్క్‌లు పెద్ద సంఖ్యలో ప్రారంభిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## ఆప్‌కు ఏడుగురు ఎమ్మెల్యేలు రాజీనామా..



న్యూఢిల్లీ,జనవరి,31: మరో ఐదు రోజుల్లో ఢిల్లీ అసెంబ్లీ పోలింగ్ జరగనుండగా అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. ఏడుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం తమ లేఖలను ఆప్ కన్వీనర్ కేజ్రివాల్‌కు పంపించారు. కాగా, ఈ ఏడుగురు సిట్టింగ్‌లకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ఆప్ టికెట్లు నిరాకరించింది. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు అంటీ ముట్టనట్లుగా వ్యవహరించిన ఎమ్మెల్యేలు.. మరో వారంలో పోలింగ్ అనగా కీలక నిర్ణయం తీసుకున్నారు.

## మోడీ-ట్రంప్ భేటీపై ఇరు దేశాలు ప్రయత్నాలు..



న్యూఢిల్లీ,జనవరి,31: ప్రధాని నరేంద్రమోడీ అమెరికాపర్యటనపై ముందస్తు ఏర్పాటు జరుగుతున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇటీవల ప్రధాని నరేంద్రమోడీ, యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ఫోన్‌లో మాట్లాడుకున్నట్లు మంత్రిత్వ శాఖ చెప్పింది. ఇరువురు నేతల భేటీపై రెండు దేశాలు కృషి చేస్తున్నట్లు తెలిపింది.

"'భారతదేశం–అ మెరికా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రధానమంత్రి అమెరికా పర్యటనకు ఇరు పక్షాలు కృషి చేస్తున్నాయి. పర్యటనకు సంబంధించిన నిర్దిష్ట తేదీలను తగిన సమ యంలో ప్రకటిస్తారు" అని చెప్పింది.నవంబర్‌లో జరిగినఎన్నికల్లో ట్రంప్ గెలిచిన తర్వాత ఆయనకు శుభాకాంక్షలు చెప్పిన్నప్రపంచఅగ్రనేతల్లో ప్రధాని మోడీ ఒకరు. ఇటీవల ట్రంప్ మాట్లాడుతూ..ఫిబ్రవరిలో వైట్‌హౌజ్‌లో మోడీతో భేటీ అయ్యే అవకాశం ఉందనిచెప్పారు. ట్రంప్ వచ్చిన తర్వాత సుంకాల పేరుతో పలు దేశాలను బెదిరిస్తున్నాడు. ఈ జాబితాలోఇండియా కూడా ఉంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట జనవరి 31 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండలం లెంకలపల్లి గ్రామ బిఆర్ ఎస్ పార్టీ నాయకుడు గుండె గోపాల్ రావు కుమారుడు హరిప్రసాద్ – నవ్య పెళ్లి కి హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి వారి వెంట మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి, మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా, కస్తూరి రవి, మండల నాయకులు తదితరులు ఉన్నారు

## నన్ను హత్య చేయడానికి యత్నించిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

మఠంపల్లి, జనవరి 31(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన యస్సి మాదిగ కులానికి చెందిన దేవపంగు రవి అను నన్ను ఆంధ్రప్రదేశ్ కు చెందిన పల్లపు వెంకటేశ్వర్లు అను వ్యాపారి నన్ను శుక్రవారం నన్ను తన కార్ తో తొక్కించి చంపేందుకు యత్నించదని భాధితుడు మఠంపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలనుండి నన్ను అనేక ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడైనా నాపై అనేక కేసులు పెట్టడాని నన్ను ఆర్ధికంగా అనేక ఇబ్బందులు పెడుతున్నాడని పోలీసులు వెంటనే ఎస్సి ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు సీజెయాలని డిమాండ్ చేశారు.

## ప్రజాపాలన



దమ్మపేట తెలంగాణ పత్రిక జనవరి 31గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలనలో భాగంగా రెండువారాల క్రితం అశ్వారావుపేట మండలం పాత కావడిగుండ్ల గ్రామానికి చెందిన పిసోడి మంగరాజు రజిని దంపతుల కుమారుడు శివనాగరాజు అత్యవసర సర్జరీ నిమిత్తం ఎమ్మెల్యేజారె ఆదినారాయణ సంప్రదించగా హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించి ఎల్ఓసి మంజూరు చేయటం వలన విజయవంతంగా సర్జరీ జరిగి ప్రాణాపాయం తప్పినందుకు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే కలిసి కృతజ్ఞతలు తెలిపారు..అనంతరం ప్రజాపాలనలో వినతులు స్వీకరించి పరిష్కారం కోసం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు...

## జనవరి నెల అయిపోతున్నప్పటికీ అందని ఆసరా పెన్షన్లు. పట్టించుకొనని అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఇబ్బందులో లబ్ధిదారులు

(తెలంగాణ పత్రిక రేగోడు) ఆసరా పెన్షన్లు అందక ఆసరా లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో వృద్ధులు వికలాంగులు ఆసరా పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారు, జనవరి 31 కావస్తున్నప్పటికీ ఆసరా పెన్షన్ డబ్బులు అకౌంట్లో జమ కాకపోవడంతో ఆసరా పెన్షన్ లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు జనవరి 28 తారీకు నుండి 31 వ తారీకు వరకు ప్రతిరోజు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆసరా పెన్షన్ దారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఆసరా పెన్షన్లు వెంటనే అందించాలని కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్లాల ఒదెలు భాగ్యలక్ష్మి దంపతులు



మందమర్రిటౌన్ జనవరి 31 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణం శ్రీ మంజునాథ గార్డెన్స్ లో జరిగిన శ్రీ కోదండ రామాలయం ప్రధాన అర్చకులు,వెంకన్న చారి కుమారుని వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధువులను ఆశీర్వదించిన నల్లాల ఓదెలు మాజీ శాసన సభ్యులు నల్లాల భాగ్యలక్ష్మి ,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 31 ( తెలంగాణ పత్రిక) ఫీడర్ల నిర్వహణ పనుల కారణంగా కింది ప్రాంతాలలో విద్యుత్తు నిలిపివేయబ డుతుంది11 కేవీ విజయ్ పూరి కాలనీ సరస్వతి కాలనీ ఫీడర్లలో ఉ దయం 11:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు విజయ్ పూరి కాలనీ, ఉప్పల్ బగాయత్, ఆరెంజ్ ఆర్థ లేన్, సాయి బాబా కాలనీ, సరస్వతి కాలనీ సూర్య నగర్ కాలనీ, ఆర్టిఏ ఆఫీస్ లేన్, నాగోల్ మెట్రో స్టేషన్ లేన్ చుట్టుపక్కల ఉప్పల్ ప్రాంతాలు,11%ఎజ% ఉప్పల్ ఫీడర్ 3:00 నుండి 5:00%జూఎ% వరకు- లక్ష్మా రెడ్డి కాలనీ, విజయ్ పూరి కాలనీ, రాఘవేంద్ర కాలనీ, సబ్ రిజిస్టర్ ఆఫీస్ లేన్, సాయి నగర్ కాలనీ, హనుమ సాయి నగర్, పనేసియా హాస్పిటల్ లేన్ దాని పరిసర ప్రాంతాలు బి కిరణ్ కుమార్ రెడ్డి ఏఈ ఎస్పీడీసీఎల్ తెలిపారు

# బీసీ రాజకీయ యుద్ధభేరి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



కొత్తగూడెం ఆర్ సి జనవరి 31 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధి లోని బీసీ కార్యాలయం నందు,బీసీలు సమావేశమై బిసి జేఏసీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 తారీఖున ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ వరంగల్ లో జరుగు,బీసీ,రాజకీయ యుద్ధభేరి "సభను, విజయవంతం చేయవలసిందిగా, కోరుతూ పోస్టర్స్ ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, బీసీ నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన ఈ డబ్ల్యూ సి రిజర్వేషన్ రద్దు చేయాలని, చేతి కులవృత్తులను పరిశ్రమలుగా గుర్తించి ప్రోత్సహించాలని,బీసీ పేద బిడ్డలకు ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలని, దేశవ్యాప్తంగా కూడా కుల జనగణను చేయాలని, చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు ప్రకటించాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ఎన్ని ఉద్యమాలు చేసినా,చెవిటి వాడి ముందు శంఖం,ఊదినట్టుగా ఉన్నది మన మన పరిస్థితి.

కావున ప్రజాస్వామ్యంలో రాజకీయ అధికారమే అన్నిటికంటే ముఖ్యమైనది కాబట్టి బీసీలు ఐక్యంగా చైతన్యవంతులై రాజకీయ అధికారాన్ని సాధించుకొని, పై సమస్యలన్నీ పరిష్కరించుకోవాలని,

జరుగుతున్న ,బీసీ రాజకీయ యుద్ధభేర సభ లో మనం బాధ్యతగా పాల్గొని విజయవంతం చేద్దామని బీసీల ఐక్యతను సమాజానికి అందిద్దామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న బీసీ కుల సంఘాల ,బీసీ సంఘాల ప్రజలందరినీ కోరుచున్నాము . పోస్టర్ ఆవిష్కరణ సమావేశంలో మల్లెల రామనాథం ,మిట్టపల్లి సాంబయ్య ,అంకినీడు ప్రసాద్, కనుకుంట్లకుమార్ కురిమెళ్ళ శంకర్ ,కాసోజు రామాచారి బిక్షపతి బొడ్డు పెల్లి సత్యనారాయణ శ్రీనివాస నాయుడు మెట్టల సైదిబాబు కుడికాల సమ్మయ్య రియాజ్ అహ్మద్ వేణు మహేష్ గౌడ్ కమలారాణి జయమ్మ, మునీలా,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మహత్న దినోత్సవం





తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 31హుజూర్నగర్ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సత్రం నందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మర్పణ దినోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి, ఇట్టి కార్యక్రమానికి ఉదయం నుంచే ఆర్యవైశ్య భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు నగరం నందు అత్యంత వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు అనంతరం వాసవి కన్యక పరమేశ్వరి భవనందు అమ్మవారికి పూజలు కుంకుమార్చన పూజ పూర్ణాహుతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించారు ఇ ట్టి కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది ఇటి కార్యక్రమాన్ని హుజూర్నగర్ వాసవి కన్యకా పరమేశ్వరి టౌన్ అధ్యక్షులు ఓరుగంటి నరసింహారావు కార్యదర్శి పోలిశెట్టి నరసింహారావు కోశాధికారి తుడుపునూరిశేఖర్ మరియు వాసవి క్లబ్ హుజూర్నగర్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు, ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు మరియు కమిటీ సభ్యులు, మరియు వాసవి వనిత లెజెండ్ క్లబ్ అధ్యక్షులు పోలిశెట్టి



ఝాన్సీ రాణి ప్రధాన కార్యదర్శి త్రిపిరిశెట్టి ప్రవళిక, కోశాధికారి కొండాలీల మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు నగర ప్రముఖులు పోలిశెట్టి వెంకటేశ్వర్లు అయ్యప్ప ఓరుగంటి నాగేశ్వరరావు, బచ్చు రామారావు లక్ష్మణరావు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## కాసాని ఐలయ్య జ్ఞాపకార్థం నిత్యావసర వస్తువులు పంపిణీ కాసాని చిరకాల మిత్రుడు కోదమసింహం పాండురంగ చార్యులు.



సుజాతనగర్ మండలం జనవరి 31 (తెలంగాణ పత్రిక)సిపిఎం సీనియర్ రాష్ట్ర నాయకులు అమరజీవి కామ్రేడ్ కాసాని మరణించిన సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం రావవరం ప్రశాంతి నగర్ ఎస్ సి బి నగర్ లోని పేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాసాని ఐలయ్య చిరకాల మిత్రుడు కొదమసింహం పాండురంగ చార్యులు మాట్లాడుతూ కామ్రేడ్ కాసాని ఐలయ్య మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు రాజకీయంగా వేరువేరు పార్టీలు అయినప్పటికీ ఐలయ్య గారితో కలిసి అనేక పోరాటాలు పాల్గొని జైలుకు సైతం వెళ్లానని ఆయన గుర్తు చేశారు కొత్తగూడెంలో జరిపిన ఇళ్ల స్థలాల పోరాటంలో ఐలయ్యతో ప్రత్యక్షంగా పాల్గొని పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు ఐలయ్య వెంట ఉన్నానని అతనితో పాటే జైలుకు వెళ్లానని గుర్తు చేశారు కొవ్వూరు రైల్వే లైన్ సాధన కమిటీ పేరుతో ఐలయ్య నేను కలిసి అనేక ఉద్యమాలు నిర్వహించామని తెలియజేశారు నిరంతరం ప్రజల కోసం పరితపించే వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకర మని అన్నారు భవిష్యత్తులో కూడా ఐలయ్య మిత్రుడిగా ఆయన జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఈ నెల 3 నుండి ఇంటర్ ప్రాక్టీకల్స్

### జిల్లా ఇంటర్ విద్యాధికారి చంద్రకళ.

ఏటూరునాగారం(ములుగు) జనవరి31 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ఫిబ్రవరి 3వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయని తెలిపినారు. ప్రాక్టికల్ పరీక్షల సన్నాహక సమావేశము ఈరోజు ములుగు జిల్లా జూనియర్ కళాశాల యందు నిర్వయించినారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి పరీక్షా నిర్వహణకు గాను పరీక్షా కేంద్రాలలో కావలసిన ఏర్పాటులను ముందుగా ఏర్పాటు చేసుకోగలరని సూచనలు చేసినారు మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని సూచించారు విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని, విద్యార్థులకు పరీక్షా సమయాలపై అవగాహన కల్పించాలని తెలిపినారు. ఈ సమావేశానికి, వీరేందర్ డేక్-1 , శ్రీనివాసు - డెక్2 , ములుగు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, భగవద్ గీత మరియు జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా




కేంద్రాల ముఖ్య పర్యవేక్షణ అధికారులు మరియు సంబంధిత సబ్జెక్టు లెక్చరర్లు హాజరయినారు. ములుగు జిల్లాలో 1164 రెండవ సంవత్సరం జనరల్ విద్యార్థులు, 241 రెండవ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులుప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానున్నారని అందుకు తగిన ఏర్పాట్లను, 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపినారు.

# నూతన ఎంపీడీవో గా సునీల్ కుమార్ శర్మ

పినపాక ఆర్ సి,, జనవరి 31,, తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని పినపాక నూతన ఎంపిడివోగా సునీల్ కుమార్ శర్మ బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. ఈ సందర్భంగా పినపాక మండల ఎంపీఓ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శులు, రాజకీయ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో మాట్లాడుతూ పినపాక మండల ప్రజలకు పూర్తి సహకారం అందజేస్తానని అన్నారు. మండలంలో ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా దృష్టి సారిస్తానని తెలిపారు.



## కోదురుపాక ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీ



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,31) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామంలో తేది.31.01.2025 రోజున జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆదేశానుసారం ప్రోగ్రాం అధికారి ఎన్ సి డి డా.రామకృష్ణ, ఆధ్వర్యములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోదురుపాక లోని కోదురుపాక ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంను సందర్శించి అసంక్రమిత వ్యాదుల పై సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో రక్తపోటు, మధుమేహం మరియు కాన్సర్ వ్యాధుల స్క్రీనింగ్, అనుమానిత, రెఫరల్ మరియు ఫాలో అప్ కేసుల రికార్డులను పరిశిలించి, ప్రతి రోగి యొక్క వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలనీ మరియు ఆరోగ్య ఉప కేంద్రమునకు నిర్దేశించిన లక్ష్యము ను కూడా సాధించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోదురుపాక వైద్యాధికారి డా.రేణు ప్రియాంక, ఎన్.సి.డి కోర్డినేటర్ సత్యనారాయణ, ఏ ఎన్ ఎం లక్ష్మమ్మ మరియు ఆశాలు పాల్గొన్నారు.

## ఆల్ఫ్రెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేరాళ్ళ ను ఆకస్మికంగా తనిఖీ



సిరిసిల్ల, జనవరి 31,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ఆరోగ్య శాఖ అధికారి ఆదేశానుసారం ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అంజీల ఆల్ఫ్రెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేరాళ్ళ ను ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించినారు. అలాగే ప్రతి గర్భిణీ స్త్రీ వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలని , ప్రభుత్వ అసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమములో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఇ .చంద్రిక రెడ్డి , ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


## నూతన కమిషనర్ గా తుంగపిండి రాజలింగు




మందమర్రి టౌన్ జనవరి 31:(తెలంగాణ పత్రిక):నూతన మున్సిపల్ కమిషనర్గా మందమర్రి మున్సిపాలిటీలో తుంగపిండి రాజలింగు జాయిన్ అయినారు. వారు గతంలో అసిస్టెంట్ కమిషనర్ గా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేసి బదిలీపై మందమర్రి మున్సిపాలిటీ కమిషనర్ గా.. వచ్చినారు. మున్సిపల్ సిబ్బంది పూల బొకే, శాలువాలతో.. ఘనంగా సన్మానించి స్వాగతం పలికినారు. ఇట్టి కార్యక్రమంలో.. డిప్యూటీ ఇంజనీర్ ఏం. సుమతి, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. సందీప్, రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ వి.శ్యాంసుందర్, సీనియర్ అసిస్టెంట్లు ఏ. రాణి, డి. లక్ష్మీ రాజు, బంగారు శ్రీనివాస్, ఏ. రాజేందర్, జూనియర్ అసిస్టెంట్లు, హెల్త్ అసిస్టెంట్,వార్డ్ ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన సూపర్ వైజర్ ని ఘనంగా సన్మానం చేసిననర్సంపేట డిపో ఉద్యోగులు

నర్సంపేట జనవరి 31 (తెలంగాణ పత్రిక): ఆర్టీసీ నర్సంపేట డిపోలో 38సంవత్సరాలనుండి కండక్టర్ నుండి ట్రాఫిక్ సూపర్ వైజర్ వరకు వివిధ హోదాలలో సుదీర్ఘ కాలం ఆర్టీసీ లో విధులు నిర్వర్తించి నర్సంపేట డిపోలో ట్రాఫిక్ సూపర్ వైజర్ గా పదవీ విరమణ చెందిన దాసి సత్యనారాయణ ని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆఫీస్ సిబ్బంది తో కలిసి మెమెంటో శాలువా, పూల దండ తో సన్మానం చేసి ప్రత్యేక బహుమతితో పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం డిపో సూపర్ వైజర్లు, ఆఫీస్ స్టాఫ్, గ్యారజ్ స్టాఫ్, సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి సిబ్బంది డిపో ఉద్యోగులు అందరు శాలువాలు, పూల దండలు ఫోటో మేమంటో లతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. మహిళా ఉద్యోగులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని , అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్ వరంగల్ రిజియన్ నుండి వివిధ డిపో లలో పనిచేస్తున్న సూపర్ వైజర్, ఉద్యోగులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## పెట్టుబడి రహిత పంటల సాగు సాధ్యమేనా?

ప్రస్తుతం దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి వ్యవసాయం లేక శూన్య పెట్టుబడి (కృత్రిమ రసాయన రహిత లేక పర్యావరణ హిత) వ్యవసాయాల ప్రచారం నడుస్తున్నది. ఈ తరహా వ్యవసాయం రైతుల్ని వ్యవసాయ సంక్షోభం నుండి బయట పడెయ్యటమేకాక రైతు సాధికారతకు, రైతు రక్షణకు దోహద పడుతుందని చెప్పబడుతున్నది. ఇది ఎంత వరకు సాధ్యం? శాస్త్ర విజ్ఞానం ప్రజా జీవితాన్ని ప్రభావితం చేసి, ప్రగతికి దోహద పడాలని ఆశించే 'జన విజ్ఞాన వేదిక' ఆ అంశం మీద చర్చ నడవాలని ఆశిస్తున్నది. శ్రమకు తగ్గ ఫలితం, పొందుతున్న ప్రతిఫలానికి తగిన శ్రమ సమాజానికి ఇరుసుగా ఉండాలి! అందరికీ పోషకాహారం, సౌకర్యవంతమైన నిలువ నీడ, విద్య, వైద్య సౌకర్యాలు ఇవ్వగల సమాజం కావాలి! అయితే దానికి సోషలిజమే పరిష్కారమన్న 'మార్క్సిజం'ను అందుకొన్న లెనిన్, స్టాలిన్, మావో, హెూచిమిన్, కాస్ట్రోల వరవడిని ఆపేదెలా? ప్రపంచంలో "సోషలిస్టు జాడ్యం తగ్గేదెలా"? వంటి అంశాలతో అమెరికా రూజ్‌వెల్ట్ ప్రవేశ పెట్టిన 'న్యూ డీల్' (అమెరికా మార్క్ సోషలిజం) థియరీ ఫలితమివ్వలేదు. ఆ కూడలిలో ఉద్భవించిన మేధావుల (మాయగాళ్ల) ప్రతిరూపమే "రీగన్–థాచర్–కిసింజర్" స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతం. దాని ప్రభావితులైన గోర్బచేవ్–డెంగ్ సియావులు (తాత్వికత) ప్రపంచ వరవడిని మరో వైపుకు తిప్పారు. ఫలితంగా గాంధీలు, నరసింహారావులు, చిదంబరంలు, ముఖర్జీలు, మన్మోహన్లు భారతదేశంలో ఉద్భవించారు. వారి వారసులు మన రాష్ట్ర పాలకులలోనూ వున్నారు. వీరి వల్ల వర్ధమాన దేశాలకు కీలకమైన సంక్షేమ పథకాలు, సామాజక సంస్కరణలు అటకెక్కించబడ్డాయి. 'అభివృద్ధి'కి అర్థం మారిపోయింది. వాణిజ్య వ్యవస్థల దిశ మారింది. ప్రపంచీకరణ రూపాంతరం చెందింది. 'స్వేచ్ఛా వాణిజ్యం' రెక్కలు విప్పిన ఫలితంగా అభివృద్ధి చెందే దేశాల కీలక రంగం %–% వ్యవసాయం %–% బలి చేయబడ్డది. దానికి తార్కాణమే భారత వ్యవసాయ ముఖ్య పాత్రధారులైన రైతులు, రైతుకూలీలు ఆత్మహత్యలకు పాల్పడే, నిత్యం వలసలు వెళ్లే స్థితి వచ్చింది. ఆహార భద్రతకు తిలోదకాలిచ్చే మార్పులు వచ్చాయి. ఆయుధాలతో పాటు ఆహారం కూడా దిగుమతి చేసుకోవచ్చనే ధోరణి ప్రబలింది. సమాంతరంగా కుటుంబ వ్యవసాయ పతనం బడుగు దేశాలకు నష్టమనే విశ్లేషణను "ప్రపంచ వ్యవసాయ ఆహార సంస్థ" ముందుకు తెచ్చింది. ధరిత్రీ సదస్సుల ద్వారా పర్యావరణ పతనం, ప్రజారోగ్య నిర్లక్ష్యం, బీదరికం తీవ్రతలు చర్చకొచ్చాయి. ధరిత్రీ సదస్సులు, సహస్రాబ్ది లక్ష్యాలను బడుగు దేశాలు ముందుంచాయి. వ్యవసాయాన్ని (ఆహార రంగాన్ని) మార్చాల్సిన అవసరాన్ని హేతుబద్ధంగా ముందుకు తెచ్చాయి. నిరంతర భద్రతల్ని పెంచే లక్ష్యంతో ప్రతి ఏటా 'కాప్' (కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్) సదస్సులు జరిపి, అభివృద్ధి చెందిన దేశాల బాధ్యతల్ని గుర్తు చేస్తూ వచ్చింది (తాజాగా కాప్ 29 సదస్సు బాకూ నగరం, అజర్‌బైజాన్‌లో జరిగింది). పర్యావరణ సంక్షోభాలు, పరిష్కారాలపై చర్చ జరుగుతూనే ఉంది. నూతన శతాబ్ది ప్రారంభంలో మళ్లీ సంక్షేమ పథకాల ద్వారా వ్యవసాయాన్ని ఉద్ధరిస్తామనే పాలకులు (పాత వాళ్లే) రూపాంతరం చెందారు. మానవీయ కోణాన్ని ముందుకు తెచ్చి అభివృద్ధి దిశ మార్చబోతున్నట్లు నమ్మబలికారు. ఆ దశలో ముందుకు తెచ్చినదే భారతదేశ కృత్రిమ రసాయన రహిత వ్యవసాయం లేక ప్రకృతి సేద్యం. దానికి జపాన్ దేశ 'మసానొబు పుకువొకా' వంటి వారు దారి చూపారు. రైతు సాధికారత, బీదరికం తొలగింపు వంటి నినాదాలు ఊపందుకున్నాయి. ఆహార భద్రతా చట్టాలు, ఉపాధి హామీ పథకాలు, మానవీయ కోణంలో అభివృద్ధి ప్రణాళికలు రూపొందాయి. ఈ వరవడి ప్రపంచ వాణిజ్య సంస్థకు, విత్తన రంగ సంస్థలకు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు సరిపడలా. అందుకే బుష్–రైస్–మోన్‌శాంటో–క్లింటన్–బిల్‌గేట్ల అభివృద్ధి పథకాన్ని ముందుకు తెచ్చారు. మళ్లీ వ్యవసాయ అభివృద్ధి పథకాలు మార్చారు. దాన్నే 'ఇండో–యు.ఎస్ నాలెడ్జ్ ఇనీషియేటివ్ ఆన్ అగ్రికల్చర్' అనమన్నారు. అమెరికన్ విశ్వవిద్యాలయాల విత్తన ప్రణాళిక భారత దేశానికి అనువైనదనే వైఖరిని చొప్పించింది. అయినా వ్యవసాయ సంక్షోభం ఆగలేదు. పర్యావరణ పతనం, ప్రజారోగ్య క్షీణత పెరుగుతూనే వచ్చింది. రైతు వ్యవసాయ సంక్షేమ కమిషన్ అధ్యయనాలు ముందుకొచ్చాయి. సాంద్ర వ్యవసాయం (హరిత విప్లవాన్ని) "చాంద్ర వ్యవసాయంగా" (ఇజ్రాయిల్–కుప్పం పంటల సాగు) మార్చగలిగిన సంస్కరణల వెతుకులాట మొదలయ్యింది. కంపెనీలతో కూడిన సహకార వ్యవసాయం ప్రతిపాదించబడింది. ఆహార ఉత్పత్తిదారుడి కేంద్రంగా వ్యవసాయాన్ని మరల్చాలని, రైతు అజమాయిషీలో ప్రాథమిక వ్యవసాయ వనరు (భూమి, సాగు నీరు) ఉండాలని, ప్రత్యామ్నాయ వ్యవసాయంపై అవగాహన పెంచాలని, ఉత్పత్తుల మార్కెటింగ్ ప్రభుత్వ అజమాయిషీలో ఉండాలని సూచించిన జస్టిస్ చౌదరి, జయతీ ఘోష్, రాధాకృష్ణన్, స్వామినాథన్‌తో కూడిన కమిషన్ చేసిన సిఫార్సులు పాలకులకు నచ్చలేదు. మత–మిత వాదులకు స్వాతంత్ర్య ఫలాలను (అజాదీ కా అమృతాన్ని) పంచేందుకు అనుకూలమైన పరిస్థితిని కల్పించారు. పాలక వర్గాలు వాస్తవ రైతుల్ని వెనక్కు నెట్టి, కార్పొరేట్లకు లాభాల్ని పెంచగలిగే నూతన వ్యవసాయ చట్టాలు చేశాయి. వ్యవసాయ సంక్షోభాలు తీవ్రతరమైనాయి. రైతు సంఘాల సమాఖ్యలు ఉద్యమాల్ని తీవ్రం చేశాయి. సమాంతరంగా ప్రభుత్వ శాఖలు ఆవు కేంద్ర వ్యవసాయం, శూన్య పెట్టుబడి పంటల సాగు, కంపెనీ సహకార సేద్యం వంటి వాటిని ముందుకు తెచ్చాయి. ఆజాదీ కా అమృతాన్ని పంచుతున్నట్లు రైతుల్ని కూడా ఊరిస్తున్నారు. వ్యవసాయ సంక్షోభం పెరుగుతూనే ఉంది. అయినా పాలకుల తీరు మారడం లేదు. మొన్నటి క్యూబా, నిన్నటి శ్రీలంక దేశాల అనుభవం వారి తలకెక్కడం లేదు. ఇంకా రైతు సాధికార నినాదాలతో వ్యవసాయ రంగ ఉద్ధరణే కీలక లక్ష్యంగా ప్రచారం చేస్తూనే ఉన్నాయి ప్రభుత్వాలు. తాజాగా, 2024–25 వార్షిక బడ్జెట్ సమయంలో ప్రకటించిన 'జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం' ద్వారా కోటి మంది రైతుల్ని ప్రకృతి వ్యవసాయంలోకి చేర్చాలనే ప్రయత్నాలు మొదలయ్యాయి. దాన్ని "భారతీయ ప్రాకృతిక కృషి పథాతి:" అనమన్నారు. దీనికోసం రూ.4,646 కోట్లు కేటాయించామని ఆర్థికమంత్రి గొప్పగా పార్లమెంట్‌లో ఉటంకించారు. ఈ పథకం ద్వారా వ్యవసాయ కృత్రిమ రసాయనాలకు బదులుగా, ఆవు ద్వారా లభించే సేంద్రియ ఎరువులు, అడవి మొక్కల కషాయాలు వాడేలా చూస్తారట. ఈ వ్యవసాయం పలు రకాల పంటల సాగు, పశు పాలన, అడవి చెట్ల పెంపకంలో భాగంగా ఉంటుందట. ఈ సాగు భూసారాన్ని రక్షించటమేగాక, పర్యావరణ, ప్రజారోగ్య రక్షణలకు తోడ్పతుందని చెప్తున్నారు. ఈ ప్రకృతి వ్యవసాయం యొక్క ఫలితాలను అంచనా వేసే నిమిత్తం భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలిలో భాగమైన జాతీయ వ్యవసాయ విజ్ఞాన అకాడమీని నియమించింది. సమాంతరంగా ఆర్థిక సామాజిక అధ్యయన సంస్థ (సెస్)–హైదరాబాద్ కూడా అంచనా వేసింది. అలానే స్వయం సహాయక వ్యవస్థ ఎన్విరాన్‌మెంట్ సపోర్ట్ గ్రూప్ కూడా అధ్యయనాల్ని ప్రకటించింది (వికాస్ వాసుదేవ, 2024 ది హిందు). శ్రీలంక ప్రకృతి వ్యవసాయ ప్రయోగం పరిణామాలు కూడా 2024లో ప్రముఖంగా చర్చకొచ్చాయి.

### జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో యువతకు మత్తు పదార్థాల వాడక దుష్ఫలితాలపై అవగాహన అవగాహన కార్యక్రమం





ధర్మసాగర్ జనవరి 31 (తెలంగాణ పత్రిక):జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ ఆదేశాల మేరకు మధ్యాహ్నం 3గంటల నుండి 4:30 గంటల వరకు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ వి ఎం ఆర్ పాలిటెక్నిక్ కాలేజ్ లో యువతకు గంజాయి డ్రగ్స్ గుట్క మత్తు పదార్థాల దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అవగాహన కార్యక్రమంలో భాగంగా కళాబృందం సభ్యులు మాట్లాడుతూ గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని చదువు యొక్క ప్రాముఖ్యత రోడ్డు ప్రమాదాలు డయల్100 షీ టీమ్స్ గురించి తల్లితండ్రులు చెప్పిన విధంగా నడుచుకోవాలని సైబర్ క్రైమ్స్ గురించి వివరంగా తెలియపరుస్తు సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి తెలుపుతు పలు అంశాలపై పాటలు పాడినారు. అలాగే మ్యాజిక్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ ఎస్సై జానీపాష కాలేజ్ ప్రిన్స్ పాల్ ఎల్లయ్య హెడ్ కానిస్టేబుల్ మోహన్ అధ్యాపక బృందం పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్స్ కాలేజ్ యాజమాన్యం కళాబృందం ఇంచార్జి వాసి నాగమణి సభ్యులు హెచ్ సి ఎస్ విలియమ్ కాలేజ్ స్టూడెంట్స్ మొత్తం 200 మంది పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపొద్దు

### - 12 మందికి రూ. 9,200 జరిమాన - గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 31, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 12 మందికి 9 వేల 200 రూపాయల జరిమానా విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 12 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 12 మందికి 9 వేల 200 రూపాయల జరిమాన విధించారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి




మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## నేను కొడితే దెబ్బ మామూలుగా ఉండదు..!

### - తెలంగాణ ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్కు ఓటేశారు - కైలాసం ఆడితే పెద్ద పాము మింగినట్లయింది తెలంగాణ పరిస్థితి - తెలంగాణకు రక్షకులం మనమే..! - ఇక ప్రత్యక్ష పోరాటానికి దిగడమే..!- ఇన్నాళ్లు మౌనంగా ఉన్నా..! గంభీరంగా అన్ని గమనిస్తున్నా..! - ఫిబ్రవరి చివరిలో బహిరంగ సభ..! - బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు..!

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 31, (తెలంగాణ పత్రిక):"నేను కొడితే దెబ్బ మామూలుగా ఉండదు, ఆ దెబ్బ ఎలా ఉంటుందో కాంగ్రెస్కు తెలుసు" అంటూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి చివరిలో బహిరంగ సభ నిర్వహించబోతున్నామని, కాంగ్రెస్ పాలనపై దండయాత్ర చేద్దామని బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ నేతలతో గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో కేసీఆర్ బేటీ అయ్యారు. మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ కైలాసం ఆట ఆడితే పెద్ద పాము మింగినట్లుగా తెలంగాణ ప్రజల పరిస్థితి అయిందని బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో తాను చెప్పినా వినకుండా ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి మోసపోయారని అన్నారు. తెలంగాణలో ఏ ఒక్క పథకం సరిగ్గా అమలు కావడం లేదని, ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే పడకేశాయని, మళ్ళీ కరెంటు కోతలు, మంచినీళ్లకు కరువు వచ్చిందని చెప్పుకొచ్చారు. ఇలా ఉంటే ఇక లాభం లేదని, ప్రత్యక్ష పోరాటమే మనకు శరణ్యమని అన్నారు. ఇన్ని రోజులుగా తాను మౌనంగా ఉన్నానని, గంభీరంగా అన్ని గమనిస్తున్నానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అంటేనే అబద్ధాల పంచాంగమని, తెలంగాణ బాగు కోసం ఇంకెవరు కొట్లాడరని, ఎవరితోనూ కాదని, తెలంగాణ హక్కుల కోసం మళ్లీ మనమే కొట్లాడాలని, ప్రాణంపోయినాతెలంగాణకురక్షకులంమనమేనని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

**కాంగ్రెస్ పార్టీ సర్వేలో బిఆర్ఎస్ దే విజయం..!**

కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం పోలింగ్ పెడితే బిఆర్ఎస్ కే ఎక్కువ ఓటింగ్ వచ్చిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనని, బిఆర్ఎస్ విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలని మాజీ సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు. కాంగ్రెస్ వాళ్లు ప్రజలకు దొరికితే కొట్టేటట్లు ఉ



న్నారని హాట్ కామెంట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు కి రామ్ రామ్ దళిత బంధుకి జై భీమ్ చెప్పేసిందని, తెలంగాణ ప్రజలు తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్కు ఓటు వేశారని అన్నారు. తెలంగాణ శక్తి ఏంటో కాంగ్రెస్ వాళ్లకి చూపించి మెడలు వంచుతామని పేర్కొన్నారు.

**హరీష్ రావు ఆధ్వర్యంలో దండయాత్ర..!**

సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకం టెండర్లను ప్రభుత్వం ఎందుకు ఆపింది..!? ఎవరికోసం ఎవరికోసం నిలిపి వేసిందని మాజీ సీఎం కేసీఆర్ ప్రశ్నించారు..!? ఈ రెండు ప్రాజెక్టులపై హరీష్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దండయాత్ర చేయాలని సూచించారు. కరోనా వచ్చి రాష్ట్రానికి రూపాయి ఆదాయం లేకున్నా రైతుబంధు ఆపలేదని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారు. ఇప్పుడు గురుకులాల్లో అన్ని సమస్యలే కనిపిస్తున్నాయని, కలుషిత ఆహారంతో పిల్లలు ఇండ్లల్లకు వెళ్లిపోతున్నారని తెలిపారు. ఈ భీమ్ ఘోరము తనకు అర్థం కావడం లేదన్నారు.

## యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ పై అవగాహన సదస్సు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 31( తెలంగాణ పత్రిక ):ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులకు యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, జె.విశ్వనాథ్ కుమార్ వైఎఫ్ఎస్ఐ సమన్వయకర్తగా వ్యవహరించారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఆవిష్కరణలు ప్రపంచ గతిని మారుస్తున్న క్రమంలో ఔత్సాహిక విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీలలో.. ప్రతిభ కనబరచి విద్యార్థులు అవార్డులు పొందాలని కోరారు. వైఎఫ్ఎస్ఐ పోర్టల్ లో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో నమోదు చేసుకొని ఆరు మాడ్యుల్స్ ని పూర్తి చేసుకొని సర్టిఫికేట్ పొందాలని కోరారు. ఆ తదుపరి సమాజ అభ్యున్నతి కోసం యువత కొన్ని ఆలోచనలు, ఆవిష్కరణలు




పంచుకోవాలని సూచించారు. వంశీకృష్ణ రిసోర్స్ పర్సన్ గా వ్యవహించగా, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎ.రవిప్రసాద్, ఇడిసి కన్వీనర్ డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్ వంశీకృష్ణ విద్యార్థులకు శిక్షణ అందించి, పోర్టల్ లో నమోదు, నిర్వహణ గురించి వివరించారు.

## వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు..

హుజురాబాద్ జనవరి 31 (తెలంగాణ పత్రిక)డి వి 107ఎ వాసవి క్లబ్ ఇల్లందకుంట మరియు వాసవి వనిత క్లబ్ జమ్మికుంట వారి ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా స్థానిక జమ్మికుంట శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత దేవాలయంలో హెూమం అభిషేకములు పారాయణం నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు ప్రసాద ఇవ్వడం జరిగింది. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సేవలో వాసవి మాతకు చీర పసుపు కుంకుమలు అమ్మవారికి అలంకరణ చేయడం జరిగింది. భాగంగా ఒక్కరికి నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. అధ్యక్షులు వంగాల ప్రవిన్ కుమార్ ప్రధానకార్యదర్శి గుండా శ్రీనివాస్ కోశాధికారి కండెం వేణు, ఐపిసి తంగేళ్లపల్లి రాజ భాస్కర్, ఆర్ సి అయిత రమాదేవి, డి సి గుండా కేదారి, జడ్సి నగునూరి శైలజ,



వాసవి క్లబ్ సభ్యులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

### దిశ దిన కర్మలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించిన కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే హనుమంతరావు



సుజాతనగర్ మండలం జనవరి 31 (తెలంగాణ పత్రిక):ఈరోజు నాయకులగూడెం గ్రామ పెద్దలు వడుగు గోపయ్య గారి దశ దిశ కర్మలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించిన కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి గ్రామ పెద్దలు చింతలపూడి కృష్ణ వడుగు ఆదినారాయణ వడుగు శ్రీనివాసరావు కోమారి అప్పారావు కోమారి రవీందర్ దండు నాగేశ్వరరావు మండే సత్యం బాలు కోటయ్య లింగం వీరారావు మండే నరసింహారావు మరియు బంధువులు స్నేహితులు పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది

### కేటీఆర్ ను కలిసిన ఉప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 31 ( తెలంగాణ పత్రిక ) నందినగర్ లోని బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ( కేటీర్ ) ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో మర్యాద పూర్వకంగా కలిసిన బి ఆర్ ఎస్ పార్టీ ఉప్పల్ డివిజన్ నాయకులు పిల్లి నాగరాజు . ఈ సందర్బంగా కేటీఆర్ మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్ లో బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతం కావడానికి కృషి చేయాలని కార్యకర్తలకు అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.



కొత్తగూడెం ఆర్ సి జనవరి 31 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం నియోజకవర్గం,1)పాల్వంచ మండల పరిధిలోని.లారీ అసోసియేషన్ బిల్డింగ్ నందు గంటా సత్యనారాయణ– సీత దంపతుల కుమారుడు మహేష్ వెడ్స్ మమత వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించటం జరిగింది.2)సుజాతనగర్ మండలం సింగభూపాలెం గ్రామం నందు, కొదుమూరి.వీరబాబు– సావిత్రి దంపతుల కుమారుడు పవన్, వివాహ విందు వేడుకకు హాజరై పెళ్లి కుమారునికి శుభాకాంక్షలు తెలియ చేసిన, టి పి సి సి సభ్యులు నాగ సీతారాములు, వీరితో పాటుగా బంధుమిత్రులు పాల్గొన్నారు.

### మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య సదుపాయం- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్




తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 31. మీడియా ద్వారా మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి రెండో తారీఖున కుంభం ట్రస్టు ఆధ్వర్యంలో.జిల్లా ఆందోత్వ నివారణ సంస్థ శంకర కంటి ఆసుపత్రి ఫౌండేషన్ శిబిరం సమక్షంలో ఉచిత కంటి వైద్య సదుపాయం ఏర్పాటు చేయడం జరుగుతుందని. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మీడియా ద్వారా కోరినారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన

నర్సంపేట జనవరి 31 (తెలంగాణ పత్రిక) :నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన బిజెపి కార్యకర్త మేడిపల్లి కిరణ్ ఇటీవల గుండెపోటుతో మరణించగా శుక్రవారం రోజున దశ దిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి పాల్గొని మృతుడి కుటుంబ సభ్యులకు 10000 (పదివేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించారు. పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్,జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు, పెరుమాండ్ల కోటి,వల్లే పార్వతలు,మండల నాయకులు ఈర్ల నాగరాజు, ఊటుకూరి చిరంజీవి,తడుక బీమ్, సుధాగాని ప్రమోద్, రాజేందర్,నాగిరెడ్డి రాజిరెడ్డి,నవీన్, క్రాంతికుమార్, గుగులోతు రాందాన్, బుచ్చిరెడ్డి,లాలునాయక్, దికొండ సునీల్, కోయల అశోక్, చుక్క శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆర్థిక సంక్షోభం, ఆర్థిక ఎమర్జెన్సీ తప్పనిసరి

**- తెలంగాణలో ఆర్థిక సంక్షోభం, ఆర్థిక ఎమర్జెన్సీ తప్పనిసరి-రాష్ట్ర ఖజానా ఖాళీ ఉద్యోగుల జీవితాలకు సమస్య- కార్పొరేషన్లు రాజకీయ నియామకాలు ప్రజాధనం దుర్వినియోగం-దుబారా ఖర్చులతో ప్రజాసొమ్ము దుర్వినియోగం - పెట్టుబడుల ఆహ్వానం కేవలం మాటల మూటలే- బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ : జనవరి 31 ( తెలంగాణ పత్రిక ) తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ, గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో విఫలమై, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న తప్పుడు ఆర్థిక నిర్ణయాలు, దుబారా ఖర్చులు, రాజకీయ నియామకాలు, కోట్లాది రూపాయల ప్రజాసొమ్ముతో అడ్వర్టైజ్ మెంట్ల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని,రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాల్సిన అవసరమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తున్నామని ఇదే విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికీ తీసుకెళ్తామని ఎన్వీఎస్ఎస్ తెలిపారు.

రాష్ట్ర ఖజానా ఖాళీ – ఉద్యోగుల జీతాలకూ సమస్యే..

రాష్ట్ర ప్రభుత్వం ఖజానా గుల్లకావడంతో ఉద్యోగులకు జీతభత్యాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి మించి రాష్ట్రం చేరుకోవడమంటే ప్రమాదఘంటికలను తెలియజేస్తోంది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ రకమైన దిగజరారిన ఆర్థిక దుస్థితి లేదన్న విషయాన్ని తెలియజేస్తున్నామని ప్రభాకర్ వెల్లడించారు. అయితే, వన్ ట్రిలియన్ వ్యవస్థ దిశగా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. నెలవారీ అప్పుల ప్రణాళికతో ముందుకెళ్తూ, త్రైమాసికం, అర్ధవార్షికం, వార్షిక ఆదాయ వనరులను సమకూర్చుకునే విషయాన్ని కూడా పూర్తిగా గాలికొదిలేశారని ఆయన విమర్శించారు. అదేవిధంగా గత బడ్జెట్ వివరాలను గమనిస్తే.. పన్నుల ఆదాయం, పన్నేతర ఆదాయం, బయట నుంచి వచ్చే అప్పులన్నీ చూస కుంటే.. నికరంగా తగ్గకుండా వచ్చేది కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న గ్రాంట్ల ద్వారానేనని పక్కాగా తెలియజేశారు. కొత్త అప్పుల కోసం బ్యాంకులను బెదిరించడం రాష్ట్ర ఆర్థిక సంక్షోభాన్ని ప్రతిబింబిస్తోంది. వివాదాల్లో ఉన్న భూములు, న్యాయ చిక్కుల్లో ఉన్న భూములను కార్పొరేషన్లకు కేటాయించి, వాటిని తనఖా పెట్టి రుణం పొందాలని చూస్తున్నారు. కార్పొరేషన్లకు కేటాయించిన భూముల ద్వారా కొత్త అప్పులు ఇవ్వకుంటే.. తమ బ్యాంకులలో ప్రభుత్వ అకౌంట్లను తప్పించి, డిపాజిట్లు తీసేస్తామని బెదిరిస్తున్నట్లుగా తెలుస్తోంది. కొత్త అప్పుల కోసం బ్యాంకుల ఉన్నతాధికారులను బెదిరింపులకు గురిచేయడం దుర్మార్గం. కార్పొరేషన్లకు కేటాయించిన భూములతో బ్యాంకులపై ఒత్తిడి తెచ్చి రుణం పొందాలనుకోవడం అనైతికమని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు. కార్పొరేషన్లు, రాజకీయ నియామకాలు – ప్రజాధనం దుర్వినియోగం

కాంగ్రెస్ ప్రభుత్వం 35 కొత్త కార్పొరేషన్లకు రాజకీయ నియామకాలు చేసింది. ఈ నియామకాల కారణంగా కొత్తగా ఆఫీసులు, సలహాదారులు, ఇతర సిబ్బంది జీతభత్యాలు, గౌరవ వేతనాలతో భారం ఖజానాపై పడింది. ప్రజాసొమ్మును దుర్వినియోగం చేయడంపైనే రాష్ట్ర ప్రభుత్వం ఆధారపడింది.

దుబారా ఖర్చులతో ప్రజాసొమ్ము దుర్వినియోగం:

రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమం లేదా సంక్షేమ పథకాల ప్రచారానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం అనవసరం. రాష్ట్ర ఆదాయం పెరగడం లేదు, కానీ ప్రభుత్వం భారీ వ్యయాలకు పాల్పడుతోందని ఎన్వీఎస్ఎస్ మండిపడ్డారు. నెలనెలా పాలన గడవాలంటే ఎంత అప్పు చేయాలనే దానికోసం ప్రత్యేకంగా క్యాలెండర్ సిద్ధం చేసుకోవడం విచారకరం. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో తెలంగాణ రాష్ట్రం ఆర్థిక పరిస్థితి మరింతగా దిగజారే ప్రమాదం ఉంది. ధనిక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణ లో ప్రభుత్వ ఆస్తులు కరిగిపోతున్నాయి. కాని రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రుల ఆస్తులేమో పెరిగిపోతున్నాయని ఆరోపణలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం దుబారా ఖర్చులను ఆపాలంటే, ఖజానా గుల్లకాకుండా చూడాలని,



ఆదాయ వనరులను సరిగ్గా ఖర్చుపెట్టాలని, రానున్న 2–3 నెలలు చాలా క్లిష్టమైనవని ఆయన సూచించారు.

పెట్టుబడుల ఆహ్వానం – కేవలం మాటల మూటలే :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి కొత్త పెట్టుబడుల విషయంలో వివిధ విదేశీ కంపెనీలు, సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు చెబుతున్నప్పటికీ, రాష్ట్రంలో గత ఏడాది కాలంలో ఎక్కడా కొత్త కంపెనీలు ప్రారంభించిన దాఖలాల్లేవు. కొత్త పరిశ్రమలు ఏర్పడకపోవడం ఆర్థిక విధానాల వైఫల్యాన్ని స్పష్టంగా ఎత్తిచూపుతోంది. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. ఆర్థికవేత్తలతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం. రాజకీయ నియామకాలను రద్దు చేసి, దుబారా ఖర్చులను ఆపాలి. తెలంగాణ ప్రజల భవిష్యత్తును కాపాడేందుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం. ఇదే విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికీ తీసుకెళ్లి, రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం, పరిస్థితులపై ఫిర్యాదు చేస్తామని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ స్పష్టం చేశారు.

## కేటీఆర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 31 ( తెలంగాణ పత్రిక) నంది నగర్ లోని బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి మర్యాదపూర్వకంగా కలిసి తన కూతురు వివాహానికి రావాల్సిందిగా ( కేటీర్ ) ను ఆహ్వానించారు

## జగిత్యాల జిల్లాలో నేరాల నివారణ చేధనపై సమీక్ష సమావేశం నిర్వహించిన మల్టిజోన్ ఐ జి



జనవరి 31 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం:జగిత్యాల జిల్లాలో నేరాల నివారణ చేధన లక్ష్యంగా పోలీసు అధికారులు పనిచేయాలని మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ అధికారులతో ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో నేరాలు అదుపులో ఉన్నాయన్నారు పాత నేరస్తులపై శ్రద్ధ ఉంచాలన్నారు. సైబర్ క్రైమ్ పై శ్రద్ధ వహించాలన్నారు.

## మండల స్థాయి లో ప్రతిభ కనబరిచిన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల్ విద్యార్థులు



నర్సంపేట జనవరి 31 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నందు గిర్నిబావి లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు హాజరై మండల స్థాయిలో ప్రథమ స్థానంలో టి రామ్ చరణ్ ద్వితీయ స్థానంలో అఖిల్ నిలిచి జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికయ్యారు ఇట్టి విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ ఓదెల మల్లయ్య ఏటీపీ సతీష్ డిప్యూటీ వార్డెన్ శ్రీలత ఉపాధ్యాయులు తదితరులు విద్యార్థులను అభినందించారు

## ఫిబ్రవరి రెండో తారీఖున కుంభం ట్రస్టు ఆధ్వర్యంలో.ఉచిత కంటి వైద్య సదుపాయం



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 31. మీడియా ద్వారా మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి రెండో తారీఖున కుంభం ట్రస్టు ఆధ్వర్యంలో.జిల్లా ఆంధోత్వ నివారణ సంస్థ శంకర కంటి ఆసుపత్రి ఫౌండేషన్ శిబిరం సమక్షంలో ఉచిత కంటి వైద్య సదుపాయం ఏర్పాటు చేయడం జరుగుతుందని. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మీడియా ద్వారా కోరినారు.

## టి రామయ్య ప్రధాన ఉపాధ్యాయులు పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథి మాజీభయ అమర్ సింగ్,,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 31 ( తెలంగాణ పత్రిక ) పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ. రామయ్య రిటైర్మెంట్ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ అమర్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, రామయ్య విద్యా సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ, "రామయ్య తన సేవా విరుద్ధమైన పట్టుదలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విశేషమైన పాత్ర పోషించారు. ఆయన సేవలు మరువలేనివి" అని కొనియాడారుఎంఇఓ శ్రీనివాస్,మేడిపల్లి ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్,పీర్జాదిగూడ ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ బృందం రామయ్యకు సన్మానం చేసి, ఆయన అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ముత్యంపేట ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ కూల్చివేత కి కారకులపై చర్యలు తీసుకోండి

### - శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31.కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలోని చెందిన ప్రాథమిక పాఠశాల ప్రహరి గోడ ను ఈ నెల 29 వ తేది రాత్రి ముత్యంపేట మాజీ ఉపసర్పంచ్ శిరీష్ గౌడ్ మరియు అతని అనుచరులు డీసీఎం తో ఉద్దేశ పూర్వకంగా గుద్దడం వల్ల ప్రహరి గోడ కూలిపోయిదని , వారిపై చర్యలు తీసుకోవాలని మత్యంపేట గ్రామ ప్రజలు శుక్రవారం కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కి కామారెడ్డి ఎమ్మెల్యే కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.గ్రామస్తుల పిర్యాదు మేరకు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి జిల్లా ఎస్పీ కి ఫోన్ చేసి ముత్యంపేట్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ కూల్చివేతకు కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్పీ కి సూచించడం




జరిగింది. నియోజకవర్గంలో ఎక్కడైనా, ఎవరైన ప్రభుత్వ ఆస్తుల విషయంలో కానీ, ప్రజల ఆస్తుల విషయంలో కానీ చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే ఊరుకునేది లేదని అన్నారు.

## గ్రామ పంచాయతీ అధికారుల కనుసన్నల్లో బహులంతస్తుల నిర్మాణాలు

### కనీసం హెచ్చరిక బోర్డు కూడా పెట్టిని అధికారులు





కొత్తగూడెం ఆర్ సి జనవరి 28 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ లో కాసులకు కక్కుర్తి పడి అడ్డగోలుగా ఇంటి నిర్మాణపు పర్మిషన్ ఇస్తూ ఒక గ్రామ పంచాయతీ స్థాయిలో ఒక ఫ్లోర్ లేకపోతే రెండోది అంతకంటే పర్మిషన్ ఉండదు కానీ ఐదు అంతస్తుల భవన నిర్మాణాలకు పర్మిషన్ ఇస్తూ అడ్డగోలుగా డబ్బులు దోచుకుంటున్నాడు కానీ ఈ అధికారి పైన ఏ అధికారి కూడా చర్యలు తీసుకోవట్లేదు ఇకనైనా కలెక్టర్ చర్యలు తీసుకోవాలనిఆ గ్రామపంచాయతీలో నివసిస్తున్న ప్రజలు కోరుకుంటున్నారు ఇలాంటి అధికారులు మాకొద్దు వాళ్ళు ఇచ్చే ముడుపులకు కక్కుర్తి పడి బప్పర్ జోన్ లో కూడా పరమేశ్వరిస్తున్నారు. ఇక్కడ పైనున్న అధికారులు కూడా ఆయన పైన చర్యలు తీసుకోకుండా ఆయనకు అనుకూలంగా మాట్లాడుతున్నారు ఇలాంటి అధికారులు నీ సస్పెండ్ చేయాలని ప్రజల కోరుకుంటున్నారు. ఈ అధికారి ఏ గ్రామ పంచాయతీలో పని చేసిన ఆయన మీద తప్పుడు ఆరోపణలు తప్ప ఈ అధికారి మంచోడని ఎవరు అనలేదు ఇలాంటి అధికారే మాకొద్దు అంటూ గ్రామంలో కూడా ప్రతి ఒక్కరు కూడా ఇంటి పనులు విషయంలో కూడా ప్రజలను అధికారులు ఇబ్బంది పెట్టే విధంగా ఆయనకు ఎవరైతే ముడుపులు ఇస్తారో వాళ్లకి తప్ప పేద ప్రజలకు అండగా నిలవడం లేదు ఈ ప్రాంత ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల పేర్లు తారుమారు చేసి అధికార పార్టీ వాళ్లకు వత్తాసులో పలుకుతూ పేద ప్రజలకు పంగనామాలు పెడుతూ ప్రజా పాలన పెట్టిన దరఖాస్తులను పరిశీలించకుండా ఇందిరమ్మ కమిటీతో కుమ్మక్కై ధనవంతుడికి ఇల్లు మంజూరు చేసి పేద ప్రజలకు ఉంటానికి గూడు లేకపోయినా కనీసం ప్రభుత్వ పథకాలు అందకపోగా ఇలాంటి అధికారుల వల్ల పేద ప్రజలకు న్యాయం జరగదు కాబట్టి ఈ అధికారులు తప్పించి వేరే అధికారిని మా గ్రామపంచాయతీకి తీసుకురండి అని చెప్పి వేడుకుంటున్నారు.

## ప్రజా యుద్ధం నౌక ," గద్దర్ కు నివాళులర్పించిన డాక్టర్ అల్లిబిల్లి మహేందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 31( తెలంగాణ పత్రిక ): శుక్రవారం చిలకనగర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ ఆధ్వర్యంలో దివంగత ఉద్యమ కెరటం, మహా విప్లవ కవి, యుద్ధనౌక గద్దర్ 77వ జయంతి సందర్భంగా వారి కి ఘనంగా నివాళులర్పించడం జరిగింది... ఈ సందర్భంగా డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ మాట్లాడుతూ గద్దర్ జీవితం మొత్తం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు అంకితం చేయడం జరిగింది అని తెలంగాణ ఉద్యమంలో అతని యొక్క ఆట, పాట ద్వారా ప్రజలను చైతన్యపరిచి ముఖ్యంగా" పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా"... అనే పాట ద్వారా ఉద్యమానికి మరింత బలాన్ని చేకూర్చి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో డాక్టర్ జయశంకర్ తో కలిసి తెలంగాణ ఏర్పాటుకు ఎంతో కృషి చేశారు అదేవిదంగా గద్దర్ కు ఎన్నో అవార్డులు వచ్చినప్పటికీ కూడా ఏ అవార్డు తీసుకోలేదు, ప్రజలు ప్రజా యుద్ధ నౌకా అనే అవార్డు ద్వారా పిలుస్తారని ఆ గౌరవం ఒక్క గద్దర్ కు మాత్రమే దక్కుతుంది అని కొనియాడుతూ అమరహే గద్దర్ అన్న...అమరహే గద్దర్ అన్న



అని నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కొంద్ర రాములు, పడిగం రాంనర్సయ్య, దేవుళ్ళ పురుషోత్తం, కొంగరి రామచందర్, వజ్జల ఆంజనేయులు, కొంద్ర కనకరాజు, మామిడి పోచయ్య, సిటోల జయ కిషన్, కొండ నరేష్, అల్లూరి తామస్, మామిడి హరీష్ మొదలైన వారు పాల్గొనడం జరిగింది.

## క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన డిపిఓ



కుకునూరుపల్లి, జనవరి 31,(తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీల ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను శుక్రవారం సిద్దిపేట జిల్లా డిపిఓ దేవకీదేవి ఆవిష్కరణ చేశారు. తెలంగాణ తెలంగాణ రాష్ట్ర పంచాయతీలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాగల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్, జిల్లా కోశాధికారి పరశురాములు, సంతోష్ కుమార్, రవి, పంతం రాజు, మహిపాల్ రెడ్డి, అవిలాష్, సంతోష్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య సదుపాయం



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 31.మీడియా ద్వారా మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి రెండో తారీఖున కుంభం ట్రస్టు ఆధ్వర్యంలో.జిల్లా ఆందోత్వ నివారణ సంస్థ శంకర కంటి ఆసుపత్రి ఫౌండేషన్ శిబిరం సమక్షంలో ఉచిత కంటి వైద్య సదుపాయం ఏర్పాటు చేయడం జరుగుతుందని. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మీడియా ద్వారా కోరినారు.

## ద్విచక్ర వాహనం పై నుండి కింద పడి మహిళా మృతి

చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 31.జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన పసుపునుటి భారతి(60) అనే మహిళ తన భర్త దుబ్బయ్య ను నగునూరులోని హాస్పిటల్లో చూపించడానికి కొడుకు చంద్రశేఖర్ నడిపే బైక్ పై వెనకాల కూర్చొని వెళ్తున్న క్రమంలో చొప్పదండి లోని నవోదయ విద్యాలయం దగ్గర చంద్రశేఖర్ నడిపే బైకు కి మేక పిల్ల అడ్డంగా రాగా చంద్రశేఖర్ ఆకస్మాత్తుగా బ్రేకులు వేయటంతో భారతి రోడ్డు మీద పడిపోయింది. భారతి తల ముందు భాగంలో బలమైన దెబ్బ తగిలింది. స్థానికులు చికిత్స నిమిత్తము 108 లో ప్రభుత్వ అసుపత్రికి తరిలించగా అప్పటికే ఆమె మరనించినట్లు డాక్టర్లు తెలిపారు.ఇట్టి విషయం పై భారతి రెండవ కుమారుడు పసుపునూటి రాజశేఖర్ పిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపారు.



## గీత ట్రేడర్స్ గ్రైండర్లు షాప్ ను ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 31 ( తెలంగాణ పత్రిక)బీరప్పగడ్డ గ్రంధాలయం వద్ద తూర్పాటి జంగయ్య ఏర్పాటు చేసిన గీత ట్రేడర్స్ గ్రైండర్లు షాప్ ను ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కొంపల్లి బాలరాజ్ , రఫీ,ఆగం రెడ్డి ,లింగంపల్లి రామకృష్ణ, అమరేశ్వరి ,సుశీల, మహేష్ ముదిరాజ్ శ్రవణ్ ,శ్రీను,ఆల్వాల్ భాస్కర్,రాములు,పాస్తం శ్రీరాములు రాములు ,మోహినూద్దీన్, కిరణ్ రాజు,జగదీష్, రాజేష్, దండుగుల శంకర్, సురేష్, సుబ్బారావు,పాల్గొన్నారు

## ఏఐఎస్ఎఫ్ డైరీ ఆవిష్కరించిన తుంగతుర్తి రవి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 31 (తెలంగాణ పత్రిక )పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఏఐఎస్ఎఫ్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ,విద్యా రంగంలో సంఘటిత చైతన్యం ఎంతగానో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. అలాగే, ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం, విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరచడం అవసరమని ఆయన అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజహితానికి దోహదపడే కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండి. అన్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు కొత్తపేట సాయికుమార్, సాయి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి నాగయ్య



పినపాక ఆర్ సి , జనవరి 31,, తెలంగాణ పత్రిక పినపాక మండలం లోని విద్యాశాఖ అధికారి కే నాగయ్య మండలం లోని పలు పాఠశాలా లను తనిఖీ చేశారు. పాండురంగపురం, అమరారం, విప్పల గుంపు, దుబ్బగూడెం పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల యొక్క సామర్థ్యాలను, మధ్యాహ్నం భోజనం అమలు తీరు తెన్నులను పరిశీలించి తగు జాగ్రత్తలు సూచించారు. అంతేకాకుండా జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఇంగ్లీషు ఉపాధ్యాయురాలు బి.కమల రిటైర్మెంట్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

## శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవ

పెబ్బేరు వనపర్తి జిల్లా, జనవరి 31 (తెలంగాణ పత్రిక)పెబ్బేరు మున్సిపల్ పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజు మాఘ శుద్ధ విధియా ధనిష్ఠ నక్షత్రం నందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా వాసవిమాతకు విశేష పంచామృత అభిషేకం, అలంకరణ. అనంతరం ఉత్సవ మూర్తి కి భక్తుల చేత సామూహిక అభిషేకం అనంతరం అమ్మ వారి శాంత్యర్థం, నిమిత్తం శాంతి హెూమం నిర్వహించారు. నైవేద్యం, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం వాసవి అమ్మ వారి గుడి నుంచి చౌడేశ్వరి దేవి కి వాసవి మాత తరుపున చీర, సారె ఊరేగింపుగా అందరు వెళ్లి అమ్మ వారికి సమర్పించారు వాసవి మాత ఆలయం నందు కుంకుమార్చన, అనంతరం మహా మంగళ హారతి తదుపరి తీర్థ ప్రసాదములు,అల్పాహారం వితరణ చేయడం జరిగింది.





## ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ త్రాగునీటి
# సరఫరా పై ఆరా తీయాలి:కలెక్టర్

ఏటూరునాగారం(ములుగు) జనవరి31 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా పై ఆరా తీయాలని, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మూడు నెలలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ వాటర్ సప్లై పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందున ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి మిషన్ భగీరథ వాటర్ సప్లై గురించి అడిగి తెలుసుకుని ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మూడు నెలలకు గాను ప్రణాళికలురూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం అనుభవంలో దృష్టి లో పెట్టుకొని వేసవిలో త్రాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సమీపంలో ఉన్న బావులు, చెరువులు, హ్యాండ్ పంపులు,



లోకల్ బోర్వెల్స్, ట్యూబ్ వెల్స్, వ్యవసాయ బోర్లు గుర్తించి ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కే సురేష్ మిషన్ భగీరథ సి ఈ వరంగల్, మల్లేశం ఎస్ ఈ, ఆర్డబ్ల్యూఎస్ డీఈలు ఏఈలు, 9 మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నసాగర్ నుంచి ఎగువ మానేరుకు నీటి విడుదల
# సహకరించిన జిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి

### కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 31మల్లన్న సాగర్ నుంచి ఎగువ మానేరుకు నీటి విడుదలకు సహకరించిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో గల ఎగువ మానేరు (అప్పర్ మానేరు) దిగువన ఉన్నటువంటి రైతులకు వేసవికాలం పంటకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలో భాగంగా నీరు విడుదల చేశారు ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ స్థానిక సమస్యలు తెలిసినటువంటి రైతు బాంధవుడు కేకే మహేందర్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి



ని కలిసి రైతుల ప్రయోజనార్థం 0.5 టి ఎం సి నీటి విడుదలకు విన్నవించగా వెంటనే స్పందించిన ఉత్తంకుమార్ రెడ్డి రైతుల పంటలు ఎండిపోకుండా రేపటి వరకు మల్లన్న సాగర్ నుంచి ఎగువ మానేరుకు నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది ఈ నీటీ విడుదలకు సహకరించిన రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మరియు రవాణా శాఖ మంత్రులు పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మహేందర్ రెడ్డి కి రైతుల పక్షాన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# కాళీ మందిర్ ఎస్సీ హాస్టల్ విద్యార్థుల ఇబ్బందులు
## అధికారుల నిర్లక్ష్యంపై టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ ఆగ్రహం



తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో :శంషాబాద్లోని కాళీ మందిర్ ఎస్సీ హాస్టల్ విద్యార్థులు తీవ్ర సమస్యలను,ఎదుర్కొంటున్నారు. హాస్టల్ బిల్డింగ్ ఓనర్ విద్యార్థులకు హాస్టల్ ఖాళీ చేయాలని సూచించడంతో, వారు టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్, ఫోన్ ద్వారా తమ బాధను తెలియజేశారు. వెంటనే స్పందించిన లక్ష్మీ నివాస్ హాస్టల్ వద్దకు వెళ్లి, బిల్డింగ్ ఓనర్తో చర్చించారు. బిల్డింగ్ ఓనర్ ఆవేదన:అద్దె నిప్పటికీ రాకపోవడం, ఎలక్ట్రిసిటీ బిల్లులు ప్రభుత్వం చెల్లించకపోవడం,అధికారుల నిర్లక్ష్యం వల్ల హాస్టల్ ఖాళీ చేయాల్సిన దుస్థితి టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ విద్యార్థులను అన్యాయంగా బయటకు పంపడం తగదని హెచ్చరిక,బిల్డింగ్ ఓనర్ను ఒప్పించి గడువు ఇచ్చేలా చర్యలు,డిడికీ ఫోన్ చేసి సమస్యపై తక్షణ స్పందన కోరడం,పేద విద్యార్థులపై ప్రభుత్వ మమకారం చూపాలి అని డిమాండ్ చేసారు. ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు .టీఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకులు: రఘు ముదిరాజ్, ఏ. సంపత్, సుధాకర్,టీఎస్ఎస్ఓ కమిటీ సభ్యులు, విద్యార్థులు,టీఎస్ఎస్ఓ నాయకత్వం హాస్టల్ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి అంటూ డిమాండ్ చేసింది. పేద విద్యార్థుల చదువుకు అడ్డుకట్ట వేయే కుట్రలను అణిచివేయాలని కఠినంగా హెచ్చరించింది.

# 28 లీటర్ల నాటు సారాయి - రెండు మోటార్ సైకిల్స్ సీజ్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 31. (తెలంగాణ పత్రిక (ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గుడుంబా ను నిర్మూలించేందుకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు, జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా, ఈరోజు గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని, కేసముద్రం మండలం లోని మేఘ్య తండా శివారులో రూట్ వాచ్ నిర్వహించి, ఒక స్కూటీ ని, 8 లీటర్ల నాటు సారాయిలను సీజ్ చేశారు. తదానంతరం గూడూరు మండలం బొల్లేపల్లి శివారులో రూటు వాచ్ నిర్వహించి, ఒక పల్సర్ బైక్ ని, 20 లీటర్ల నాటు సారాయితో సీజ్ చేశామని, గూడూరు ఎక్సైజ్ సి ఐ. ఎన్. భిక్షపతి తెలిపారు. ఈ దాడులలో 2 కేసులు నమోదు చేసి, ఇద్దరిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారి వివరాలు: 1)లకావత్ రవి, మేఘ్య తండా గ్రామం, కేసముద్రం మండలం, మహబూబాబాద్ జిల్లా, 2) గుగులోతు లఖన్, చర్ల తండా గ్రామం, నెక్కొండ మండలం వరంగల్ జిల్లా. ఈ రూట్ వాచ్ లో గూడూరు సీఐ, ఎన్. భిక్షపతి, సిబ్బంది బుచ్చయ్య, సుధాకర్, నరేష్, నందకిషోర్, గద్దర్, సాయిరాం, కిషోర్ పాల్గొన్నారు. ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు, నాటు సారా కేంద్రాలపై




నాటు సారా, ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర, ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన, నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా, విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా, గూడూరు ఎక్సైజ్ సి ఐ, ఎన్. భిక్షపతి తెలియజేశారు.

## సేవలు మరువలేనివి.. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్ల, జనవరి31,(తెలంగాణ పత్రిక):ఏడీ సర్వే గౌరిశెట్టి బాలచంద్రం సేవలు మరువలేనివని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనియాడారు. ఏడీ సర్వే గౌరిశెట్టి బాలచంద్రం ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోహౌకార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై మాట్లాడారు. ఏడీ సర్వే గౌరిశెట్టి బాలచంద్రం సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ శాఖలో దాదాపు 32 ఏండ్ల సేవలు అందించారని వివరించారు. అనంతరం వారిని శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఇక్కడ సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రాధాభాయ్, రాజేశ్వర్, జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి, ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక, రసాయన శాస్త్ర ప్రతిభ పాటవ పోటీ పరీక్షలు



తుర్కపల్లి ,జనవరి 31 (తెలంగాణ పత్రిక) తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ తుర్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి భౌతిక, రసాయన శాస్త్ర ప్రతిభ పాటవ పోటీ పరీక్షలు నిర్వహించారు. ,విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి మరింత విషయ పరిజ్ఞానం పెంపొందు తుందని అన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో ప్రథమ స్థానంలో బానోతు తరుణ్ నాయక్ పీజీ ఎంఎస్ తుర్కపల్లి, ద్వితీయ స్థానంలో పెండెం శ్రీ లక్ష్మీ ప్రసన్న జడ్పిహెచ్ఎస్ తుర్కపల్లి, తృతీయ స్థానంలో కోట శృతి జెడ్పిహెచ్ఎస్ తుర్కపల్లి కి చెందిన విద్యార్థులు గెలుపొందారు. ఈ విద్యార్థులకు ఫిబ్రవరి 4న జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బల్ల ఉపేందర్ రావు, దేస శ్రీనివాసచారి ,కోట నవీన్ కుమార్, సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్, భాషెట్టి విష్ణు, విశ్వేశ్వరరావు, రేణుక పాల్గొన్నారు.

## గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి



నర్సంపేట జనవరి 31 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాలమేరకు జననాట్యమండలి వ్యవస్థాపకులు ప్రజా యుద్ధ నౌక విప్లవ వీరుడు గద్దర్ న్న జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి ఈ కార్యక్రమం లో మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్ ఇస్తారు శేఖర్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మాలోత్ మోహన్ ఎస్సీ సెల్ మండలం అధ్యక్షులు అశోక్ నాయకులు బత్తిని మల్లయ్య ఓరుగంటి రాజు రుద్రగూడెం గ్రామ అధ్యక్షులు అజ్మీరా తిరుపతి రంగాపూరం అధ్యక్షులు రాజేష్ ఆశ్రవెల్లి అధ్యక్షులు రాజు పాల్గొన్నారు

## పదవీ విరమణ పొందిన రాచకొండ పోలీసు
# అధికారులను సత్కరించిన కమిషనర్

### -పదవీ విరమణ పొందిన ఎస్ఓటీ డీసీపీ కె.మురళీధర్ అనుభవాన్ని,నైపుణ్యాన్ని అధికారులు స్ఫూర్తిగా తీసుకోవాలి -రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్



రంగారెడ్డి జిల్లా జనవరి 31 (తెలంగాణ పత్రిక):-రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో ఎస్ఓటీ డీసీపీగా విధులు నిర్వహిస్తూ శుక్రవారం పదవీ విరమణ పొందిన కె.మురళీధర్ కి,సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ తన కార్యాలయంలో ప్రత్యేక సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సట్ ఇన్స్పెక్టర్ గా సర్వీస్ ప్రారంభించి పోలీసు శాఖలోని అన్ని విభాగాలలో వివిధ స్థాయిల్లో సమర్థవంతంగా పనిచేసి తన ప్రతిభాపాటవాలు,చక్కటి పనితీరుతో అంచెలంచెలుగా ఎదిగి డీసీపీ స్థాయికి చేరుకోవడం అభినందనీయం అని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పనిచేసే సమయంలో క్షేత్రస్థాయిలో ఎన్నో సంఘర్షణలను ,ప్రాణా పాయ పరిస్థితులను ఎదుర్కొంటూ విధులు నిర్వర్తించిన మురళీధర్ నిబద్ధతను సిపి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎన్నో ఏళ్ల పాటు అవిశ్రాంతంగా పోలీసుశాఖలో వివిధ స్థాయిల్లో సమర్థవంతంగా పలు విభాగాలకు నాయకత్వం వహించి,వారి అమూల్యమైన సేవలు అందించినందుకు సీపీ అభినందించారు. అధికారులు అందరూ మురళీధర్ అనుభవాన్ని, నైపుణ్యాన్ని స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలని సూచించారు. డీసీపీ మురళీధర్ తో పాటు పదవీ విరమణ పొందుతున్న ఎల్ బి నగర్ పోలీస్ స్టేషన్ సట్ ఇన్స్పెక్టర్ కె.సత్యనారాయణ,భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ డి.కుమారస్వామి లను సీపీ అభినందించారు. తాను భువనగిరిలో పనిచేసే సమయంలో నక్సలైట్లతో అకస్మాత్తుగా జరిగిన ప్రాణాంతక ఎదురుకాల్పుల్లో ధైర్యంగా తనతో పాటు పోరాడిన డి.కుమారస్వామి తెగింపును సీపీ ప్రత్యేకంగా గుర్తుచేసి ప్రశంసించారు .పదవీ విరమణ అనంతరం అందరూ విశ్రాంత జీవితాన్ని కుటుంబ సభ్యుల తో ప్రశాంతంగా గడపాలని,ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని,పెన్షన్ ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డీసీపీతో వివిధ స్థాయిల్లో,పలు విభాగాల్లో కలిసి పని చేసిన పలువురు అధికారులు వారి అనుభవాన్ని పంచుకున్నారు. వృత్తి పట్ల మురళీధర్ అంకితభావాన్ని,తోటి అధికారులు,సిబ్బందితో వారి స్నేహపూర్వక ప్రవర్తనా శైలిని,సహకార గుణాన్ని,నాయకత్వ లక్షణాలను కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో డిసిపి మల్కాజిరి పద్మజ ఐపిఎస్,డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్,డిసిపి క్రైమ్ అరవింద్ బాబు,డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి,డిసిపి ఎస్ఓటి 1 రమణారెడ్డి,డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్,డిసిపి అడ్మిన్ ఇందిర,డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి,డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్,పలువురు అదనపు డీసీపీలు,ఏసిపిలు,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రారెడ్డి,కృష్ణారెడ్డి,ఇతర అధికారులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్యం అందించాలి





### -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### -క్షతగాత్రులను పరామర్శించిన కలెక్టర్

సిరిసిల్ల, జనవరి31,(తెలంగాణ పత్రిక)రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.గంభీరావుపేట మండలం గోరంటల గ్రామ శివారులో కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు సిరిసిల్లకి వస్తుండగా , గోరంటాల బ్రిడ్జి మూలం వద్దకు రాగానే బ్రేకులు ఫెయిలై ఎదురుగా ఉన్న పొలంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు గాయాలు కాగా, సిరిసిల్ల లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి( జీజీహెచ్) కు తరలించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ ఆసుపత్రికి చేరుకుని, క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

# జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ కు శుభాకాంక్షలు



(తెలంగాణ పత్రిక సంగారెడ్డి స్టాపర్ జనవరి31)జిల్లా పరిశ్రమ శాఖలో తన మాతృ సంస్థలో విధులు చేపట్టిన జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ ను సంఘ సభ్యులు కలుసుకుని హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా టి ఎన్ జి ఓ ఎస్ సంఘానికి చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.ఈ ప్రత్యేక సందర్భంలో సంఘ కార్యదర్శి రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు వెంకటేశం, కార్యదర్శి యాదవ్ రెడ్డి, అలాగే సంఘ సభ్యులు శివరాజ్, వేణు, విజయ్ తదితరులు పాల్గొని, జావిద్ అలీకిఅభినందనలుతెలియజేశారు.సభ్యులు మాట్లాడుతూ, జావిద్ అలీ నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం అవుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. అలాగే, పరిశ్రమ శాఖలో ఆయన సేవలు మరింత అభివృద్ధి సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జావిద్ అలీ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో శు భాకాంక్షలు తెలియజేసిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తాను ఎప్పుడూ తోడుగా ఉంటానని, ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి కొనసాగిస్తానని అన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో గద్దర్ జయంతి వేడుకలు...





### -సాంస్కృతిక ఉద్యమ బాటసారి గద్దర్..

చంద్రుగొండ మండలం తెలంగాణ పత్రిక జనవరి 31 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలో అంబేద్కర్ యూత్, మాల మహానాడు ఆధ్వర్యంలో గద్దర్ జయంతి వేడుకలను నాగబాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు బాలకృష్ణ, శంకర్, రామారావులు మాట్లాడుతూ శ్రామిక కూలీలతో మమేకమై ఎన్నో ప్రజా ఉద్యమాలకు తన మాట, పాటల ద్వారా ఊపిరి నింపిన విప్లవకారుడుగా కొనియాడ పడుతున్నాడని, నక్సల్బరీ ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, దళిత బహుజన ఉద్యమాలు బలంగా నిర్వహించిన వ్యక్తి గద్దర్ అని, అమ్మా తెలంగాణమా ఆకలికేకల గానమా, పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా, గంగమ్మ గంగమ్మ, కవి, వ్యాసకర్తగా, ఉపన్యాసకుడుగా భారతదేశ చరిత్రలో నిలిచిపోయే వ్యక్తి గద్దర్ అని ఆయన జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తలారి నాగరాజ్, బడుగు సీతారాములు, పిల్లి నాగార్జున, బర్ల ప్రభాకర్, బేతి. ప్రేమ్ దాస్, తలారి. అరవింద్, బడుగు. గణేష్, కొండ. వంశీ, బేతి. విష్ణు, అల్లి. మనోజ్, టి. పున్నమ్మ,అల్లి. సుజాత, బడుగు. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు..

# నడికుడలో యుద్ధ నౌక గద్దర్ 76వ జయంతి వేడుకలు

మల్లాపూర్ జనవరి 31 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలం లోని నడికూడా గ్రామంలో మాల మహనీయుల సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు తలారి వినీత్ గారు ఘనంగా ప్రజా యుద్దానౌక గద్దార్ గారి 76 వ జయంతి వేడుకలు నిర్వహించరు ఈ సందర్భంగా తల్వార్ ప్రేమ్, ప్రసాద్ లు మాట్లాడుతూ గద్దార్ గారు అంటే మానవతా వాది తెలంగాణ ఉద్యమకారుడు అయన ఎల్లప్పుడు ప్రజకోసమే తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు వారి చివరి రోజుల్లో కోరుకున్నది బడుగు బలహీన వర్గాల ప్రజలు రాజ్యాధికార దిశగా వెళ్ళేలి అన్న ఆ మాలను మనం స్పూర్తిగా తీసుకొని అయన ఆశయాలను నెరవేర్చే దిశగా మాన ప్రయాణం కొనసాగాలని అన్నారు ఈ కార్యక్రమంలో ,ఆదివాసీ సంఘం సభ్యులు మల్లేష్,అంబేద్కర్ సంఘం సభ్యులు, ఆకుల గంగారాం, రాము, రాజేశ్వర్, గంగారాం, లడ్డు, సాయన్న,



ప్రశాంత్,శ్రీకాంత్,రాజకుమార్,రాజేశ్వర్, నరేష్,సందీప్,రాజు లతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వేంపల్లి లో ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

మల్లాపూర్ జనవరి 31 2025 తెలంగాణ పత్రికమల్లాపూర్ మండలం వేంపల్లి లో గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి అచ్చ శ్రీను ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి



సంబరాలు జరిపారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ జలపతి రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పోతు శేఖర్, పీషర్మెన్ మండల అధ్యక్షుడు రొడ్డ రాజు, సంద కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.

### -జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు) జనవరి31 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రహదారి భద్రత మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రం లోని రవాణా శాఖ కార్యాలయం నుంచి జాతీయ రోడ్డు భద్రతా మసోత్సవం ముగింపు సందర్భంగా రహదారి సురక్ష అభియాన్-శ్రద్ధ రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. రహదారి భద్రత మన అందరి బాధ్యత సమజిక బాధ్యతగా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు రక్షించాలని అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 1 నాడు ప్రారంభించిడం జరిగిందన్నారు. జిల్లా లో రవాణా శాఖ అధికారులు, ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.ప్రచారం సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత లో ప్రజలు భాగస్వామ్యం అయితే ప్రమాదాలు నివారించ వచ్చని ఆయన తెలిపారు. వాహనాలను అందరూ జాగ్రత్తగా నడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి.

### -ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్



ఏటూరునాగారం జనవరి31 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:విద్యతో మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు.ములుగు జిల్లా ఎస్పీ శబరీష్. ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు. సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు శుక్రవారం మండలంలోని సంద్రగూడెం గుత్తి కోయ గుంపును సందర్శించారు. గుత్తి కోయ గూడెంలో విద్యాభ్యసిస్తున్న పిల్లలకు నోట్ పుస్తకాలు. పెన్నులు. తిను బండారాలు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చదువు అనేది ఒక నిచ్చెన లాంటిది మనం ఎంత చదివి ముందుకు వెళుతుంటే అంత పైకి మనల్ని తీసుకెళ్తుంది. నువ్వు చదివే ప్రతి పుస్తకం నీకు ఏదో ఒకటి నేర్పిస్తూనే ఉంటుంది దాన్ని నువ్వు గ్రహించినప్పుడే ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కగలవు. గూడెంలో పిల్లలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని. చదువుకోవడం వల్ల కలిగే లాభాలు. గౌరవ మర్యాదలు చదువు ప్రాముఖ్యతను గుత్తి కోయ పిల్లలకు గుత్తి కోయలకు క్షుణ్ణంగా వివరించారు.గూడెంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకొని రావాలని పోలీస్ శాఖ తరపున సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.గూడెంలో కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదు. అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్స్ సిఆర్పి ఎఫ్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టి బుదేశ నీ పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.





ఏటూరునాగారం జనవరి31 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ఏటూరు నాగారం మండలం మల్యాల గ్రామానికి చెందిన గుత్తి కోయ దంపతులు తండ్రి అడ్మారం. తల్లి పాండే.కుమారుడు ఎట్టి బుద్దేష్. 8సంవత్సరాలు. మల్యాల ఆశ్రమ పాఠశాలలో మూడవ తరగతివిద్యనుఅభ్యసిస్తున్నాడు. చలి తీవ్రత అధికంగా ఉండడంతో, ఆశ్రమ పాఠశాలలో చలిమంట వద్ద వెళ్లి ప్రమాదవశాత్తు మంటలో పడడంతో రెండు కాళ్లకు స్వల్పంగా గాయాలు కావడం జరిగింది.విషయం తెలవడంతో మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న సూచనల మేరకు. మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో మండల పార్టీ బృందం శుక్రవారం స్థానిక సామాజిక వైద్యశాలలో చికిత్స పొందుతూన్న. విద్యార్థి ఎట్టి బుద్దేష్ ను పరామర్శించడం జరిగింది. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.విద్యార్థి వైద్య ఖర్చులకు 2500. రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఏం అధైర్య పడకూడదు. మేం అండగా ఉన్నామంటూ వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఇలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే తమ సంప్రదించాలని. పూర్తి సహాయ సహకారాలు కాంగ్రెస్ పార్టీమీవెన్నంటేఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికారప్రతినిధిముక్కెరలాలయ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, తెలంగాణ రవాణా ఆర్టిఏ డైరెక్టర్, బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వసంత శ్రీనివాస్ యూత్ మండల అధ్యక్షుడు గద్దల నవీన్, యూత్ అధ్యక్షుడుబండారులక్కీటౌన్, కొండాయి గ్రామ కమిటీ అధ్యక్షులు ఆలం నాగార్జున బొచ్చు మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, మండల మహిళా కోఆర్డినేటర్ గీకురు భాగ్య,మండల మహిళా ప్రధాన కార్యదర్శి చిక్కుల్ల మానస,ఎస్టీ సేల్ మండల అధ్యక్షుడు చేలా వినయ్, మాజీ ఎంపీటీసీ కొప్పుల శ్రీను,మండల నాయకులు కందుకూరు రతన్, ఎండి ఆలీ, కొమరం లక్షికంత బొచ్చు భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉద్యమ నౌక గద్దర్ 77వ జయంతి వేడుకలు



గూడూరు మండల కేంద్రంలో సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలోపెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 31. తెలంగాణ పత్రిక (ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో, గద్దర్ 77వ జయంతి వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య హాజరై మాట్లాడుతూ.. గద్దర్ మెదక్ జిల్లాలో తూప్రాన్ గ్రామంలో లచ్చుమ్మ శేషయ్య లకు, 1948లో దళిత కుటుంబంలో జన్మించాడు. విద్యాభ్యాసం నిజమాబాద్ జిల్లా, మహబూబ్ నగర్. ఇంజనీరింగ్ విద్య హైదరాబాదులో కొనసాగింది.1969లో తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుగ్గా పాల్గొన్నాడు. భావ వ్యాప్తి కోసం ఆయన ఊరురా తిరిగి ప్రచారం చేశారు. దీనికోసం ఆయన బుర్రకథను ఎంచుకున్నాడు. ఆయన ప్రదర్శన చూసిన దర్శకుడు బి. నరసింగరావు, భగత్ సింగ్ జయంతి రోజున, మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ.. మాభూమి సినిమా లో సాయుధ పోరాట యోధుడు యాదగిరి పాత్రలో నటించి, బండి వెనక బండి గట్టీ.. అనే పాటను ఆయనే ఆడి పాడాడు. 1984లో బ్యాంకు ఉద్యోగానికి రాజీనామా చేశారు. 1985లో కారం చెడు లో దళితుల హత్యలకు వ్యతిరేకంగా పోరాడాడు. జననాట్యమండలిలో చేరాడు. ఒగ్గు కథ, బుర్రకథ ఎల్లమ్మ కథల ద్వారా గ్రామీణ ప్రజల్లోకి వెళ్ళాడు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, బీహార్ రాష్ట్రాలలో కూడా ప్రదర్శనలు ఇచ్చాడు. 1990 ఫిబ్రవరి 18న జననాట్యమండలి ఆధ్వర్యంలో గద్దర్ హైదరాబాదు లోని నిజాం కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించిన, భారీ బహిరంగ సభకు రెండు లక్షల మంది ప్రజలు హాజరయ్యారు. ఆయన నంది అవార్డులు సైతం తిరస్కరించాడు. ఆయన 2023 ఆగస్టు 6న మరణించారు. ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా కార్యదర్శి మోకాళ్ళ వెంకన్న, మండల అధ్యక్షులు చుంచ బాలయ్య, వెంకన్న, జనార్ధన్, బండి శీను తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## -నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ -సందీప్ కుమార్ ఝా

తంగళ్లపల్లి, జనవరి31,(తెలంగాణ పత్రిక)పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మధ్యాహ్న భోజనాలు సిద్ధం చేసే గది, వండే విధానాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారో ఆరా తీశారు. కూరగాయలు పప్పు, కోడిగుడ్లు సిద్ధం చేస్తుండగా, నాణ్యతను తనిఖీ చేశారు. ఈ రోజు ఎందరు విద్యార్థులు, టీచర్లు హాజరయ్యారో ఆరా తీయగా, మొత్తం 84 మంది విద్యార్థులు, అందరూ టీచర్లు వచ్చారని కలెక్టర్ దృష్టికి ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ తీసుకెళ్లారు.విద్యార్థులకు బోధన స్కూల్ లోని 6వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు గదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా 10 వ తరగతి లో మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీ పాఠాలు బోధించారు. విద్యార్థులకు మ్యాథ్స్ ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. విద్యార్థులను ఉత్తేజ పరిచారు.పదో



తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను సిద్ధం చేయాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ప్రతి పాఠ్యాంశాన్ని క్షుణ్ణంగా వివరించాలని పేర్కొన్నారు.

# గంభీరావుపేటలో గద్దర్ జయంతి వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 31రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులుదోసల చంద్రం ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ 77వ జయంతి వేడుకలను అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కమలాకర్ జాతీయ మాలల ఐక్యవేదిక జాతీయ కార్యదర్శి బిట్ల శివా శ్రీనివాస్ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు హైదరాబాదులో రవీంద్రభారతిలో అధికారికంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిపించడం చాలా సంతోషంగా ఉందని వారు మాట్లాడారు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిన ఘనతకు అతను ప్రకృతి కాకుండా బడుగు బలహీన వర్గాల కోసం అజ్ఞాతములకు వెళ్లిన అతనికలను మట్టి రూపముల నుండి తీసిన ఘనత ఆయన పాటనే కావచ్చు మాటనే కావచ్చు ఒక పృధ్వి అగ్ని లాంటిది అప్పటికప్పుడు అల్లికను చేసి 1969 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమాన్ని అతడు గొంగడి భుజాన వేసుకొని నడిపిన వ్యక్తి తూటాలు దిగిన కూడా తెలంగాణ ఉద్యమాన్ని గుండెలకు హత్తుకొని అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి అతని గొంగడి కాకుండా అతని రుమాలను ఆకాశంలో ఎగిరేస్తూ అతుక్కుని అమరుల రూపాన్ని కన్నీటి గాథలను చిన్న పిల్లవాడిలా అమరుల తూటాలకు బలహీన రూపం చూపిస్తూ అందరు అనుకుంటారు



రుమాళ్లో చంటి పిల్లను తల్లి రూపం అమరుల రూపం చూపిస్తూ ఆ కంటం నుండి పాటగా అల్లిన వ్యక్తి గద్దర్ జనవరి 27 రోజున కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్రమంత్రి ఓదల ఉండి గద్దర్ పై అనుచిత వాక్యాలు చేయడంపై మేధావి వర్గం తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా ఖండిస్తుంది విమర్శలు వెనక్కు తీసుకోకపోతే యావత్ తెలంగాణ ప్రజానికం నిన్ను వదిలిపెట్టం ఖబర్దార్ బండి సంజయ్ జయంతి కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగదండి స్వామి నల్ల రాజకుమార్ జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడబోయిన ప్రభాకర్ పట్టణ అధ్యక్షులు జంగా రాకేష్ దోసల శంకర్ గడ్డి హరీష్ మరాఠి బూదయ్య ఎగదండి రామస్వామి లక్కం నాంపల్లి మద్దెల శ్రీనివాస్ శనిగారపు సుధాకర్ దుబాసి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 31 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీగా వెళ్లి సీఎం సహాయ నిధుల కోసం అర్జీ పెట్టుకున్న అర్హులైన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధుల ద్వారా మంజూరైన 15 మంది లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయల 5,00,000 చెక్కులు అందించారుఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో నిరుపేదలకు వెన్నుదన్నుగా ఉంటూ విద్య వైద్యం పట్ల పెద్దపీట వేస్తూ నిరుపేదలకు అండదండగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారుసహాయ నిధులకు సహకరించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రజాపాలనకు మరియు సహకరించిన పార్టీ నాయకులకు వారు



ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో హమీద్ తో పాటు పార్టీ సోషల్ మీడియా (గౌరి) శంకర్, ఏయంసి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్,పార్టీ సీనియర్ నాయకులు జంగం రాజులు అక్కపెల్లి బాలయ్య, యువ నాయకుడు దేశెట్టి రాజశేఖర్, బంగ్లా రాజుగౌడ్, యండి యాదుల్లా కొక్కు రాజం,ప్రసాద్ రావు, లక్కం నాంపల్లి,రాజేశ్వర రావు, గుడికాడి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపేట వాసికి ఇంగ్లీష్ లో డాక్టరేట్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 31రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డి పేట గ్రామానికి చెందిన పత్తెం సత్యనారాయణ "ఇంగ్లీష్ యాజ్ ఎ గ్లోబల్ లింగ్వా ఫ్రాంకా: లాంగ్వేజ్ టీచింగ్ అండ్ ఇంటర్‌కల్చరల్ కమ్యునికేషన్ కోసం చిక్కులను అన్వేషించడం" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను రాజస్థాన్ కు చెందిన సన్ రైజ్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది.పత్తెం సత్యనారాయణ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బ్రాజ్ గోపాల్ సింగ్ చౌహన్ పర్యవేక్షణలో పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ సాధించారు. పత్తెం సత్యనారాయణ కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం ఇంగ్లీష్ అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు డాక్టరేట్ పొందిన పత్తెం సత్యనారాయణ ను



గ్రామస్తులు అభినందించారు.

# మార్కండేయ స్వామి టెంపుల్ బోర్డు నిర్మాణం

## శ్రీ భవన రుసి పద్మశాలి సేవా సంఘం సభ్యులు లక్ష్మీదేవిపల్లె

సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక ) జనవరి 31సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లె గ్రామములోని శ్రీ భవన రుసి పద్మశాలి సేవా సంఘం సభ్యులు కలిసి శ్రీ మార్కండేయ స్వామి టెంపుల్ నిర్మాణం కొరకు బోడు పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఎలిగేటి రాజేందర్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ,బింగి రవి,బండారి రాజేశం, కస్తూరి రాజేశం కుల సభ్యులు ,యూత్ అధ్యక్షులు మానేరు వెంకటేష్



,సంబారి గంగాధర్ తదితరులు పాలుగొన్నారు.

# పదవి విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించి జ్ఞాపిక అందజేషిన జిల్లా ఎస్పీ



## -మీ సేవలను మిగితా వారికి స్ఫూర్తిదాయకం,శేషా జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలి.

సిరిసిల్ల, జనవరి 31,(తెలంగాణ పత్రిక) పోలీస్ డిపార్ట్మెంట్ లో 33 సంవత్సరాలు జూనియర్ అసిస్టెంట్ నుండి సూపరింటెండెంట్ గా విధులు నిర్వహించిన కళాధర్, కానిస్టేబుల్ నుండి ఏ. ఎస్.ఐ గా ప్రస్తుతం ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన కిషన్ రావు,కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా ప్రస్తుత డిసిర్బీ లో విధులు నిర్వహిస్తున్నా సాంబాశివరావు లకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం.ఈసందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం రోజున జిల్లాలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన సూపరింటెండెంట్ కళాధర్,ఏఎస్ఐ కిషన్ రావు, హెడ్ కానిస్టేబుల్ సాంబాశివరావు లను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేషిన



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖలో మీరు అందించిన సేవలు మిగతా వారికి స్ఫూర్తిదాయకం అని,ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు.ఎటువంటి అవసరం ఉన్న పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాధర్ కుటుంబ సభ్యులు,కిషన్ రావు కుటుంబ సభ్యులు,సాంబాశివరావు కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధ్వర్యంలో ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్



మల్లాపూర్ జనవరి 31 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండల కేంద్రంలోని మండల రిసోర్స్ సెంటర్ నందు %ఫీూూ% ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో మండలంలోని 10 పాఠశాల నుండి 28 విద్యార్థులు పాల్గొనడం జరిగిందని ఎఫ్ఎస్టి మండల అధ్యక్షులు బందరు కంటి శ్రీనివాస్ తెలిపారు.ఈ విద్యార్థుల నుండి జిల్లా స్థాయి పోటీలకు ఎన్నికైన విద్యార్థులు జడ్పిహెచ్ఎస్ వీవీరావుపేట చెందిన %చీ%. మణికంఠ , జడ్పిహెచ్ఎస్



రాఘవపేటకు చెందిన విద్యార్థి పి. సంతోష్. మరియు మోడల్ స్కూల్ కి చెందిన విద్యార్థిని %ఎ%. కీర్తన ఎన్నికయ్యారుఈ కార్యక్రమంలో ఎంఈఓ దామోదర్ రెడ్డి గారు పాల్గొని విజేతలను ప్రకటిస్తూ బహుమతులను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో %ఫీూూ% మండల ప్రధాన కార్యదర్శి లింగన్న కోశాధికారి రమేష్, గైడ్ టీచర్లు అంజయ్య, రమణారావు, సత్య ప్రకాష్ ప్రేమల, జలపతి రెడ్డి ,రాజయ్య గార్లు పాల్గొన్నారు

# భువనగిరి వినియోగదారులకు చేరువలో మరిన్ని నాణ్యమైన సేవలు



సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారులకు విజ్ఞప్తి కొడారి వెంకటేష్డాక్టర్ ర్యాకల శ్రీనివాస్సామాజిక కార్యకర్తలు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 31 భువనగిరి పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు మరిన్ని నాణ్యమైన సేవలను అందించడానికి "వారథి సర్వీసెస్" ఆన్ లైన్ సంస్థ కృషి చేస్తుందని సామాజిక కార్యకర్తలు కొడారి వెంకటేష్, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ లు అన్నారు.శుక్రవారం భువనగిరి కిసాన్ నగర్ లో వారథి సర్వీసెస్ ఆన్ లైన్ సేవలను వారు ప్రారంభించి మాట్లాడారు.భువనగిరి పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు అన్ని రకాల



ఆన్ లైన్ సేవలు,మొబైల్, డి టి ఎచ్ రిచార్జీ సేవలు అందించే వారథి సర్వీసెస్ ఆన్ లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.నాణ్యమైన,సత్వర సేవలను అందించిన వినియోగదారుల మన్ననలు పొందాలని వారథి సర్వీసెస్ యాజమాన్యం కు సూచించారు.వారథి సర్వీసెస్ ఆన్ లైన్ సేవల ప్రారంభ కార్యక్రమంలో సంస్థ యాజమాన్యం చుక్కల రాము,మెండె అంజయ్య,స్థానిక నాయకులు పుట్ట వీరేష్,బాత్క అశోక్, నక్కల చిరంజీవి,మర్రి పాండు, బెల్లి చంద్రశేఖర్,రాసాల మధుకర్,ఎడ్ల సత్తి రెడ్డి,చందుపట్ల సుజిత్,హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐ మహేందర్ రెడ్డికి ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రం అందజేత

పాలకుర్తి జనవరి 31(తెలంగాణ పత్రిక):శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు శాఖలోని ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో పౌరుల భద్రతకు ఎంతగానో కృషి చేసిన పోలీసు శాఖకు చెందిన అధికారులు, సిబ్బందితో మొత్తం కలిపి 69 మందికి ఉత్తమ ఉద్యోగి, ఉద్యోగినులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఉత్తమ పోలీస్ ఆఫీసర్ గా ప్రశంస



పత్రాన్ని అందు కున్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వై.అశోక్ కుమార్ ను గెలిపించాలి

**- రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.తిరుపతి రెడ్డి.**

సిద్దిపేట , జనవరి31 (తెలంగాణ పత్రిక): కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థిగా వై.కుమార్ ను గెలిపించాలని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.తిరుపతి రెడ్డి కోరారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ భవనంలో శుక్రవారం జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి అధ్యక్షన జిల్లా కేంద్రంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థిగా వై.కుమార్ ను టీఎస్.యుటిఎఫ్ బలపరుస్తుందని, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలిపించాల్సిందిగా ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కార్యదర్శి డి.రాజయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులకు రావాల్సిన 5 డిఏ లను వెంటనే విడుదల చేయాలని, 23 జులై నుండి వేతన సవరణ సంఘాన్ని అమలు చేయాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓపిఎస్ ను అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, రాష్ట్ర కౌన్సిలర్లు జమీర్ మొహియుద్దీన్, తిరుపతి, జానకి రాములు, జిల్లా ఉపాధ్యక్షులుఎ.నరసింహారెడ్డి, శివాజీ, పాపిరెడ్డి, మల్లేశం, ఎండి అజీజ్, ప్రభాకర్ జిల్లా కార్యదర్శి ఏ. సత్యనారాయణ, సత్య కృష్ణ, మంజుల, తదితరులు పాల్గొన్నారు

# బిసి రాజకీయ యుద్ధభేరి సభ ను విజయవంతం చేయండి

**-యుద్ధభేరి మహాసభకు బిసిలు దండెత్తాలి**
**-రానున్నది బీసీల రాజ్యమే**



పాలకుర్తి జనవరి 31(తెలంగాణ పత్రిక):ఫిబ్రవరి 2న హనుమకొండ లోని ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల మైదానంలో జరుగు బీసీ రాజకీయ యుద్ధభేరి మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, నిరుద్యోగ జేఏసి కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో యుద్ధభేరి పోస్టర్లను ఆవిష్కరించి, నినాదాలు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ ఇంటలెక్చువల్ ఫోరం స్టేట్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ కూరపాటి రమేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ దుస్స శివశంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ లు మాట్లాడుతూ రాజకీయ యుద్ధభేరి మహాసభకు స్థానిక సంస్థల్లో 42 శాతం వాటా కోసం, బిసి బిడ్డల పొట్టకొడుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ రద్దు కోసం, బీసీ కులాల రక్షణ కోసం బీసీ యాక్ట్ సాధన కోసం బిసిలందరూ దండెత్తి తరలిరావాలని కోరారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ డా" చందా మల్లయ్య, ముదిరాజ్ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి మామిండ్ల లక్ష్మణ్, వడ్డెర సంఘం మండల అధ్యక్షులు బొమ్మిశెట్టి ఎల్లేష్, నాయీ బ్రాహ్మణ సంఘం మండల ఉపాధ్యక్షులు జంపాల కృష్ణ, పద్మశాలి సంఘ టౌన్ అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు,కాటబత్తిని రమేష్, పెనుగొండ వెంకటేశ్వర్లు, సమ్మయ్య, కామారపు సునీల్, చిలకమారి శ్రీధర్, ఎనగందుల శ్రీనివాస్, పెనుగొండ సోమశేఖర్, వల్లాల సునీల్, అంజి తదితర కులసంఘ నాయకులు పాల్గొన్నారు

# ప్రజా సేవలో నిమగ్నమైన బిఆర్ఎస్ నాయకులు జంపన్న

**-ఉచిత కంటి ఆపరేషన్ విజయవంతం**



మంగపేట(ములుగు) జనవరి 31 (తెలంగాణ పత్రిక) బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో గత బుధవారం రోజు జరిగిన ఉచిత కంటి శిబిరం బిపి షుగర్ కంటి వైద్య శిబిరానికి దాదాపు 370 మంది పైగా ఓ పి చూపించుకోగా 74 మంది కంటి సమస్యతో బాధపడుతున్నారని డాక్టర్లు గుర్తించగా వారిని బుధవారం రోజున హైదరాబాద్లోని గల శంకర ఆసుపత్రికి తరలించగా వారికి గురువారం రోజున ఉచితముగా కంటి ఆపరేషన్ విజయవంతంగా చేయడం జరిగింది. వారిని శుక్రవారం రోజు న హైదరాబాదు నుండి క్షేమముగా ములుగు నియోజకవర్గ కొత్తగూడ మండలం యందు సురక్షితంగా చేర్చడం జరిగింది.వారితోపాటు బి.ఆర్.ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న బస్సు ప్రయాణము చేసి వారి ఆపరేషన్ గురించి మాట్లాడుతూ వారి యోగక్షేమాలు తెలుసుకొని ఉచిత కంటి ఆపరేషన్ తరువాత వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆపరేషన్ చేయించుకున్న వారికి వివరిస్తూ కొత్తగూడ మండలంలో సురక్షితంగా వారి వారి ఇంటికి పంపించడం జరిగింది. భూక్య జంపన్న మాట్లాడుతూ పేదలకు పెద్దలకు నిరుపేదలకు ఇలాంటి క్యాంపు ల ద్వారా ఉచిత కంటి ఆపరేషన్ చేయడం నాకు ఎంతో మనశ్శాంతిని ఇచ్చి, అలాగే ఈ పెద్దల ఆశీర్వాదం నాకు ఎల్లప్పుడూ ఉండేలా కోరుకుంటున్నానని అన్నారు. తదుపరి క్యాంపు కొత్తగూడ మండలం మరియు గంగారం మండలాలలో త్వరలోనే నిర్వహిస్తామని తెలియజేశారు


# ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక జనవరి 31 దండేపల్లిదండేపల్లి మండలం కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో గద్దర్ జయంతి వేడుక సందర్భంగా ఫోటోకి పూలమాల వేయడం జరిగింది. మాల మహా నాయకులు మాట్లాడుతూ కళాబృందం ఆటపాటలతోటి అప్పుడే ఆకట్టుకుంటు ఆకట్టుకున్న గద్దర్ పాట పాడడంతో ఒక పాటకు ప్రాణం పోసినట్టు ఉంటుంది తెలంగాణ ప్రభుత్వం తెలియజేసిన గద్దర్ గళం ఇట్టి కార్యక్రమంలో జై భీమ్ సైనిక్ దళ్ ప్రెసిడెంట్ పర్శ మోహన్ దాస్, నిరటి అఖిల్, తీగల వెంకటేష్, సంతపురి కిషోర్, తీగల ప్రభాకర్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండ రాకేష్ తదితరులు పాల్గొన్నారు,,

# కీర్తిక ఆన్ లైన్ సెంటర్ సిజ్...

**-ఆధార్ ఐడి తో అక్రమ దందా**



పాలకుర్తి జనవరి 31(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని బుచ్చిరెడ్డి హాస్పిటల్ ఏరియాలో యాకేష్ అనే వ్యక్తి 'కీర్తిక కామన్ సర్వీస్ సెంటర్' పేరుతో నిబంధనలు విరుద్ధంగా ఆధార్ వివరాలు అప్డేట్ చేస్తున్నట్లు మాకు సమాచారం అందడంతో శుక్రవారం రోజున ఆ సెంటర్ ను సీజ్ చేసినట్లు ఆర్.ఐ రాకేష్ తెలిపారు. స్కూలు పిల్లల ఆధార్ అప్డేట్ స్కూల్ లో చేయవలసి ఉండగా, ఆధార్ వివరాలు అప్డేట్ చేయడానికి అతనికి ఐడి లేకున్నా ఇతరుల ఐడి తో ఆధార్ వివరాల అప్డేట్ చేస్తూ అధిక డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. ఆన్ లైన్ సెంటర్ ను సీజ్ చేసి 2 ల్యాప్ టాప్ లు, 2 ప్రింటర్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.అతని భార్యకు ఆధార్ ఐడి ఉండడంతో పాలకుర్తిలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకులో ఆధార్ వివరాలు అప్డేట్ చేస్తుంది. అదే ఐడితో ఆమె భర్త చేస్తున్నాడా తెలియాల్సి ఉందని ఆర్.ఐ అన్నారు

# చెఱకు పంటలలో ఉత్తమ యాజమాన్య పద్ధతుల మీద రైతు లతో శస్త్రవేత్తల చర్చా కార్యక్రమం




బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 31)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఈ రోజు బోయినిపల్లి మండల కేంద్రంలో చెఱకు పంటలలో ఉత్తమ యాజమాన్య పద్ధతుల మీద రైతు లతో శాస్త్రవేత్తల చర్చా ఘోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా.కె.మదన్ మోహన్ రెడ్డి,ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ, ప్రస్తుత రైతులు పంట మార్పిడిలో భాగంగా చెఱకు పంటను సాగు చేసుకుంటే లాభమని వివరించారు. తదుపరి ప్రాంతీయ చెఱకు మరియు వరి పరిశోధన స్థానం నుండి విచ్చేసిన శాత్రవేత్తలు డా. రాకేష్, చెఱకులో ఉన్న మేలైన రకాలు మరియు వాటి గుణ గణాలను వివరిస్తూ, చెఱకు మొలక మరియు మోడెం తోటల్లో ఆచరించాల్సిన పద్ధతులు మరియు విత్తనోత్పత్తిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. తరువాత డా. కృష్ణ చైతన్య, చెఱకు పంటలకు అనువైన నేలలు, ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. తదుపరి డా.సాయి చరణ్, చెఱకు పంటలలో వచ్చు పురుగులు తెగుళ్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి, శాస్త్రవేత్త డా. ఏం. రాజేంద్ర ప్రసాద్ మరియు ప్రాంతీయ చెఱకు మరియు వరి పరిశోధన స్థానం, రుద్రూరు శస్త్రవేత్తలు డా. కృష్ణ చైతన్య, డా. రాకేష్ మరియు డా. సాయి చరణ్ , జిల్లా వ్యవసాయ అధికారి . అఫ్జల్ భేగం, సహాయ వ్యవసాయ సహ సంచాలకులు . రామారావు, మండల వ్యవస్థాధికారి . ప్రణీత మరియు చెఱకు సాగు చేసే రైతులు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో గద్దర్ జయంతి



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,31)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో బోయినిపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద గద్దర్ జయంతి నిర్వహించారు .అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గద్దర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గద్దర్ చేసిన సేవలను కొనియాడారు. మాల మహానాడు అధ్యక్షుడు ర్యాకం రాజేష్, ఈడుగు స్వామి, ఈడుగు అంజన్న, నీరటి ప్రదీప్, మండల నరేష్, దాసరి బాబు, మండల వంశీ, మహేందర్, అనిల్, రాజశేఖర్, ఈశ్వర్, రామస్వామి, నరేష్ ఉన్నారు.

# బీసీ రాజకీయ యుద్ధబేరి పోస్టర్ ను ఆవిష్కరించిన వట్టె జానయ్య యాదవ్




సూర్యాపేట,జనవరి31 (తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా కేంద్రం లో బీసీ ల యుద్ధబేరి సన్నాహక సమావేశం,సామాజిక బడుగు బలహీనవర్గాల నాయకులతో నిర్వహించి సభను విజయవంతం చేయాలనీ పిలుపునివ్వడం జరిగింది.అనంతరం ఫిబ్రవరి 2న వరంగల్ లో జరగబోయే బీసీల రాజకీయ యుద్ధభేరి సభ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈకార్యక్రమంలో కుంభం నాగరాజు,లింగా నాయక్,చాంద్ పాషా,వల్లాల సైదులు యాదవ్, కుంభం వెంకన్న, మీర్ అక్బర్, ఆవుల అంజయ్య యాదవ్,పెద్దబోయిన జానకిరాములు,బడుగుల నాగార్జున,పంతులు నాయక్,రాగం లింగయ్య,మంద లింగరాజు, అన్వేష్,దాసరి నగేష్,చీముట ఉపేందర్,సేవ్య నాయక్, వేణుగోపాల్, చంప్లా, మేగ్య,తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



జనవరి 31 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల జిల్లా ప్రభుత్వఆస్పత్రిని కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు వార్డులను సందర్శించి రోగులకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. పలు రిజిస్టార్లు స్టోర్ రూమ్ లను పరిశీలించారు. సెప్టిక్ ట్యాంక్ పెయింటింగ్ పనులు టాయిలెట్ డ్రైనేజీ వాటర్ ప్లాంట్ పనుల పురోగతిని పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రభుత్వాసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# బడి బయటి పిల్లల సర్వే...



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 31. (తెలంగాణ పత్రిక (ప్రతినిధి):- గూడూరు మండలం పరిధిలోని, అయోధ్యాపురం ఆవాస ప్రాంతంలో, బడి బయటి పిల్లల సర్వే చేస్తున్న క్రమంలో, టేకుల తండాకు చెందిన, తండ్రి శ్రీను, 14 సంవత్సరాల విద్యార్థి ని బడి బయట విద్యార్థినీగా గుర్తించారు. ఈ విద్యార్థినిని జిల్లా పరిషత్ అయోధ్యాపురం ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ అయ్యే విధంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల విద్యాధికారి జింజిరాల రవి కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అయోధ్యాపురం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అలీ , పి ఈ టి. గూడపు బిక్షపతి, సి ఆర్ పి. నూనావత్ రవి నాయక్ లు పాల్గొన్నారు.

# కుంభమేళాలో జగిత్యాలకు చెందిన మహిళలు మిస్సింగ్




జనవరి 31 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల జిల్లా విద్యానగర్ కి చెందిన నరసవ్వ కొత్తవాడకి చెందిన రాజవ్వ తన బంధువులతో కలిసి ఈనెల 29న మహా కుంభమేళాకు వెళ్లారు. ఈ సందర్భంగా మహా కుంభమేళాలో భారీగా భక్తులు తరలిరాగా నరసవ్వ మరియు రాజవ్వ ఇద్దరూ మిస్సయ్యారు. వారికోసం కుటుంబ సభ్యులు గాలిస్తున్నారు వివరాలు తెలియాల్సి ఉంది.

# గజసింగావరం లో దొంగతనం





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 31 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగారం గ్రామంలో బాల్ నర్సు శ్రీకాంత్, బాయిని బాలయ్య అనే వారి రెండు ఇండ్లలో ఒకే రోజు దొంతనలు జరిగినవి బాల్ నర్సు శ్రీకాంత్ వారి అమ్మ ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఆసుపత్రిలో ఉంటున్నారు. శుక్రవారం ఉదయం వచ్చి చూడగా డోర్ తాళం పగులగొట్టి ఇంటిలోని హల్మరివి కూడా తాళాలు పగులగొట్టి చిందర వందర ఉన్నది వల్ల అమ్మ ఆరోగ్యం బాగుకోసం అప్పుగా చెచ్చుకున్న 60.000 వేల రూపాయలు 2 తులల 5 గ్రాముల బంగారం 50 తులాల వెండి గొలుసులు పోయాయని అని బాధితుడు తెలిపాడు అదే గ్రామంలో బాయిని బాలయ్య నూతన ఇల్లు నిర్మించుకోని అక్కడే ఉంటున్నారు. అతని యొక్క పాత ఇల్లు తాళం పగులగొట్టి లోపలికి వెళ్ళి హల్మరి కూడా పగుల గొట్టినారు కానీ ఎలాంటి వస్తువులు పోలేదు అని వారు తెలిపగా వారి ఇద్దరి ఫిర్యాదుల కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు

# వృద్ధుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయి



### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 31 శుక్రవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమానికి తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 సహా అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై వృద్ధులకు అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతేకాకుండా, ఆ చట్టం ద్వారా వృద్ధులకు తగిన న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాధ్యత పిల్లలపై ఉంటుందన్నారు. వృద్ధులకు, ఏదైనా సమస్యలు వస్తే టోల్ ఫ్రీ నంబర్ 14567ను సంప్రదించాలని సూచించారు.జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలలో ఎంతమంది వృద్ధులు ఉన్నారనే వివరాలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తద్వారా గ్రామాలు మున్సిపాలిటీల్లో సీనియర్ సిటిజన్ ఆక్టివిటీ కమిటీలను ఏర్పాటు చేసి నెలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా వారి సమస్యలపై చర్చించేందుకు అవకాశం ఉంటుందన్నారు. వృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే వారు నేరుగా ఆర్డిఓ ను సంప్రదించవచ్చు అని చెప్పారు. వృద్ధుల నుంచి దరఖాస్తు స్వీకరించిన అనంతరం 90 రోజుల వ్యవధిలో పిల్లలకు నోటీసులు పంపాలని ఆదేశించారు. ట్రిబ్యునల్ ఉత్తర్వులు పాటించని వారికి జరిమానా లేదా జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. వనపర్తి జిల్లాలో రెండు అప్పిలేట్ దరఖాస్తులు రావడం జరిగిందని, అందులో ఒక దరఖాస్తు పైన ఆర్డర్ వచ్చిందని, మరొక దానిపై హైకోర్టు స్టే ఉందని చెప్పారు.ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన సీనియర్ సిటిజన్స్ తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అయితే పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని, వృద్ధులకు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వనపర్తి లో నడుపుతున్న వృద్ధాశ్రమానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 60 ఏళ్ల పైబడిన వారికి సీనియర్ సిటిజన్ కార్డుల మంజూరు పైన జిల్లా సంక్షేమ అధికారి కి సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ వృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే ట్రిబ్యునల్ ను సంప్రదించవచ్చని తెలిపారు. అంతేకాకుండా టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా కూడా సహాయం పొందవచ్చు అని చెప్పారు.సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డి ఆర్ డి ఓ ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, విలేజ్ ఇన్ పార్ట్నర్షిప్ ఎన్జీవో అధ్యక్షులు నాగేంద్ర స్వామి, సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడవద్దు






### - జాతీయ రోడ్డు భద్రతా మహెూత్సవాల ముగింపు
### - జిల్లా రవాణా శాఖ అధికారి మానస

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 31రోడ్డు రవాణా శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో జనవరి ఒకటి నుండి నెల రోజుల పాటు నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు శుక్రవారంతో ముగిసింది. నెలరోజులపాటు రెండు శాఖల ఆధ్వర్యంలో రోజుకో కార్యక్రమం చొప్పున నిర్వహిస్తూ ప్రజలను రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు.శుక్రవారం ముగింపు రోజున ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం నుండి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వేసుకోవడం తప్పనిసరి పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపటం, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపటం, మలుపులు చూసుకోకుండా అతివేగంగా వాహనాలు నడపటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయి అన్నారు. నిబంధనలు పాటించకుండా ప్రమాదాలకు గురి అయి వారు ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా మిగిలిన కుటుంబ సభ్యులకు కష్టాలు బాధలను మిగిల్చిపోతారని చెప్పారు. అందువల్ల జిల్లాలో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారిని, లైసెన్స్ , ఇన్స్యూరెన్స్, ఫిట్నెస్ లేకుండా నడిపే వాహనాలను గుర్తించి భారీగా జరిమానాలు విధిస్తామని తెలియజేశారు.స్థానిక సి.ఐ. యం. కృష్ణ మాట్లాడుతూ పిల్లల పై చాలా గురుతర బాధ్యతలు ఉన్నాయని, వారి తల్లితండ్రులు, అన్న దమ్ములతో సుఖ సంతోషాలతో ఉండాలంటే వారి పెద్దలకు రోడ్డు భద్రత పై చెప్పాల్సిన అవసరం ఉందని అవగాహన కల్పించారు. పిల్లల తల్లిదండ్రులు, అన్నలు వాహనాలతో బయటికి వెళ్ళేటప్పుడు హెల్మెట్ మరచి పోవద్దని, సీట్ బెల్ట్ ఖచ్చితంగా ధరించాలని గుర్తు చేయాల్సిన బాధ్యత పిల్లల పై ఉందన్నారు. జిల్లాలో రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై సురేంద్ర, వెహికల్ ఇన్స్పెక్టర్ సైదులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

తెలంగాణ పత్రిక చారకొండ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర ఆలయంలో శుక్రవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్య మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి పారాయణం అభిషేకం కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. కార్యక్రమంలో అనిత, విజయలక్ష్మి, నర్మదా, సంతు, వరలక్ష్మి, వనజ, విమల, శ్వేత, సంధ్య, నిర్మల, హరిత, దివ్య, శివలీల, మంగమ్మ, ప్రమీల, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు వరం..సిఎం సహాయ నిధి..

కుకునూరుపల్లి, జనవరి 31,(తెలంగాణ పత్రిక):సిఎం సహాయ నిధి పేదలకు వరమని మాజీ వైస్ ఎంపీపీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవి రవీందర్ అన్నారు. మండలంలోని శుక్రవారం లకుడారం గ్రామానికి చెందిన పలువురికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసారు. రాచకొండ పోచమ్మకు రూ. 21000, పైసా దేవదానంకు రూ. 17,500 రూపాయల చెక్కులను పంపిణి చేసారు. కార్యక్రమంలో ఆయనతో పాటు రాచకొండ బిక్షపతి, కానుగుల కర్ణాకర్, దేవి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# భయం విడితే విజయం మీదే...

### - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 31 భయం వీడితే విజయం మీది అవుతుందని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ప్రేరణ తరగతులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అంటే భయపడవద్దని భయం విడితే విజయం మీదే అవుతుందని అన్నారు ప్రతి విద్యార్థి నిరంతరం సాధనం చేయడం వల్ల సబ్జెక్టుపై అవగాహన పెరిగి పరీక్షలు అంటే భయం ఉండదని తెలిపారు మీకు ఏదైనా సబ్జెక్టులో తక్కువ మార్కులు వచ్చినట్టయితే దానిపై ఎక్కువ అవగాహన పెంచుకోవడం వలన ఆ సబ్జెక్టు మీకు ఈజీగా మారుతుందని అన్నారు మార్చిలో నెలలో ఉన్నాయి ఎగ్జామ్స్ అని నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం సాధన చేయాలి అని చెప్పారు విద్యార్థి దశలో పదవ తరగతి అత్యంత కీలకమని ఇక్కడ మీరు మంచి మార్కులతో పాస్ అయితే జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడవచ్చు అని అన్నారు మన జీవితంలో ఏది జరిగినా కూడా కుంగిపోద్దని నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉండాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల సంక్షేమం కోసం ఇటీవల భారీగా మేస్, కాస్మోటిక్ చార్జీలు భారీగా పెంచిందని ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకొని మీరు మరింత ఉన్నత చదువులు చదవాలని కోరారు మీరు మంచి మార్కుతో పాస్ అయితే మన రాష్ట్ర ప్రభుత్వానికి మీరు ఉంటున్న వసతి గృహానికి మీకు మంచి పేరు వస్తుందని తెలిపారు అనంతరం నిష్ణార్థులైన ఉపాధ్యాయుల చేత సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ, గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఏం, మల్లికార్జున్, టీచర్లు వసతి గృహ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్‌ను రాఖీ సావంత్‌తో పోల్చిన రేవంత్ రెడ్డి

- కేసీఆర్ బలంగా కొట్టడం కాదు, ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకోవాలన్న రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆగ్రహం
- ప్రజలు తిరస్కరించినా బుద్ధి రాలేదని విమర్శమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.



కొడితే బలంగా కొడతానని కేసీఆర్ అంటున్నారని, కానీ ఆయన ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. "అసలు నువ్వు ఊగుతున్నావా? తూలుతున్నావా?" అని వ్యంగ్యంగా అన్నారు."నాకు, కేసీఆర్‌కు పోల్ పెడితే (సోషల్ మీడియాలో) ఆయనకే ఎక్కువ ఓట్లు వచ్చాయట. సల్మాన్ ఖాన్, రాఖీ సావంత్‌కు పోల్ పెడితే రాఖీకే ఎక్కువ ఓట్లు వస్తాయి. అంత మాత్రాన సల్మాన్ ఖాన్ స్టార్ కాకుండా పోతాడా?" అని వ్యాఖ్యానించారు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు.ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆరోపించారు. రైతుబంధు ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకు వచ్చారన్నారు. ధనిక రాష్ట్రమంటూ అబద్ధాలు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ధ్వజమెత్తారు. కేసీఆర్‌లా మాట ఇచ్చి ఎగ్గొట్టేవాడిని కాదని, ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. దళితబంధు, రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు.అబద్ధాలు చెప్పడం వల్లే కేసీఆర్ ఓడిపోయారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్‌కు గుండు సున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఫాంహౌస్ లో కూర్చుని సోది చెప్పడం కాదని, కేసీఆర్‌కు దమ్ముంటే అసెంబ్లీకి రావాలని సవాల్ చేశారు. అసెంబ్లీకి వస్తే ఏ గ్రామంలో, ఏ రైతుకు ఎంత రుణమాఫీ చేశామో చెబుతామన్నారు. 14 నెలలుగా ఫాంహౌస్‌లో కూర్చొని గంభీరంగా చూస్తున్నానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కేటీఆర్, హరీశ్ రావులను మనపైకి వదిలాడని మండిపడ్డారు.ప్రజలు తిరస్కరించినా కేసీఆర్‌కు ఇంకా బుద్ధి రాలేదన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి రావాలని, ఏబీసీడీ వర్గీకరణ చేద్దామన్నారు. కేసీఆర్ కాలం చెల్లిన వెయ్యి రూపాయల నోటు లాంటి వాడన్నారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి, జహంగీర్ పీర్ దర్గాకు రూ.100 కోట్ల చొప్పున ఇస్తామని చెప్పి మాట తప్పాడన్నారు. పాలమూరు ప్రాజెక్టును ఎండబెట్టాడని ఆరోపించారు.

# గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసు...



గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ నేతలకు సుప్రీంకోర్టులో తీవ్ర నిరాశ ఎదురైంది. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ కేసులో వైసీపీ నేతలు గతంలో ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, కింది కోర్టుకు వెళ్లాలని ఆదేశిస్తూ, వారి బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. దాంతో, హైకోర్టు ఉత్తర్వులపై 33 మంది నిందితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం... ఈ కేసులో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. హైకోర్టు చెప్పినట్టే నిందితులు ట్రయల్ కోర్టుకు వెళ్లాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. అయితే వైసీపీ నేతలకు కొద్ది మేరకు ఊరట కలిగిస్తూ... ట్రయల్ కోర్టుకు వెళ్లేందుకు రెండు వారాల గడువు ఇచ్చింది. రెండు వారాల వరకు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసు మెరిట్స్ లోకి తాము వెళ్లడం లేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్ నాథ్ వెల్లడించారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరులను పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. వంశీపైనా ఆరోపణలు ఉండడంతో ఆయన కూడా ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, సుప్రీంకోర్టు తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది.డి కేసు...

# తెలంగాణ ఉద్యమ కెరటం ప్రజాయుద్దనౌక గద్దర్

**- డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**
**- డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరివేణు**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 31, (తెలంగాణ పత్రిక):గద్దర్ మూడు అక్షరాల పదమే కాదు భూమి, భుక్తి, విముక్తి పోరాటాలను ముందుండి నడిపిన ధీరత్వం. అసమానతలను రూపుమాపేందుకు తన గొంతుతో ప్రజలను చైతన్యం చేసిన జంగ్ సైరన్ అని శుక్రవారం గజ్వేల్ లో గద్దర్ 77 వ జయంతోత్సం సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు కొనియాడారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి, బ్యాగరి వేణులు మాట్లాడుతూ తన కలం, గళంతో గద్దర్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదారని, సమాజంలో అసమానాతలు, వివక్షలకు వ్యతిరేకంగా ఎలుగెత్తిన ప్రజలగొంతుకని స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో యావత్తు జాతిని తన కళలతో ఏకంచేసి ఉద్యమంవైపు నడిపిన దీశాలి గద్దర్, పీడిత కులాల శ్రమను తన పాటలతో అప్పటికప్పుడు అల్లి వారి జీవితాలలో పాటను బాగం చేసిన యోదుడు గద్దరన్నారు. ఉస్మానియాలో ఉద్యమ పాటలను నేర్చుకొని ప్రతిపల్లెను తట్టి ఎల్లలు దాటి ప్రపంచవేధికలపైన పాటైనిలిచిండు గద్దర్. అటువంటి మహానాయకున్ని కులానికో, మతానికో పరిమితం చేయకుండా యావత్తు శ్రమ జీవిల నాయకుడిగా బావించాల్సిన అవసరముందన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ ను పార్లమెంట్ లో అమీత్షా అవమానిస్తే, గద్దర్ ను బండి సంజయ్ అవమానించాడని, వీళ్ళపై వైఖరిని ఎండగట్టాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ మండల అద్యక్షులు దార ఊశి చంద్రం, కనకప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను వెలికి తీయాడంలో పత్రికల పాత్ర కీలకం

**- పోరు తెలంగాణ తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.**



భీమారం జనవరి 31(తెలంగాణ పత్రిక ): పోరు తెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర (2025) క్యాలెండర్ ను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర కీలకమని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తాయని. అన్నారు. పత్రికలు ప్రజల పక్షాన ఉంటూ ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకై సక్రమంగా పనిచేయాలని అన్నారు. పత్రికలు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల సమస్యలను ఎలుగెత్తి చూపాలని అన్నారు. పత్రికలు ప్రజల పక్షాన సమస్యలపై పోరాటాలని అన్నారు. నిజాలను నిర్భయంగా రాసి, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని ఈ సందర్భంగా అన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో పనులు కావాలంటే చేతివాటం

**- సంబంధం లేనిదాంట్లో తల దూర్చిన ప్రభుత్వ అధికారిఆర్ఐ సంతోష్**



ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, జనవరి 31ఆర్ అండ్ బి అధికారులు చేయవలసిన పనిలో తలదుర్చి దళిత రైతును భయభ్రాంతులకు గురిచేసిన ఆర్ఐ సంతోష్తమకు న్యాయం చేయాలని దళిత రైతు కుటుంబం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు దుమలగ్రామానికి చెందినరామిండ్ల కుమార్ కుటుంబ సభ్యులు ఆర్ ఐ సంతోష్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు మాట్లాడుతూ ఆ రోడ్డుకు తమకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. రోడ్డు వేసే క్రమంలో ఎల్లారెడ్డిపేట ఆర్ఐ సంతోష్ అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడే అవసరము కూడా లేదని అది ఆర్ అండ్ బి అధికారులు చూసుకుంటారని జిల్లా ఉన్నతాధికారులు బాధిత దళిత రైతు కుటుంబానికి తెలియజేశారు.

# డిసిసి బ్యాంక్ కరపత్రాన్ని ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ రావు



నర్సంపేట జనవరి 31 తెలంగాణ పత్రిక నూతన డిపాజిట్ పథకం సహకార మిత్ర -2 కరపత్రం ని ప్రారంభించిన పిఎసిఎస్ నల్లబెల్లి అధ్యక్షులు డిసిసి బ్యాంక్ డైరెక్టర్ చెట్టుపల్లి మురళిదర్ రావ్ ఈ కార్యక్రమం లో మురళిదర్ మాట్లాడుతూ సహకార బ్యాంకు అంటే ప్రత్యేకించి రైతులకు సంబంధించిన బ్యాంకు కావున రైతులు చేసే పొదుపులకు అత్యధిక వడ్డీ వచ్చే విధంగా, తెలంగాణ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావ్ ప్రత్యేకంగా ఈ సహకార మిత్ర -2 పథకాన్ని ప్రవేశ పెట్టారు అని వడ్డీ 8.50% అని ఇది అన్ని ప్రైవేట్ మరియు ప్రభుత్వ బ్యాంకులు అందిస్తున్న వడ్డీ కన్నా అత్యధికం అని ఈ పథకం లో ఒక లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తే ప్రతి నెల 704/- వడ్డీ పొందవచ్చు అని లేదా 555 రోజులు డిపాజిట్ చేస్తే 12960/- పొందవచ్చు అని తెలియజేశారు అదే విధంగా బ్యాంకు లో లాకర్ సౌకర్యం గోల్డ్ లోన్ సదుపాయం ఉందని 1గ్రామ్ కి 5500/-ఇస్తున్నారు అని నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి అని తెలియజేసారు ఈ కార్యక్రమం లో మేనేజర్ యాకుబ్ పాషా సొసైటీ సెక్రటరీ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఐపిఎస్జే ఆధ్వర్యంలో ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్





మల్లాపూర్ జనవరి 31 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలోని మండల రిసోర్స్ సెంటర్ నందు %ఫీూు% ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో మండలంలోని 10 పాఠశాల నుండి 28 విద్యార్థులు పాల్గొనడం జరిగిందని ఎఫ్ఎస్టి మండల అధ్యక్షులు బందరు కంటి శ్రీనివాస్ తెలిపారు.ఈ విద్యార్థుల నుండి జిల్లా స్థాయి పోటీలకు ఎన్నికైన విద్యార్థులు జడ్పిహెచ్ఎస్ వీవీరావుపేట చెందిన %చీ%. మణికంఠ , జడ్పిహెచ్ఎస్ రాఘవపేటకు చెందిన విద్యార్థి పి. సంతోష్. మరియు మోడల్ స్కూల్ కి చెందిన విద్యార్థిని %ఎ%. కీర్తన ఎన్నికయ్యారుఈ కార్యక్రమంలో ఎంఈఓ దామోదర్ రెడ్డి పాల్గొని విజేతలను ప్రకటిస్తూ బహుమతులను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో %ఫీూు% మండల ప్రధాన కార్యదర్శి లింగన్న కోశాధికారి రమేష్, గైడ్ టీచర్లు అంజయ్య, రమణారావు, సత్య ప్రకాష్ ప్రేమల, జలపతి రెడ్డి ,రాజయ్య పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన





తెలంగాణ పత్రిక ప్రతినిధి రోడ్డు భద్రతా మాసంలో భాగంగా, మునిపల్లి మండలం బుదేరా లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ మరియు పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్ (టీఎస్డబ్ల్యూఆర్ఇఐఎస్ ) కళాశాలలో భద్రతా అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రమాద కారణాలు ముఖ్యమైన రోడ్డు భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియమాలను పాటించడం యొక్క ప్రాముఖ్యత మరియు రోడ్డు భద్రతా హ్యాకథాన్‌లో నమోదు రిజిస్టర్ చేసుకోవడం గురించి జహీరాబాద్ మోటార్ వెకిల్ ఇన్స్పెక్టర్ సంగం నరేష్ గారు డెక్కన్ టోల్ ప్లాజా సేఫ్టీ మేనేజర్ నాగరాజు విద్యార్థులకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవి గారు వారి సిబ్బంది మరియు డెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు

# చరణ్ ఆచూకి చెప్పిన వారికి రూ.10 వేలు

**- పారితోషికం ప్రకటించిన ఎస్సై గిరిధర్ రెడ్డి.**



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 31: విద్యార్థి చరణ్ ఆచూకీ చెప్పిన వారికి గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి రూ.10 వేలు పారితోషికం ప్రకటించారు.ఈ మేరకు ఎస్సై వివరాలు తెలుపుతూ..మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం పాత తండా కు చెందిన ఇస్లావత్ నర్సింహ కుమారుడు ఇస్లావత్ చరణ్(13) గూడూరు మండలం సీత నగరం సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో చదువుతున్నాడు.సంక్రాంతి సెలవుల అనంతరం ఈనెల 23న,బాలుడిని మధ్యాహ్నం హాస్టల్ ముందు దింపి, లోపలికి వెళ్ళమని చెప్పి కూతురును గూడూరుకు తీసుకువెళ్లి,ఇంటికి పోయాడు.ఈనెల 30న,అదే గ్రామానికి చెందిన ఇస్లావత్ వికాస్ అనే అబ్బాయి వార్డెన్ ఫోన్ నుంచి ఫోన్ చేసి చరణ్ ను ఎప్పుడు పంపిస్తావని అడిగాడు. 23వ,తేదీనే పంపించాను కదా అనడంతో ఇక్కడ లేదని చెప్పాడు. చరణ్ కోసం వెతకగా ఆచూకీ లభించలేదు.దీంతో గూడూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఆచూకీ తెలిసినవారు గూడూరు పోలీస్ స్టేషన్ 8712656963 నెం.కు ఫోన్ చేసి పారితోషికం రూ.10,000 తీసుకువెళ్లాలని ఎస్ఐ తెలిపారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి




రాయికోడ్ తెలంగాణ పత్రిక జనవరి 31చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీడీవో షరీఫ్ సూచించారుచట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎమ్మార్వో శ్రీనివాస్ సూచించారు. పిప్పడపల్లి గ్రామంలో శు క్రవారం జరిగిన సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో వారు మాట్లాడారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతోపాటు సమస్యలపై స్పందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకోవాలని, సక్రమంగా అందేలా చూడాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో సమ స్యలు ఏమైనా ఉన్నాయా, కుల దూషణలు జరుగుతున్నాయా, పీసా చట్టం అమలు జరుగుతుందా లేదా ఎంతమందికి చట్టంపై అవగాహన ఉంది అనే అంశాలను అధికారులు తెలుసుకున్నారు యాప్, అభయ హస్తం పై అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్నవారికి యాప్ ఎంతగానో ఉప యోగపడుతుందన్నారు. ఫోన్లో దిశ యాప్ ఉంటే మహిళలకు బాలికలకు పోలీసులు పక్కనే ఉన్నట్లు అని ఎమ్మార్వో తెలిపారు. ఎస్ఓఎస్ నొక్కితే నిమిషాల్లో పోలీసుల నుంచి సహాయం అందుతుందన్నారు ఆపద సమ యంలో ఉన్నవారు 100 112కు ఫోన్ చేస్తే వెంటనే పోలీసుల సహాయం పొందగలరని సూచించారు మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు యువకులు నాయకులు కార్యక్రమంలో ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది సుధాకర్ గ్రామస్థులు పాల్గొన్నారు

# నూతన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీఎస్ ఎస్ సిసీడీసీ మాజీ చేర్మెన్ వై నరోత్తం



మొగుడంపల్లి మండలం ఇప్పేపల్లి గ్రామంలో ఈ రోజు జరిగిన నూతన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీ ఎస్ ఎస్ సి సీ డీ సీ మాజీ చేర్మెన్ వై నరోత్తం పాల్గొన్నారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ జీసస్ చూపిన సన్మార్గంలో అందరూ నడుచుకోవాలని చర్చిలు ప్రశాంతతకు నిలయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిషప్ డా యం.ఏ డానియల్ ఆశా డానియల్ విలియం ఆర్ కుమార్ రెవరే దాయానంద్ స్టీవెన్ సుకుమార్ సి ప్రకాష్ పాస్టర్ డి అరుణ్ కుమార్ మాజీ సర్పంచ్ సురేష్ అంజన్న జి.నర్శింలు స్వామిదాస్ నర్శింలు దిలీప్ మాల్ శెట్టి రామ్ శెట్టి సంఘ పెద్దలు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు

# ఎన్టిసిఎ ప్రోటోకాల్ ప్రకారం చిరుతపులికి పోస్టుమార్టం అనంతరం దహన సంస్కారాలు- జిల్లా డిఎఫ్ఓ జోజి



నార్సింగి జనవరి 31 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలం వల్లూరు అటవీ ప్రాంతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిరుతపులికి ఎన్టిసిఎ ప్రోటోకాల్ ప్రకారం పోస్టుమార్టం నిర్వహించి దహన కార్యక్రమాన్ని శుక్రవారం రోజున మెదక్ జిల్లా డీఎఫ్ఓ జోజీ,రామాయంపేట రేంజ్ ఆఫీసర్ విద్యాసాగర్,నార్సింగ్ ఎస్ఐ అహ్మద్ మోహినుద్దీన్ సమక్షంలో వెటర్నరీ వైద్య బృందం పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన గురువారం అందాజా రాత్రి 7:30 గంటల ప్రాంతంలో రోడ్డు దాటడానికి ప్రయత్నిస్తున్న చిరుత పులిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వెనుక భాగం పూర్తిగా గాయాలపాలైందని అదే సమయంలో మరో వాహనం ఢీకొట్టడంతో చిరుత పులి అక్కడికక్కడే మృతి చెందిందని అన్నారు. పోస్టుమార్టం చేయించి తర్వాత దహన కార్యక్రమం చేశామని తెలిపారు.అనంతరం అటవీ ప్రాంతంలో అండర్ పాసులు నిర్మించాలని జాతీయ రహదారి అధికారులకు ఉత్తరాలు రాస్తున్నట్లు డీఎఫ్ఓ జోజి అన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి వారికి నిత్య కళ్యాణం






తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 31 లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు శుక్రవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం మరియు గరుడ సేవ దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు అందచేసిన డీసీపీ నరసింహ..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 31, (తెలంగాణ పత్రిక)సైబరాబాద్ కమిషనరేట్ లో ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో దొంగతనం అయిన, మరియు వివిధ రకలుగా పోగొట్టుకున్న సుమారు రూ.2 కోట్ల 55 లక్షల విలువైన 1190ఫోన్లను సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ నరసింహ్మా శుక్రవారం బాధితులకు అప్పగించారు. వీటిలో ఐ ఫోన్లతో పాటు పలు విలువైన మొబైల్ ఫోన్లు ఉన్నాయి. కొంతమంది ఫోన్లు సంవత్సరంతరం తర్వాత దొరకబట్టగ ఇంకొన్ని నెల రోజులల వ్యవధి లో రికవరీ కావడం విశేషం. పోగొట్టుకున్న ఫోన్లు తిరిగి పొందిన బాధితులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ క్రైమ్ డీసీపీ నరసింహ్మా మాట్లాడుతూ గతంలో చైన్ స్నాచింగ్ లు, ఇళ్లలో దొంగతనాలు జరిగేవి కానీ ఈ మధ్య కాలంలో డ్రగ్స్ కేసులు సెల్ ఫోన్ల దొంగతనాలు, సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని గుర్తు చేశారు. కొన్నిసార్లు చైన్ స్నాచింగ్ లు చేస్టు అనుకోకుండా, మొబైల్ దొంగిలించడం మరికొన్ని సార్లు దొంగలు మొబైల్స్ ఫోన్లు దొంగతనలు చేస్తున్నారని అలా రోజు వ్యవధిలోనే చాలా ఫోన్లు చోరీలకు గురవుతున్నాయని అన్నారు. సైబరాబాద్ పరిధిలోని 5 సీసీఎస్ పోలీసు సిబ్బంది నిర్విరామంగా పని చేసి, వ్యయప్రయాసలకు ఓర్చి ఫోన్లను రికవరీ చేశారని, సైబరాబాద్ పరిధిలో చోరీకి గురై దేశంలో ఎక్కడెక్కడో ఉన్న ఫోన్లను తిరిగి తెప్పించామని అన్నారు.పోలీసులు ఎప్పుడూ మన రక్షకులేనన్న ఆయన పోలీసుల మీద నెగటివ్ ఫీలింగ్ తీసేయాలని ప్రజలకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోనే పోలీసులు నెంబర్ వన్ గా పనిచేస్తున్నారని ఎక్కడ నేరం జరిగినా నిందితుల అంటూ చూడటానికి సిద్ధంగా ఉన్నారని పోలీసు వ్యవస్థ సమాజంలో సత్ప్రవర్తన కల్పించేందుకు కృషి చేస్తుందని, సమాజంలో జరుగుతున్న ఆకృత్యాలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. సాధ్యమైనంతవరకు ఫోన్లు పోగొట్టుకోకుండా జాగ్రత్తగా ఉండాలని పాత ఫోన్ల విషయం లో ఆలోచించాలని వాటినీ అసలు కొనవద్దని అన్నారు ఒక వేళ మీ దృష్టి కి దొంగ సొమ్ము అని తెలిసిన వెంటనే స్థానిక లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు నగదు లావాదేవీలు జరిపేటప్పుడు కూడా జాగ్రత్తలు పాటించాలని మీ చుట్టూ నిగ కెమరాలు ఉన్నాయో లేవో కూడా చూసూకోవాలని మిమ్మల్ని ఎవరైనా గమనిస్తున్నారా అనేది కూడా పరిశీలించాలని అన్నారు అదేవిధంగా మొబైల్ ఫోన్లలో కొత్తగా వస్తున్న యాప్ లతో జాగ్రత్తగాఉండాలని సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నంబర్ 1930 కు డయల్ చెసి సమాజం లో జరుగుతున్న నెగిటివ్ అకృత్యాలకు చెక్ పెట్టే విధంగా పోలిసుల దృష్టి కి తీసుకురావాలని కోరారు ఫ్రెండ్లీ పోలీసింగ్ కేవలం సమాజం లో ఉన్న మంచి వారికే గానీ ఆసాంఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని క్రైమ్ డీసీపీ నరసింహా సృష్టం చేశారు పోగొట్టుకున్న ఫోన్ల రికవరీ కి కీలకంగా వ్యవహరించిన అధికారులను సిబ్బందిని డిసిపి నరసింహా అభినందించారు..






# డిటిఎఫ్ గూడూరు మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 31. (తెలంగాణ పత్రిక (ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలుర) లో, డిటిఎఫ్. మండల కమిటీ ఏర్పాటు సమావేశం లో, నూతన కమిటీ ఎన్నికకు, ఎన్నికల అధికారిగా డి .టి .ఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి కే. కృష్ణమూర్తి, ఎన్నికల పరిశీలకులుగా, డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.హరి శంకర్ లు పాల్గొని ఎన్నికను నిర్వహించారు. కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లుగా వారు ప్రకటించారు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డిటిఎఫ్. జిల్లా అధ్యక్షులు ఎన్. భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలను అడ్డుపెట్టుకొని కొన్ని సంఘాల నాయకులు, పాఠశాల నడుస్తున్న సమయంలో ఉపాధ్యాయుల తరగతి బోధనను ఆటంక పరుస్తూ.. పాఠశాలల స్టాఫ్, హెడ్మాస్టర్ రూములలో కరపత్రాలను పంచుతూ, ఎన్నికల ప్రచార పోస్టర్లను అంటిస్తూ, ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇలా చేయటం వల్ల పాఠశాల బోధన సమయాన్ని, వాతావరణాన్ని చెడగొడుతూ విద్యార్థులకు నష్టాన్ని కలిగించే విధంగా ప్రచారాలను నిర్వహిస్తున్నారు. కొంతమంది సంఘ నాయకులు ప్రచారానికి వచ్చి మండలంలోని ఉపాధ్యాయులను, వారి వెంట తిప్పు కుంటున్నారని, సెలవులు పెట్టకుండానే ఉపాధ్యాయులు తిరుగుతున్నారని అలాంటి వారిని, డిటిఎఫ్ సంఘ బాధ్యులు గుర్తించి వారి జాబితాను అధికారులకు పంపి ఫిర్యాదు చేయాలని, ఈ సందర్భంగా సభ్యులను, నాయకులను కోరారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై, కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని, ఎన్నికల పేరుతో పాఠశాల బోధన సమయాన్ని వృధా చేస్తున్న వారిపై, మీ మండలంలో ఎంఈఓ లకు ఫిర్యాదు చేసి, వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా డిటిఎఫ్ సంఘం బాధ్యులుగా మీ యొక్క ప్రథమ కర్తవ్యం అని అన్నారు. ఎన్నికల అధికారిగా వచ్చిన జిల్లా ప్రధాన కార్యదర్శి కే కృష్ణమూర్తి మాట్లాడుతూ, ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వవలసిన నాలుగు పెండింగ్ డి ఏ లను, పెండింగ్ లో ఉన్న సప్లమెంటరీ బిల్లులను, ప్రభుత్వం వెంటనే మంజూరి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్నికైన నూతన కమిటీ మండల శాఖ అధ్యక్షునిగా బోడ దూప్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ చందా, ఉపాధ్యక్షులుగా ఏ. యాకయ్య, ఎస్కే సలీమా, మల్లయ్య, కార్యదర్శులుగా ఏ. కుమార స్వామి, విజయ, బి. సాయిలు, ఎం. రమేష్, జిల్లా కౌన్సిలర్ లుగా కృష్ణమూర్తి, నిర్మల, హరి శంకర్, జి. శ్రీనివాస్, జి. మల్లయ్య, ఈ. లక్ష్మయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా




పి. చంద్రమౌళి, సభ్యులుగా సిహెచ్ యాకయ్య, పూల్ సింగ్, ఎం మల్లారెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సమావేశానికి వచ్చిన ప్రతి సంఘ నాయకులకు, ఎన్నికైన నూతన కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో అతిథిగా పాఠశాల హెడ్ మాస్టర్ సదాశివ పాల్గొన్నారు.

# బాసరలో ఘనంగా వసంత పంచమి వేడుకల నిర్వహణకై ఏర్పాట్ల పరిశీలన

- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి
- నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలి
- పుష్కర ఘాట్ లు, ఆలయ పరిసరాల్లో సీసీ కెమేరాలతో నిఘా?108 వాహనాలు అందుబాటులో ఉంచాలి-నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-(గ్గని భోజన్న)- జనవరి 31:- వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శు క్రవారం బాసరలో పర్యటించిన కలెక్టర్ వసంత పంచమి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా గోదావరి పుష్కర ఘాట్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. గోదావరి పుష్కర ఘాట్ ప్రదేశంలో నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించిన భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా అవసరమైన గదులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రాత్రి వేళల్లో ఇబ్బందులు కలగకుండా అవసరమైన విద్యుత్ దీపాలను అమర్చాలని సూచించారు. అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయ పూజారులు కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వి.ఐ.పి గెస్ట్ హౌస్ లో అధికారులతో కలిసి వసంత పంచమి వేడుకల నిర్వహణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. బాసరలో ఫిబ్రవరి 1 నుండి 3 వరకు వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల



పర్యవేక్షణకు భైంసా ఆర్డిఓ ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు తెలిపారు. వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి అనుమతించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. గోదావరి పుష్కర ఘాట్, ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. ఆలయం సమీపంలో 108, అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి వాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ సమన్వయంతో పటిష్ట





బందోబస్తు చేపట్టాలన్నారు. ఆలయాన్ని అందమైన పూలు, లైటింగ్ తో అలంకరించాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ కోమల్ రెడ్డి, బాసర దేవాలయ ఈవో సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, మిషన్ భగీరథ ఈ సందీప్, తహసిల్దార్ పవన్ చంద్ర, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, దేవాదాయ శాఖల అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం - భోస్లే నారాయణరావు పటేల్



## - లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

నిర్మల్ జిల్లా బైంసా (లోకేశ్వరం) జనవరి 31 (తెలంగాణ పత్రిక): వివిధ అనారోగ్య కారణాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైనటువంటి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శు క్రవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ బైంసాలోని ఆయన కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అదేవిదంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలే దానికి నిదర్శనమని కొనియాడారు. అలాగే ముధోల్ నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దనసరి అనసూయ(సీతక్క)కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరం మండల ఇంచార్జీ సుదర్శన్ రెడ్డి, ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మహ్మద్ షఫీ, లోకేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్వ ప్రసాద్, నాయకులు రావుల శ్రీనివాస్, ఓం ప్రకాష్ లడ్డా, నరేందర్,మాజీ సర్పంచ్ ప్రకాష్,సదాశివ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 31ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ లలితా సహస్రనామ పారాయణం శ్రీ వాసవి మాతాకు పంచామృతాలతో అభిషేకం కుంకుమ పూజ గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు నాయకులు. మాట్లాడుతూ ప్రాణం కన్నా మానమే గొప్పదని ఆర్యవైశ్య పుణ్య దంపతులకు మోక్ష ప్రాప్తి కలిగించి పరమేశ్వరుడు అజ్ఞానుసారము ఆ పరమేశ్వరి మాత అగ్నిపునీతయై ఆత్మార్పణ చేసిన రోజే మాఘశుద్ధ విదియ. శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు నవరాత్రి దీక్ష చేసి ఉత్తరాయణం మాగ శుద్ధ విద్య గురువారం శతాభిషా నక్షత్రం కర్ణాటక లగ్న మందు వాసవి మాత అగ్నిప్రవేశమైనది అని శాస్త్ర ప్రమాణాలు చెబుతున్నాయి నాటి నుంచి నేటి వరకు కూడా నాగశుద్ధ వీధియ నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని చేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ రాష్ట్ర మరియు మఠంపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కండే వెంకటేశ్వర్లు. ఆత్కూరి శ్రీరాములు. చీదెళ్ల నాగభూషణం. చీదెళ్ల సత్యనారాయణ శ్రీ వాసవి మహిళా సంఘం అధ్యక్షురాలు కుక్కడపు సంధ్యారాణి. వంగవీటి భూలక్ష్మి కొత్త శ్యామల చేదెళ్ల స్వాతి వంగవీటి పద్మావతి. పలు గ్రామాల ఆర్యవైశ్య సంఘ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా తుంగపిండి రాజలింగం



మందమర్రి టౌన్ జనవరి 31 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన తుంగపిండి రాజలింగు కి పుష్పగుచ్చం అందజేసి, సన్మానం చేసి మర్యాదపూర్వకంగ కలిసిన మందమర్రి పట్టణ కాంట్రాక్టర్ అసోసియేషన్ నాయకులు

# అక్కరకొస్తుంది.. "ఆసరా" అవుతుంది..!

# పేదల ఇండ్లలో "గృహజ్యోతి" వెలుగులు

## జిల్లాలో తొమ్మిది లక్షల 44 వేల 834 మంది లబ్ధిదారులు. - ప్రభుత్వ చేయూత పట్ల హర్షం

**రాజన్న సిరిసిల్ల బ్యూరో. జనవరి 30 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గృహ జ్యోతి పథకం పేదల ఇళ్లల్లో వెలుగులు నింపుతుం ది."ఆకలి వేసిన వాళ్లకు అన్నం విలువ తెలుస్తుంది. అంటారు పెద్దలు. రాష్ట్ర ప్రభుత్వం అందించే చిరు సహాయం ఎంతో ఆసరా అవుతుందంటూ ప్రజలు గృహ జ్యోతి పథకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. క్షేత్ర స్థాయిలో "గృహ జ్యోతి" లబ్ధిదారుల తో మాట్లాడినప్పుడు అక్కరకొస్తుంది ఆసరా అవుతుంది అన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 'తెలంగాణ పత్రిక'అందిస్తున్న ప్రత్యేక కథనం...**

బీడీలు చుడుతూ జీవనం సాగిస్తుంది. వేముల జమున. కుటుంబం మొత్తం జమున పైనే ఆధారం.భర్త చనిపోవడంతో తానే కుటుంబానికి పెద్ద దిక్కయింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తారకరా మా నగర్ కాలనీలో నివాసం.

పెరుగుతున్న ఖర్చులు పెరగని ఆదాయం. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు జీరో బిల్ అందించడం కుటుంబానికి చిన్న సహాయమైనా ఎంతో ఆసరా అందిస్తోంది అన్నది జమున అభిప్రాయం." ఇదే కాలనీలో ఉంటున్న గాజుల లచ్చయ్య సిరిసిల్ల మరమగ్గాలు పరిశ్రమలో



వేముల జమున బీడీ కారుకురాలు. తారకరామా నగర్. సిరిసిల్ల.

మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. లచ్చయ్య దంపతులను అడిగినప్పుడు జీరోబిల్లు ద్వారా అందిస్తున్న సహాయం చిన్నదైన ఇప్పుడున్న కష్ట కాలంలో ఎంతో ఆసరా అవుతుందన్న సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మిట్టపల్లి రవి సిరిసిల్ల పట్టణంలోని పద్మ నగర్‌లో సైకిల్ టెక్స్ నిర్వహిస్తున్న చిరువ్యాపారి. దినదిన గండంగా బతుకుతున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల లోపు వస్తున్నవారికి జీరో బిల్ అందించడం ద్వారాచేస్తున్నది చిన్న సహాయమైనా తమకెంతో పెద్దదనే అభిప్రాయం వ్యక్తం చేసిన పరిస్థితి ఉంది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలలో భాగంగా అందిస్తున్న గృహ జ్యోతి పథకం నిరుపేద కుటుంబాలు వెలుగులు నింపుతుంది అనడంలో సందేహం లేదు. కష్టకాలంలో పేద కుటుంబాలకు చేయూత అందించడంలో గృహ జ్యోతి సహాయకారిగా ఉందన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తం అవుతోంది. ప్రధానంగా జిల్లా కేంద్రమైన సిరిసిల్లలో ఎక్కువగా బీడీ,(చే)నేత కార్మికులతో పాటు వివిధ చిరు వృత్తులపై ఆధార పడినవారు అత్యధికంగా ఉంటారు. గతంలో కరెంట్ బిల్లులు కొంత భారంగా మారాయని ప్రభుత్వం పేదలకు జీరో బిల్లు ద్వారా ఉచిత విద్యుత్ అందించడం తమకు ఎంతో సహాయంగా ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం అవుతోంది. మార్చ్ఒకటి 2024 నుండి డిసెంబర్ 2024 వరకు 9 లక్షల 44వేల 834 మంది లబ్ధిదారులైన నిరుపేదలు ప్రయోజనం పొందుతున్నారు. జిల్లాలో ప్రభుత్వం ఇప్పటివరకు 36 కోట్ల 36 లక్షలు నిధులను గృహజ్యోతి పథకం కోసం ఖర్చు చేసింది. పేదల ఇండ్లలో గృహజ్యోతి పథకం వెలుగులు నింపుతోంది.


గాజుల లచ్చయ్య దంపతులు. తారకరమ నగర్, సిరిసిల్ల.


CESS LTD.
SIRCILLA
Gruha Jyothi '0' Bill
Dt: 11/01/2025 Time: 09:57
Bill No: 967 MRID: 8712699532
ERO: SIRICILLA(3721)
Sec: SIRCILLA TOWN-1(044)
SC No. 11111-07209
USC No. 20009928
Name: V.PUNDARIKAM
Address: 9-8-3 TARAKA NAGAR TARAKA NAGAR

| | |
|---|---|
| Cat: 1A Domestic | Ph: 1 |
| Contracted Load: | 1.00 KW |
| Meter No: | MF: 1 |
| STR Code: | 11 |
| Pole No: | 0 |

| | Date | Status | Reading |
|---|---|---|---|
| Present KWH | 11-01-25 | 01 | 10410 |
| Previous KWH | 11-11-24 | 05 | 10355 |
| KWH Units: | 55 | | Days: 61 |
| Average Month Units: | | | 27.5 |
| Recorded MD: | | | 0.0 KW |

| | |
|---|---|
| Energy Charges: | 107.25 |
| Fixed Charges: | 10.00 |
| Customer Charges: | 40.00 |
| Electricity Duty: | 3.30 |
| Interest on ED: | 0.00 |
| Surcharge: | 0.00 |
| ACD Surcharge: | 0.00 |
| FSA/FCA Charges: | 0.00 |
| Adjustment: | -113.14 |
| Loss/Gain: | -0.41 |
| Bill Amount : | 47.00 |
| Gruha Jyothi Subsidy: | -105.0 |
| Net Bill Amount : | -58.00 |
| Arrears: | |
| Arrears as on 31-03-2024: | 0.00 |
| Arrears after 01-04-2024: | 0.00 |
| Total Due: | -58.00 |
| MATS Amount : | 0.00 |
| Last Paid Date: | 10-12-2024 |
| Last Paid Amount: | 189.76 |

Grievance Redressal
CALL 1912
(or)
TOLL FREE: 18004250104

జీరో బిల్లు.

## సెంట్ జాన్స్ స్కూల్ విజ్ఞాన్ మేళ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 31 ( తెలంగాణ పత్రిక ) సెయింట్ జాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ సురం రామ్ రెడ్డి ,వైస్ ప్రిన్సిపాల్ మమత ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సైన్స్ ఫెయిర్ లో వివిధ స్టాల్ లను సందర్శించి విద్యార్థులను అభినందించారు కార్యక్రమంలో పాల్గొన్న రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు,రఫీక్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ఆకారపు అరుణ్ ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ( సైన్స్ ఫెయిర్ ) విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు గతంలో 500ప్రాజెక్టు లు ఉంటే ఈసారి 650 ప్రాజెక్టులు ఉన్నాయి. ఇందుకు అధ్యాపక బృందం విద్యార్థులకు సహకరించాలి.. 650 ప్రాజెక్టు లు చేసిన విద్యార్థులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు సైన్స్ ఫెయిర్ ల ద్వారా విద్యార్థుల్లో చైతన్యాన్ని ,ప్రతిభను ,విజ్ఞానాన్ని మరింత పెంచాలన్నారు పిల్లల్లో ఉన్న నైపుణ్యాలు మరింత మెరుగుపర్చుకోవాలి. విద్యార్థులు జనరల్ నాలెడ్జ్ సాంకేతిక అంశాలు తెలిసే విధంగా ఉపాధ్యాయులు నేర్పించాలి. మీ జ్ఞాన సంపద ను పిల్లలకు పంచాలి..పిల్లలకు ప్రతిదీ సమాచారం ఉండేలా ప్రయత్నం చేయాలి.. క్రమశిక్షణ లేకపోతే భవిష్యత్ ఉండదు..పెద్దలను గౌరవించాలి.. ఉపాధ్యాయులు గౌరవాన్ని



పెంచే విదంగా వ్యవహరించాలి.. పిల్లలను చైతన్యం తెచ్చే విధంగా ఉపాధ్యాయులు వ్యవహరించాలి విద్యార్థులు తెలంగాణ భవిష్యత్ ఆస్తిగా తయారు చేసే బాధ్యత అధ్యాపక వర్గంది పరమేశ్వర్ రెడ్డిఅన్నారు ఈ కార్యక్రమం లో సూరం రాంరెడ్డి (ప్రిన్సిపాల్), సూరం మమత,(వైస్ ప్రిన్సిపాల్)మార్తా ఉపేందర్ రెడ్డి, బుక్కా సురేష్, సత్తన్న, జిల్లు, రాఘవేందర్ ,సందీప్, భాస్కర్, సతీష్ గౌడ్,అశోక్, జంగయ్య,షాగా శ్రీధర్, సాయి యాదవ్,కాశమల్ల శంకర్, చింటూ, సలీం,పాల్గొన్నరు

## మండల స్థాయిలో నిర్వహించిన భౌతిక రసాయనిక సైన్స్ టాలెంట్ టెస్ట్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు

వెల్దుర్తి మండలం జనవరి31 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఈరోజు మండల స్థాయిలో నిర్వహించిన భౌతిక రసాయనిక, సైన్స్ టాలెంట్ టెస్ట్ నందు విజయ దుందుభి మోగించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి విద్యార్థులు. సైన్స్ టెస్ట్ లు విద్యార్థుల విద్యా పనితీరును మెరుగుపరచడానికి, వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, వారిలో తార్కికం అభివృద్ధి చేయడానికి సహాయపడతాయి, మూఢనమ్మకాలను పారద్రోలేందుకు సైన్స్ పై అవగానే ముఖ్యమని మండల విద్యాధికారి ఏ.యాదగిరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య పాల్గొన్నారు. మండల సాయి భౌతిక రసాయన టాలెంట్ టెస్టులో మొదటి బహుమతి జె. శ్రీచరణ్ గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి, రెండవ బహుమతి హెచ్.చంద్రవర్ధన్ గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల వెల్దుర్తి, మూడవ బహుమతి వి. కార్తీక్, జిల్లా పరిషత్ ఉ



న్నత పాఠశాల కుక్కునూరు, విద్యార్థులు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి పాఠశాల ఉపాధ్యాయులు వి. వెంకటస్వామి, సిహెచ్. చార్లెస్, అక్బర్, సోనీ, పోచయ్య, కే.పద్మారావు, ఎల్. చందర్ పాల్గొనడం జరిగింది.

## శ్రీ సోమప్ప సోమేశ్వర స్వామి దేవాలయంలో లడ్డు వేలంపాట



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-జనవరి 31:శ్రీ సోమప్ప సోమేశ్వర స్వామి దేవాలయంలో ఈరోజు జరిగినటువంటి వేలం పాటలు లడ్డు పాట గడ్డం శ్రీనివాస్ రెడ్డి కి 85 వేల రూపాయలు కొబ్బరికాయలు సిహెచ్ ఉపేందర్ 1, 05000 వేలం పాటలో వీరు దక్కించుకున్నారు పర్యవేక్షణ అధికారిగా పర్యవేక్షణ అధికారిగా ఎన్.శంబి రెడ్డి ఈవో దేవాలయం మేనేజర్ మృత్యుంజయ శాస్త్రి ఆలయ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ చిన్న వెంకటరెడ్డి సోమవారం ముఖ్య నాయకులు ఎస్కే రహీం గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్ అజయ్ మండల ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి కృష్ణారావు వెంకయ్య సైదులు గోవర్ధన్ రవి సోందు భుజంగరావు అజిత్ కరుణాకర్ మన్నయ్య శ్రీను రంగప్ప శ్రీనివాసు వెంకన్న విజయ్ సత్తార్ లక్ష్మణ్ యశ్వంత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా చెరువు నాలా,,, దర్జా కబ్జా

### నిర్మాణ, ప్లాస్టిక్ వ్యర్ధాలతో నాలా సగానికి పైగా పూడ్చి వేత

### జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి చర్యలు చేపట్టాలని కల్వర్టుపైనే ఆందోళనకు దిగిన స్థానిక కుటుంబాలు.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 31.( తెలంగాణ పత్రిక) :కాప్రా చెరువు నాలా రోజు రోజుకి కబ్జాలతో కూచించుకు పోతుందని, మురుగు నీటి ప్రవాహం తగ్గడంతో కంపు వాసనతో నాలా పరిసర కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని జిహెచ్ఎంసి, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టాలని చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు, నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం శ్రీ చక్రిపురం సాకేత్ ప్రధాన రహదారిలో మారుతి కాలనీ బ్రిడ్జి కల్వర్టు వద్ద భవన నిర్మాణ, ప్లాస్టిక్ వ్యర్ధాలతో నాలా 30 ఫీట్ల మేర కబ్జాకు గురైన పట్టించుకునే వారే కరువయ్యారని స్థానిక కుటుంబాలు, సంక్షేమ సంఘం ప్రతినిధులు, మహిళలు ఆందోళనకు దిగారు.కాప్రా చెరువు నుంచి నాగారం చెరువు వరకు ప్రవహించే నాలా దారి పొడవున కబ్జాలకు గురవుతున్న చర్యలు చేపట్టకపోవడం సహించరాని విషయమని కుటుంబాలు బ్రిడ్జిపై నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ , కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, కాప్రా మండల తహసిల్దార్ సుచరిత, ఇరిగేషన్ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి కబ్జాకు గురవుతున్న కాప్రా చెరువు నాలాను పరిరక్షించి బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టాలని చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, నాయకులు నేమూరి మహేష్ గౌడ్, కశువజల విద్యాసాగర్, సోనియా గాంధీ నగర్ మారుతి కాలనీ, గాంధీ నగర్ సంక్షేమ సంఘాల అధ్యక్షులు కనకయ్య, శ్రీనివాస్ నాయక్, పలుగుల రమణ, లంక దాసరి సుధాకర్ తదితరులు విజ్ఞప్తి చేశారు.

## హై స్కూల్ కమర్షియల్ సెటర్లను రీ టెండర్ వేయాలి

## గ్రామ యువకుల ఆధ్వర్యంలో రోడ్డుపై ధర్నా



తెలంగాణ పత్రిక ప్రతినిధి 31 మహబూబ్నగర్ జిల్లా. మహమ్మదాబాద్ మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ సెట్టర్ల టెండర్లను రద్దుచేసి రేటెండర్ వేయాలని గ్రామస్తులు రోడ్డుపై ధర్నా చేశారు.మహమ్మ దాబాద్ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ గల 28 సెటర్లు రీ టెం డర్ గురించి గత ఆరు నెలలుగా గ్రామ కమిటీ అన్ని విధాలుగా ముందుకు వెళ్లి అన్ని సూచనలు గ్రామ పెద్దలు సూచనలు తీసుకొని ఒక కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ లోని సభ్యులు గతంలో 20 సంవత్సరాలుగా ఉన్నటువంటివారు ఇప్పుడు పాల్గొనడానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది.కానీ అదే కమిటీ సభ్యులు ఇప్పుడున్నటువంటి సెట్టర్లని పాత వాళ్లకే ఇవ్వడం వారి అజమాయిసీ వ్యక్తపరుస్తున్నారు. మీరు వ్యాపారం చేసుకోండి ఎవరేం చేస్తారు చూసుకుం దాం అనే ఉసిగొలిపే మాటలతో గ్రామంలో ఉన్నటువంటి ప్రశాం తంగా ఉండే ప్రజల అల్లర్లు చేసి కొట్టుకునే విధంగా తీసుకురావడానికి కారణమైనటువంటి వారి మీద చర్యలు తీసుకొని అర్హులకు మాత్రమే టెండర్లను మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# తెలంగాణ ఉద్యమ కెరటం ప్రజాయుద్ధనౌక గద్దర్


**- డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**
**- డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరివేణు**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 31, (తెలంగాణ పత్రిక):గద్దర్ మూడు అక్షరాల పదమే కాదు భూమి, భుక్తి, విముక్తి పోరాటాలను ముందుండి నడిపిన ధీరత్వం. అసమానతలను రూపుమాపేందుకు తన గొంతుతో ప్రజలను చైతన్యం చేసిన జంగ్ సైరన్ అని శుక్రవారం గజ్వేల్ లో గద్దర్ 77 వ జయంతోత్సం సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు కొనియాడారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి, బ్యాగరి వేణులు మాట్లాడుతూ తన కలం, గళంతో గద్దర్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదారని, సమాజంలో అసమానాతలు, వివక్షలకు వ్యతిరేకంగా ఎలుగెత్తిన ప్రజలగొంతుకని స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో యావత్తు జాతిని తన కళలతో ఏకంచేసి ఉద్యమంవైపు నడిపిన దీశాలి గద్దర్, పీడిత కులాల శ్రమను తన పాటలతో అప్పటికప్పుడు అల్లి వారి జీవితాలలో పాటను బాగం చేసిన యోదుడు గద్దరన్నారు. ఉస్మానియాలో ఉద్యమ పాటలను నేర్చుకొని ప్రతిపల్లెను తట్టి ఎల్లలు దాటి ప్రపంచవేధికలపైన పాటైనిలిచిండు గద్దర్. అటువంటి మహానాయకున్ని కులానికో, మతానికో పరిమితం చేయకుండా యావత్తు శ్రమ జీవిల నాయకుడిగా బావించాల్సిన అవసరముందన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ ను పార్లమెంట్ లో అమీత్షా అవమానిస్తే, గద్దర్ ను బండి సంజయ్ అవమానించాడని, వీళ్ళపై వైఖరిని ఎండగట్టాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ మండల అద్యక్షులు దార ఊశి చంద్రం, కనకప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో పనులు కావాలంటే చేతివాటం

**- సంబంధం లేనిదాంట్లో తల దూర్చిన ప్రభుత్వ అధికారిఆర్ఐ సంతోష్**



ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, జనవరి 31ఆర్ అండ్ బి అధికారులు చేయవలసిన పనిలో తలదుర్చి దళిత రైతును భయభ్రాంతులకు గురిచేసిన ఆర్ఐ సంతోష్తమకు న్యాయం చేయాలని దళిత రైతు కుటుంబం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు దుమలగ్రామానికి చెందినరామిండ్ల కుమార్ కుటుంబ సభ్యులు ఆర్ ఐ సంతోష్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు మాట్లాడుతూ ఆ రోడ్డుకు తమకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. రోడ్డు వేసే క్రమంలో ఎల్లారెడ్డిపేట ఆర్ఐ సంతోష్ అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడే అవసరము కూడా లేదని అది ఆర్ అండ్ బి అధికారులు చూసుకుంటారని జిల్లా ఉన్నతాధికారులు బాధిత దళిత రైతు కుటుంబానికి తెలియజేశారు.

# ఎఫ్ఐపిఎస్జే ఆధ్వర్యంలో ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్





మల్లాపూర్ జనవరి 31 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలోని మండల రిసోర్స్ సెంటర్ నందు %ఖీూఃూ% ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో మండలంలోని 10 పాఠశాల నుండి 28 విద్యార్థులు పాల్గొనడం జరిగిందని ఎఫ్ఎస్టి మండల అధ్యక్షులు బందరు కంటి శ్రీనివాస్ తెలిపారు. ఈ విద్యార్థుల నుండి జిల్లా స్థాయి పోటీలకు ఎన్నికైన విద్యార్థులు జడ్పిహెచ్ఎస్ వీవీరావుపేట చెందిన %చీ%. మణికంత , జడ్పిహెచ్ఎస్ రాఘవపేటకు చెందిన విద్యార్థి పి. సంతోష్. మరియు మోడల్ స్కూల్ కి చెందిన విద్యార్థిని %ఎ%. కీర్తన ఎన్నికయ్యారుఈ కార్యక్రమంలో ఎంఈఓ దామోదర్ రెడ్డి పాల్గొని విజేతలను ప్రకటిస్తూ బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ఖీూఃూ% మండల ప్రధాన కార్యదర్శి లింగన్న కోశాధికారి రమేష్, గైడ్ టీచర్లు అంజయ్య, రమణారావు, సత్య ప్రకాష్ ప్రేమల, జలపతి రెడ్డి ,రాజయ్య పాల్గొన్నారు

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి




రాయికోడ్ తెలంగాణ పత్రిక జనవరి 31చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీడీవో షరీఫ్ సూచించారుచట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎమ్మార్వో శ్రీనివాస్ సూచించారు. పిప్పడపల్లి గ్రామంలో శు క్రవారం జరిగిన సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో వారు మాట్లాడారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతోపాటు సమస్యలపై స్పందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకోవాలని, సక్రమంగా అందేలా చూడాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో సమ స్యలు ఏమైనా ఉన్నాయా, కుల దూషణలు జరుగుతున్నాయా, పీసా చట్టం అమలు జరుగుతుందా లేదా ఎంతమందికి చట్టంపై అవగాహన ఉంది అనే అంశాలను అధికారులు తెలుసుకున్నారు యాప్, అభయ హస్తం పై అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్నవారికి యాప్ ఎంతగానో ఉప యోగపడుతుందన్నారు. ఫోన్లో దిశ యాప్ ఉంటే మహిళలకు బాలికలకు పోలీసులు పక్కనే ఉన్నట్లు అని ఎమ్మార్వో తెలిపారు. ఎస్వోఎస్ నొక్కితే నిమిషాల్లో పోలీసుల నుంచి సహాయం అందుతుందన్నారు ఆపద సమ యంలో ఉన్నవారు 100 112కు ఫోన్ చేస్తే వెంటనే పోలీసుల సహాయం పొందగలరని సూచించారు మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు యువకులు నాయకులు కార్యక్రమంలో ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది సుధాకర్ గ్రామస్థులు పాల్గొన్నారు

# ఎన్టిసిఎ ప్రోటోకాల్ ప్రకారం చిరుతపులికి పోస్టుమార్టం అనంతరం దహన సంస్కారాలు- జిల్లా డిఎఫ్ఓ జోజి



నార్సింగి జనవరి 31 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలం వల్లూరు అటవీ ప్రాంతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిరుతపులికి ఎన్టిసిఎ ప్రోటోకాల్ ప్రకారం పోస్టుమార్టం నిర్వహించి దహన కార్యక్రమాన్ని శుక్రవారం రోజున మెదక్ జిల్లా డీఎఫ్ఓ జోజీ,రామాయంపేట రేంజ్ ఆఫీసర్ విద్యాసాగర్,నార్సింగ్ ఎస్ఐ అహ్మద్ మోహినుద్దీన్ సమక్షంలో వెటర్నరీ వైద్య బృందం పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన గురువారం అందాజా రాత్రి 7:30 గంటల ప్రాంతంలో రోడ్డు దాటడానికి ప్రయత్నిస్తున్న చిరుత పులిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వెనుక భాగం పూర్తిగా గాయాలపాలైందని అదే సమయంలో మరో వాహనం ఢీకొట్టడంతో చిరుత పులి అక్కడికక్కడే మృతి చెందిందని అన్నారు. పోస్టుమార్టం చేయించి తర్వాత దహన కార్యక్రమం చేశామని తెలిపారు. అనంతరం అటవీ ప్రాంతంలో అండర్ పాసులు నిర్మించాలని జాతీయ రహదారి అధికారులకు ఉత్తరాలు రాస్తున్నట్లు డీఎఫ్ఓ జోజి అన్నారు.

# సమస్యలను వెలికి తీయాడంలో పత్రికల పాత్ర కీలకం

**- పోరు తెలంగాణ తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.**



భీమారం జనవరి 31(తెలంగాణ పత్రిక ): పోరు తెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర (2025) క్యాలెండర్ ను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర కీలకమని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తాయని. అన్నారు. పత్రికలు ప్రజల పక్షాన ఉంటూ ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకై సక్రమంగా పనిచేయాలని అన్నారు. పత్రికలు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల సమస్యలను ఎలుగెత్తి చూపాలని అన్నారు. పత్రికలు ప్రజల పక్షాన సమస్యలపై పోరాటాలని అన్నారు. నిజాలను నిర్భయంగా రాసి, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని ఈ సందర్భంగా అన్నారు.

# డిసిసి బ్యాంక్ కరపత్రాన్ని ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ రావు



నర్సంపేట జనవరి 31 తెలంగాణ పత్రిక నూతన డిపాజిట్ పథకం సహకార మిత్ర -2 కరపత్రం ని ప్రారంభించిన పిఎసిఎస్ నల్లబెల్లి అధ్యక్షులు డిసిసి బ్యాంక్ డైరెక్టర్ చెట్టుపల్లి మురళిదర్ రావ్ ఈ కార్యక్రమం లో మురళిదర్ మాట్లాడుతూ సహకార బ్యాంకు అంటే ప్రత్యేకించి రైతులకు సంబంధించిన బ్యాంకు కావున రైతులు చేసే పొదుపులకు అత్యధిక వడ్డీ వచ్చే విధంగా, తెలంగాణ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావ్ ప్రత్యేకంగా ఈ సహకార మిత్ర -2 పథకాన్ని ప్రవేశ పెట్టారు అని వడ్డీ 8.50% అని ఇది అన్ని ప్రైవేట్ మరియు ప్రభుత్వ బ్యాంకులు అందిస్తున్న వడ్డీ కన్నా అత్యధికం అని ఈ పథకం లో ఒక లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తే ప్రతి నెల 704/- వడ్డీ పొందవచ్చు అని లేదా 555 రోజులు డిపాజిట్ చేస్తే 12960/- పొందవచ్చు అని తెలియజేశారు అదే విధంగా బ్యాంకు లో లాకర్ సౌకర్యం గోల్డ్ లోన్ సదుపాయం ఉందని 1గ్రామ్ కి 5500/-ఇస్తున్నారు అని నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి అని తెలియజేసారు ఈ కార్యక్రమం లో మేనేజర్ యాకుబ్ పాషా సొసైటీ సెక్రటరీ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన






తెలంగాణ పత్రిక ప్రతినిధి రోడ్డు భద్రతా మాసంలో భాగంగా, మునిపల్లి మండలం బుదేరా లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ మరియు పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్ (టీఎస్డబ్ల్యూఆర్ఇఐఎస్ ) కళాశాలలో భద్రతా అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రమాద కారణాలు ముఖ్యమైన రోడ్డు భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియమాలను పాటించడం యొక్క ప్రాముఖ్యత మరియు రోడ్డు భద్రతా హ్యాకథాన్లో నమోదు రిజిస్టర్ చేసుకోవడం గురించి జహీరాబాద్ మోటార్ వెకిల్ ఇన్స్పెక్టర్ సంగం నరేష్ గారు డెక్కన్ టోల్ ప్లాజా సేఫ్టీ మేనేజర్ నాగరాజు విద్యార్థులకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవి గారు వారి సిబ్బంది మరియు డెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు

# చరణ్ ఆచూకి చెప్పిన వారికి రూ.10 వేలు

**- పారితోషికం ప్రకటించిన ఎస్సై గిరిధర్ రెడ్డి.**



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 31: విద్యార్థి చరణ్ ఆచూకీ చెప్పిన వారికి గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి రూ.10 వేలు పారితోషికం ప్రకటించారు. ఈ మేరకు ఎస్సై వివరాలు తెలుపుతూ..మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం పాత తండా కు చెందిన ఇస్లావత్ నర్సింహ కుమారుడు ఇస్లావత్ చరణ్(13) గూడూరు మండలం సీత నగరం సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో చదువుతున్నాడు. సంక్రాంతి సెలవుల అనంతరం ఈనెల 23న,బాలుడిని మధ్యాహ్నం హాస్టల్ ముందు దింపి, లోపలికి వెళ్ళమని చెప్పి కూతురును గూడూరుకు తీసుకువెళ్లి,ఇంటికి పోయాడు. ఈనెల 30న,అదే గ్రామానికి చెందిన ఇస్లావత్ వికాస్ అనే అబ్బాయి వార్డెన్ ఫోన్ నుంచి ఫోన్ చేసి చరణ్ ను ఎప్పుడు పంపిస్తావని అడిగాడు. 23వ,తేదీనే పంపించాను కదా అనడంతో ఇక్కడ లేదని చెప్పాడు. చరణ్ కోసం వెతకగా ఆచూకీ లభించలేదు. దీంతో గూడూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఆచూకీ తెలిసినవారు గూడూరు పోలీస్ స్టేషన్ 8712656963 నెం.కు ఫోన్ చేసి పారితోషికం రూ.10,000 తీసుకువెళ్లాలని ఎస్ఐ తెలిపారు.

# నూతన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీఎస్ ఎస్ సిసీడీసీ మాజీ చేర్మెన్ వై నరోత్తం



మొగుడంపల్లి మండలం ఇప్పేపల్లి గ్రామంలో ఈ రోజు జరిగిన నూతన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీ ఎస్ ఎస్ సి సీ డీ సీ మాజీ చేర్మెన్ వై నరోత్తం పాల్గొన్నారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ జీసస్ చూపిన సన్మార్గంలో అందరూ నడుచుకోవాలని చర్చిలు ప్రశాంతతకు నిలయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిషప్ డా యం.ఏ డానియల్ ఆశా డానియల్ విలియం ఆర్ కుమార్ రెవరే దాయానంద్ స్టీవెన్ సుకుమార్ సి ప్రకాష్ పాస్టర్ డి అరుణ్ కుమార్ మాజీ సర్పంచ్ సురేష్ అంజన్న జి.నర్శింలు స్వామిదాస్ నర్శింలు దిలీప్ మాల్ శెట్టి రామ్ శెట్టి సంఘ పెద్దలు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీ నరసింహ స్వామి వారికి నిత్య కళ్యాణం





తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 31 లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు శుక్రవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం మరియు గరుడ సేవ దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.

## సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం.. ఎంపీడీవో హరిప్రసాద్.



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 31: గ్రామాలలో సమస్యలను వేగంగా గుర్తించి పరిష్కారానికి సమిష్టిగా కృషి చేద్దామని ఎంపీడీవో హరిప్రసాద్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.కొత్తగా ఏర్పడిన ఇనుగుర్తి మండల పరిషత్ లో వివిధ గ్రామాల సమస్యలపై ఎంపీడీవో హరిప్రసాద్ శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో తొలి రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల సెక్రటరీ లను గ్రామాల్లోని పారిశుద్ధ్యం,నీటి వసతి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు లక్ష్మీకాంత్, బొమ్మెర వాణి,కదిర రాజేష్ గౌడ్,ముఖేష్ అశోక్, నరేష్ నాయక్,జాఫర్,అనిల్ కుమార్,పాల్గొన్నారు.

## డ్రంకన్& డ్రైవ్ కేసులో ఐదుగురికి జైలు శిక్ష..



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 31 మద్యం తాగి వాహనాలు నడిపిన ఐదుగురికి జైలు శిక్ష పడినట్లు ట్రాఫిక్? ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. డ్రంకన్ &డ్రైవ్ తనిఖీల్లో దొరికిన 15 మందిని కోర్టులో హాజరుపర్చగా ఒకరికి మూడు రోజులు, నలుగురికి రెండు రోజుల చొప్పున జడ్జి జైలు శిక్ష విధించారని చెప్పారు. మరో 10 మందికి రూ.12,500 జరిమానా వేశారని తెలిపారు.

## ఆన్ వీల్స్ వ్యవస్థాపకుడు రంజిత్ కుమార్



పెబ్బేరు వనపర్తి జిల్లా, జనవరి 31( తెలంగాణ పత్రిక)తెలంగాణాలోని రంజిత్ కుమార్ వరంగల్‌కు చెందిన సైక్లిస్ట్. 2020లో వారి తండ్రి మరణించిన తర్వాత ప్రపంచాన్ని పర్యటించాలనే వారి నాన్న కలను గౌరవించే మార్గంగా ప్రారంభించినది వారి జీవిత లక్ష్యం. రెండు చక్రాలపై ప్రపంచాన్ని చుట్టి వచ్చే మిషన్‌ను ప్రారంభించారు రంజిత్ ఆన్ వీల్స్ వ్యవస్థాపకుడు అప్పటి నుండి, భారతదేశం మరియు 13 దేశాలలో 41,400 కిలోమీటర్లకు పైగా సైకిల్ తొక్కారు , ప్రతి రైడ్‌లో మానవ సంబంధాల గురించి, జీవితంలోని సాధారణ ఆనందాల గురించి తెలుసుకున్నారు. ప్రపంచ టూ వీలర్ రైడర్ రంజిత్ ఆన్ వీల్స్ ఇంస్టాగ్రామ్, యూట్యూబర్ మన పెబ్బేర్ లో తొండ సురేందర్ ఇంటి గృహప్రవేశం నీకి రావడం జరిగింది.అదే భాగంగా శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మ వారి ఉత్సవాలలో పాల్గొన్న రంజిత్ ఆన్ వీల్స్ శ్రీ సరస్వతి విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు సన్మానించడం జరిగింది.

## మాతంగి లచ్చయ్య జ్ఞాపకార్థం డప్పుల పంపిణీ

మునగాల – ప్రతినిధి, జనవరి31 (తెలంగాణ పత్రిక) మండలపరిధిలోని కలకోవ గ్రామంలో మాతంగి లచ్చయ్య జ్ఞాపకార్థ వారి కూతురు పాతకోట్ల సరిత లచ్చయ్య, వారి కుమారుడు మాతంగి ఏసుబాబు చేతుల మీదగా ఎమ్మార్పీఎస్ కలకోవ గ్రామశాఖ వారికి శనివారం 10 డప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాతంగి ఏసుబాబు మాట్లాడుతూ మానాన్న కి జ్ఞాపకార్థంగా ఈ కలకోవ గ్రామంలో డప్పుకులు ఇవ్వడం చాలా సంతోషంగాఉందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందం గాముందుకొచ్చి ఎమ్మార్పీఎస్ సంఘానికి సాయ సహకారాలు అందించాలనివారు కోరారు. మునుముందు మంచి కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటానని ఈ సందర్భంగావారు తెలిపారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పుకులు వేల గొంతులు భారీ బహిరంగ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహణలో భాగంగా ఈడప్పులు అందజేయడం, మాకుటుంబం తరఫున ఎమ్మార్పీఎస్ కు జాతి పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈసందర్భంగా మాతంగిఏసు బాబు, కు వారి కుటుంబసభ్యులకు కలకోవ ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండలఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, డప్పుకు మాస్టర్ లంజపల్లి కోటయ్య, మునగలేటి వెంకన్న, చిర్రా గౌతం, పాతకోట్ల వికాస్, ఉప్పరి వంశీ, మునగలేటి మహేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి: బెల్లి నాగరాజు యాదవ్



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ.తెలంగాణ పత్రిక జనవరి 31.తెలంగాణ రాష్ట్రంలో జరిగే అతి పెద్ద జాతరలలో సమ్మక్క సారలమ్మ జాతరల తర్వాత స్థానం రెండవ అతిపెద్ద జాతరైన దురాజ్పల్లి లింగమంతుల (పెద్దగట్టు జాతర) జాతర. ఈ జాతర రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమితో మొదలై మూడు రోజుల పాటు జరుగుతుంది. ఈ జాతరకు వివిధ రాష్ట్రాల నుండి దాదాపు కోటి మంది భక్తులు వస్తారు. ఈ జాతరను భారతదేశంలోని యాదవుల కుంభమేళగా పిలుస్తారు. వెయ్యేండ్ల చరిత్ర కలిగిన ఈ జాతర వివరాలను గమనిస్తే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నేటి సూర్యాపేట జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలోగల హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న దురాజ్పల్లి గ్రామం పక్కనే పాలసీర్లయ్య గుట్ట అనబడే గొల్ల గట్టు పైన గత 150,200 సంవత్సరాల నుండి ఈ జాతర జరుగుతుంది. లింగమంతుల స్వామి వివరాల్లోనికి వస్తే ఈ పెద్దగట్టు అనుబడే వంద్రుగొండ ప్రాంతం నాడు దట్టమైన అడవిగా ఉండేది. పరిసర గ్రామాల యాదవులు తమ పశువులు గొర్రెల మేపులకు ఈ కొండపైన,కొండ కింద కాపులకు వచ్చిన సమయంలో అక్కడి క్రూర మృగాలైన పులులు, తోడేళ్లు తమ పశువులు,గొర్రెల జీవాల పైన, తమ పైన దాడి చేసేవి. ఇట్టి ప్రాణభయం ఆపదల నుండి తమను కాపాడు కోవాల్సిందిగా లింగ రూపుడైన ఆ శివుడితో వారు మొర పెట్టుకోగా ఆ శివుడే గుర్రము పైన కిరీటం ధరించి త్రిశూలంతో ప్రత్యక్షమై అక్కడి క్రూరముగాలను వేటాడు తూ రక్షణగా ఉండేవారు. అట్టి క్రూర మృగాలను సంహరిస్తున్న సందర్భంలో శక్తి రూపిని చౌడమ్మ శివునికి సహాయపడినం దున ఇట్టి ఇరువురు ఈ కాపర్లకు రక్షకులు దైవాలు అయినందున శివుడిని లింగమంతుల స్వామి గాను, చౌడమ్మనుశక్తి రూపినిగాను తలచి, ఆ వంద్రు గొండ పైననే రెండు గదులను కట్టించి శివునికి నైవేద్యంతోను, చౌడమ్మకు జంతు బలులతోనూ ఈ జాతరను ప్రారంభించినారు.ఇప్పటికీ పెద్దగట్టు గిరి దుర్గం పైన ఈ గదులు ఉన్నాయి.రాష్ట్ర పండుగగా గుర్తించాలని 1997 నుండి కోరుతున్నాము. సమైక్య రాష్ట్రంలో నిర్లక్ష్యం వహించారు. నూతన తెలంగాణ రాష్ట్రంలో కూడా టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగట్టు జాతరను రాష్ట్ర!పండుగ గుర్తించాలని యాదవ విద్యావంతుల వేదిక నల్గొండ జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్ ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నేడే గ్రామ స్థాయి ముగ్గుల పోటీలు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 31 కానుక మాత దేవాలయ 26వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్థాయి ముగ్గుల పోటీలు నేడు నిర్వహించడం జరుగుతుందని పోటీల ఆర్గనైజర్ వస్కుల జయరాజ్ తెలిపారుబహుమతులు దాతల వివరాలు మొదటి బహుమతి 3,500 మేడి సామ్యూల్ మాజీ ఎంపిటిసి రఘునాథపాలెం మాతంగి జోజి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మఠంపల్లి 2వ బహుమతి 3000 వస్కుల జయరాజ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మఠంపల్లి, బానోతు పాండు నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, మాలోతు రవీందర్ నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి 3వ బహుమతి 2,500 దాత కూరాకుల సైదులు మఠంపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు 4వ బహుమతి దాత పల్లె సుధాకర్ ఎంజీఎఫ్ మండల అధ్యక్షులు చిలక సైదులు టీఎస్జెఏ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు, 5 వ బహుమతి దాత, రిసీ డిజె సౌండ్ సిస్టం ప్రొప్రైటర్ దైద భాస్కర్ 6వ బహుమతి 1000 దాత, రావూరి విజయభాస్కర్ తెలంగాణ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుంది . దాత, శోభన్ బాబు ఫ్యాన్సీ మరియు జనరల్ మర్చంట్ మఠంపల్లి ప్రోపరేటర్ కొత్త నరసింహారావు నాగలక్ష్మి, పోటీలో గెలుపొందిన వారికి గిఫ్టులు ఇవ్వబడును దాత కొత్తపల్లి శౌరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు. ఈ యొక్క పోటీలను కానుక మాత దేవాలయ ఆవరణ ముందు శనివారం సాయంత్రం నాలుగు గంటలకు పోటీలు నిర్వహించబడునని ఆర్గనైజర్ వస్కుల జయరాజ్ తెలిపారు

## వార్తల సేకరణలో తెలంగాణ పత్రిక కు ప్రత్యేక స్థానం వాస్తవాలకు నిలువుటద్దం తెలంగాణ పత్రిక

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్)2025 క్యాలెండర్ ఆవిష్కరణ



తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 31:వాస్తవాలకు నిలువుటద్దం తెలంగాణ పత్రికని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ పత్రిక 2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నిఖార్సైన వార్తలతో బడుగు,బలహీన వర్గాల పక్షాన 18వసంతాలుగా పోరాడుతున్న ఏకైక పత్రిక తెలంగాణ దినపత్రిక అని అన్నారు.పత్రిక ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ప్రజలకు ప్రభుత్వానికి వారది గా పని చేస్తూ సమాజ హితం కోసం పనిచేస్తున్న పత్రిక అని కొనియాడారు.రానున్న రోజుల్లో కూడా అదే తరహాలో పనిచేసి ప్రజా పక్షనా ప్రశ్నించే గొంతుకగానే ఉండాలని ఆకాక్షించారు. సమాజాన్ని మేల్కొలిపే వార్తలను అందిస్తున్న యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక నల్గొండ జిల్లా బ్యూరో మేరుగు భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యలపై సమీక్ష సమావేశం



ఎలిగేడు, జనవరి31, (తెలంగాణ పత్రిక)– ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశం. సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ, మంచినీటి సరఫరా, సమస్యలపై తయారు చేయాలని తాగునీటి సమస్య స్పెషల్ డ్రైవ్ ఫిబ్రవరి 01 తేదీ నుండి ఫిబ్రవరి 10వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్యలను వేసవికాలంలో నీటి సమస్యలు రాకుండా ఉండడానికి చర్యలు తీసుకోవాలని అలాగే అనే గ్రామపంచాయతీలో సీగ్రేషన్ షెడ్యూలలో తయారీ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని గ్రామ కార్యదర్శులను కోరారు. ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ అమలు ఇతర అంశాలపై ఎంపీడీవో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ డి ఈ సతీష్, ఎంపీ ఓ, ఏ ఈ సూర్యతేజ, పంచాయతీ కార్యదర్శులు, కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మనందరి బాధ్యత : కలెక్టర్




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 31 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు లో భాగంగా శుక్రవారం రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నుండి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేట ప్పుడు సీటు బెల్టు విధిగా ధరించాలని, ఇన్సూరెన్స్,డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించడం సెల్ఫోన్ లో మాట్లాడటం నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలకు గురి అవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని ఆయన చెప్పారు.

ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలని దాని ద్వారా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్ కాపాడుతుందని కలెక్టర్ అన్నారు. ఈ ర్యాలీలో రవాణా మరియు పోలీస్ శాఖ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రకాశం స్టేడియం నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ మీదుగా ముర్రేడు వాగు బ్రిడ్జి వద్ద నుండి తిరిగి రైల్వే స్టేషన్ వరకు సాగింది.రవాణా శాఖ అధికారి వెంకటరమణ, సిక్స్త్ బెటాలియన్ సీఐ బ్రహ్మం,మోటార్ వెహికల్ అధికారులు మనోహర్, భీమ్ సింగ్, సంగం వెంకట పుల్లయ్య, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో నీళ్ల సమస్యల పైన వినతిపత్రం



మునగాల – ప్రతినిధి, జనవరి 31, (తెలంగాణ పత్రిక)మునగాల మండలం రేపాల గ్రామంలో గత కొద్ది రోజులుగా నీళ్లు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రహ్మ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ఎర్ర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా ఎస్సీ కాలనీలో నీళ్లు లేక కాలనీ ప్రజలు పిల్లలు, వృద్ధులు, ఇబ్బందులు పడుతున్నారు. వేసవి రాకముందే నీటి సమస్యలు ఇలా ఉంటే మరికొద్ది రోజుల్లో వేసవికాలం రాబోతుంది కాబట్టి సంబంధిత అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి వెంటనే నీటి సమస్యలు రాకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సంపంగు జానయ్య,సిపిఎం పార్టీ మునగాల మండల కమిటీ సభ్యులు తుమ్మ సతీష్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గంట వెంకటేశ్వర్లు, పార్టీ సభ్యుడు పొనుగోటి నాగరాజు, డివైఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు పొనుగోటి సాయి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి రుణాలు పారదర్శకంగా వసూలు చేయాలి:జిల్లా కలెక్టర్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31.స్త్రీ నిధి ఋణాలు పారదర్శకంగా పాస్ మిషన్స్ ద్వారా తిరిగి వసూళ్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పాస్ మిషన్స్‌లను స్లం ( ఏరియా లెవెల్ ఫెడరేషన్) సమైఖ్య ప్రతినిధులకు కలెక్టర్ అందజేశారు. రాష్ట్రం లోని మొదటి సారిగా స్లం సమైఖ్య ప్రతినిధులకు అందజేయడం జరుగుచున్నదని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్త్రీ నిధికి సంబంధించిన ఋణాలు సులభంగా, పారదర్శకంగా, బ్యాంకులకు వెళ్ళనవసరం లేకుండా పాస్ యంత్రాల ద్వారా చెల్లించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాస్ మేషిన్స్ ద్వారా ఋణాలు వంద శాతం సకాలంలో చెల్లించాలని సమైఖ్య ప్రతినీధులకు సూచించడం జరిగిందని తెలిపారు. మెప్మా పథక సంచాలకులు శ్రీధర్ రెడ్డి, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ కిరణ్ కుమార్, సమైఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాయికల్లో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం...



జగిత్యాల జనవరి 31(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ పట్టణంలోని వాసవి మాత ఆలయంలో శుక్రవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమ పూజ కార్యక్రమాలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంప ఆనందం కార్యదర్శి పిప్పర్ గంగాధర్ మహిళా అధ్యక్షురాలు జిల్లా లావణ్య ప్రధాన కార్యదర్శి సిద్ధంశెట్టి సప్న కోశాధికారి అయిత మాధవి తోపాటు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

చెన్నూర్/జనవరి 31(తెలంగాణ పత్రిక): మందమరి మండలం లో తెలంగాణ పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను పట్టణ బీసీ సంఘం అధ్యక్షులు సకినాల శంకర్ గారి చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పత్రికలు సమాజాభివృద్ధికి కృషి చేస్తున్నాయి అన్నారు ముఖ్యంగా తెలంగాణ పత్రిక ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు వరుసలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తుందన్నారు పత్రిక మరింత అభివృద్ధి చెంది సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభిమానాలను చూరుగొనాలని ఆయన ఆకాంక్షించారు. సమాజంలో జరుగుతున్న సంఘటనలను ప్రజల్లోకి వాస్తవాలను తెలియజేస్తూ కీలక పాత్ర పోషిస్తున్నటువంటి పాత్రికేయులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక ఆర్సి రవి, సత్తన్న, రాజు, మల్లేష్, గని, రమేష్, శేఖర్, రమేష్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన సింగరేణి కార్మికునికి ఘన సన్మానం




చెన్నూర్/ జనవరి 31 (తెలంగాణ పత్రిక):మందమర్రి ఏరియాలోని ఆర్కే ఓసీపిలో ఫిట్టర్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన పిల్లి పరంధామయ్య దంపతులను ఐఎన్టీయూసి నాయకులు ఘనంగా సన్మానించారు. ఆర్కే ఓసిపి లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పదవి విరమణ పొందిన కార్మిక దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి చెప్యాల రమేష్ మాట్లాడుతూ పదవి విరమణ పొందిన కార్మికులు అంకితభావంతో పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. వారి శేష జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు, ఐఎన్టీయూసి నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కెసిఆర్ తో జడ్గొండ మారుతి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక జనవరి 31 బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు వ్యక్తిగత ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ సమావేశంలో మండలంలోని మల్గి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మండల బీఆర్ఎస్ యువ నాయకుడు జడ్గొండ మారుతి నేరుగా కలిశారు మండల పార్టీ అధ్యక్షుడు ఎం.రవీందర్ పిలుపు మేరకు స్థానిక ఎమ్మెల్యే కే.మాణిక్ రావు డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ ల ఆధ్వర్యంలో పార్టీ అధినేతను కలిసి ఆశీర్వచనాలు పొందారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 31. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, మచ్చర్ల గ్రామం రేగడి తండ.తెలంగాణ ఉద్యమకారులు, బి ఆర్ ఎస్. రాష్ట్ర సీనియర్ నాయకులు బానోత్ రవికుమార్, తండ్రి బిచ్యా నాయక్ గారు (86) అనారోగ్యంతో మృతిచెందగా, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి రవి కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన, తక్కెళ్ళపల్లి రవీందర్ రావు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్. రాష్ట్ర నాయకులు భరత్ కుమార్ రెడ్డి, మంగళంపల్లి కన్నా , సంపత్ రావు, మడత వెంకన్న, దేవేంద్ర చారి, ఎడ్ల రమేష్, స్టాలిన్ ,శంకర్ నాయక్, రవి సింగ్ రాథోడ్, అరవింద్ నాయక్, పాపయ్య, హన్మ నాయక్, శ్రీధర్ నాయక్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల లో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం.

కోరుట్ల తెలంగాణ పత్రిక, జనవరి 31. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, సంఘ అధ్యక్షుడు మోటూరి రాజు అధ్యక్షతన అర్చకులు పాలెపు శర్మ వైదిక నిర్వహణలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రంగురంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ముందుగా పుణ్యాహవాచనం గణపతి పూజ, హెూమం, అనంతరం అమ్మ వారి ఉత్సవ విగ్రహానికి ఫల పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజ, వాసవి మాత పారాయణం చేశారు. ఈ సందర్భంగా వాసవి సీనియర్ సిటిజన్ క్లబ్, వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పడిగేల శ్రీనివాస్ అమ్మవారికి ఒడి బియ్యం, పట్టు వస్త్రాలను భక్తి మేళాలతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. కొత్తపెల్లి భాస్కర్, డా. సంపత్ కుమార్ ఉత్సవానికి అన్నదాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు, ముక్క రాము, సంఘ కార్యదర్శి బుడికె శ్రీకాంత్, కోశాధికారి నీలి సంతోష్, వాసవి క్లబ్ ఎలిమిళ్ల మనోజ్, ఎల్లంకి కృష్ణ, సంఘ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# పదవి విరమణ చేసిన సిబ్బందికి వీడ్కోళ్ళు కార్యాక్రమం



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 31: ఎన్ .సత్యప్రసాద్, ఇన్ స్పెక్టర్ ,ఎన్.ఐ.బి, నిజామాబాద్, పోలీస్ శాఖలు 40 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి పదవి విరమణ పొందినారు. వీరు పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా 1985 వ సంవత్సరంలో భర్తీ అయినారు. హెడ్ కానిస్టేబుల్ గా 1992, ఏ.ఎస్.ఐ గా 2001 సంవత్సరంలో ప్రమోషన్ పొంది, ఎస్.ఐ గా 2011 సంవత్సరంలో ప్రమోషన్ పొందడం జరిగింది . ఇన్ స్పెక్టర్ గా 2023 వ సంవత్సరంలో ప్రమోషన్ పొందడం జరిగింది. వీరికి సేవా పతకం : ఒకటి ప్రశంస పత్రములు ,జి.ఎస్.లు, క్యాష్ రివార్డులు దాదాపు 80 వరకు గలవు. నేడు వీరి " పదవి విరమణ" వీడ్కోలు కార్యాక్రమం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వ హించడం జరిగింది. వీరికి శాలువలతో సత్కరించి" వదవి విరమణ శుభాకాంక్షలు సర్టిఫికేటు (జ్ఞాపికలతో) " ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) జి.బస్వారెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గోప్ప విషయమని, ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని ,మీరు డిపార్టుమెంటలు చేసిన సేవలు ఎంతో ఘననీయమని పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయపడుతామని, మీరు మరియు మీ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోళ్లు సందర్భంగా పోలీస్ కార్యాలయం ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీ శంకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీశైలం, రిజర్వు ఇన్స పెక్టర్స్ శ్రీ తిరుపతి , మరియు షకీల్ పాష మరియు వారికుటుంబ సభ్యులు హజరు కావడం జరిగింది.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్

### ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్






భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 31 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం: హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ నందు 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లాఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ముందుగా జిల్లా అర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు.05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు.పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్,ఔట్డోర్,ఫైరింగ్ ప్రాక్టీస్ లలో సిబ్బంది అంతా ఉత్సాహంగా పాల్గొన్నారని ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఎస్పీ గారికి వివరించారు.అనంతరం ఎస్పీ మట్లాడుతూ పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని,భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు.ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు.అద్భుతంగా చేసిన పరేడ్ ను చూస్తే తమ శిక్షణ రోజులు గుర్తొస్తున్నాయని తెలిపారు.అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెంటనే అట్టి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు.నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత,కుటుంబపరమైన,శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు.ఈ డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు.పోలీస్ శాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి మెడల్స్ అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్పోలీసు శాఖలో పనిచేస్తూ విశిష్ట సేవలందించిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాకు చెందిన 260 మందికి శుక్రవరం నాడు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మెడల్స్ ను అందజేశారు.పోలీసు శాఖలో వారి సేవలకు గాను విభాగాల వారీగా కఠిన సేవా,ఉత్తమ సేవా,సేవా పతకాలతో పాటు యాంత్రిక్ సురక్షా సేవా పతకాలను జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ పేరెడ్ మైదానం నందు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేసే పోలీసు అధికారులు,సిబ్బందికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అన్నారు.ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ పతకాలు సాధించిన వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.ప్రజలలో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంచే విధంగా పోలీసు అధికారులు,సిబ్బంది భాద్యతగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బీ సిఐలు నాగరాజు,శ్రీనివాస్ అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,హెూంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,ఎంటిఓ సుధాకర్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్దిపేటలో ఘనంగా గద్దర్ 77వ జయంతి

### - గద్దర్ పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల పై మండిపడ్డ ప్రజా సంఘాల నేతలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 31 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రజా యుద్ధనౌక గద్దర్ 77వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి వివిధ విద్యార్థి, ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గద్దర్ దేశవ్యాప్తంగా అనేక సామాజిక సాంస్కృతిక రాజకీయ విప్లవ ఉద్యమాలలో క్రియాశీలకంగా పనిచేశాడని కొనియాడారు. ఆయన తుది శ్వాస వరకు పేద ప్రజల పక్షాన నిలబడ్డాడని గుర్తు చేశారు. ఇటీవల గద్దర్ పై కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గద్దర్ జీవితంలో ఎన్నో అవార్డులు, రివార్డులు తీసుకునేందుకు అవకాశాలు దండిగా ఉన్నా... వాటన్నింటినీ తిరస్కరించాడని, అందుకే భారతదేశ రాజకీయాలలో గద్దర్ కు ప్రత్యేకత ఉందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ గద్దర్ లేకపోవడం సమాజానికి తీరనిలోటన్న మాటలను బండి సంజయ్ మరిచిపోయి దిగజారి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ప్రజాస్వామ్యం గురించి బండి సంజయ్ కి తెలియకపోవడం వల్లే ఇలాంటి వ్యాఖ్యలు పదేపదే చేస్తున్నాడని కేంద్రమంత్రి స్థాయిని మరిచి ప్రవర్తిస్తున్నాడని ఎద్దేవా చేశారు. బండి సంజయ్ తన ప్రవర్తనను మార్చుకోవాలని హితవు పలికారు. తక్షణమే బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని గ్రామ పనులు చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో గద్దర్ విగ్రహాన్ని అతి త్వరలో నెలకొల్పనున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ , ప్రజా ఫ్రంట్, మాల మహానాడు, డిబిఎఫ్, పీ.డీ.ఎస్.యు, యుఎస్ఎఫ్ఐ, బీడీఎస్ఎఫ్ సామాజిక దళిత సంఘాల నాయకులు మంద పవన్, గోపాలస్వామి, సత్తయ్య, ఎస్.వి శ్రీకాంత్, పోచబోయిన శ్రీహరి యాదవ్, పి.శంకర్, భీమసేన, గ్యాదరి జగన్, పడిగే ప్రశాంత్, పురుషోత్తం, జంగని నాగరాజు, ఆనంద్, మధు, శ్రీనివాస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లో తెలంగాణ రాష్ట్రం

### గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 31, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రం స్పెషల్ ఆఫీసర్ల చేతిలోకి వెళ్లిందని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గజ్వేల్ లో వెలగలతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సర్పంచులు, ఎంపీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు, జెడ్పిటిసిలు, జడ్పీ చైర్మన్లు లేక గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల పాలన రాజ్యమేలుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో ప్రతి గ్రామపంచాయతీ, మండల పరిషత్తులు జిల్లా పరిషత్తులు, 136 మున్సిపాలిటీ లు స్పెషల్ అధికారుల కంట్రోల్లోకి వెళ్లాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పరోక్షంగా ప్రెసిడెంట్ రూల్ నడుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినాక అభివృద్ధి సంక్షేమం శూన్యమన్నారు. గతంలో ఇచ్చిన కేసీఆర్ పథకాలను అభివృద్ధిని నిర్వీర్యం చేసే విధంగా కాంగ్రెస్ నిరంకుశ పాలన ఉందని తెలిపారు. కాంగ్రెస్ ఏడాది పాలనకు ప్రజలు ఛీ కొడుతున్నారని ఎన్నికలు పెట్టుకుంటే కాంగ్రెస్ పార్టీ నామ రూపాలు లేకుండా పోతుందని, ఓడిపోతారమనే భయంతో రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా పబ్బం గడుపుతున్నారని ప్రతాప్ రెడ్డి తెలిపారు. స్థానిక సంస్థల ఎలక్షన్లు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వెన్నుల వణుకు పుట్టి జంకుతున్నారని ఆయన తెలిపారు పాలన చేతకాకపోతే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రి రాజీనామా చేస్తే ప్రత్యక్షంగా ప్రెసిడెంట్ రూల్ పెట్టుకోవచ్చని ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి సర్కార్ 1,38 కోట్ల అప్పు చేసిందన్నారు. అప్పు చేసిన మొత్తం ఏ సంక్షేమ పథకానికి ఇచ్చారు చెప్పాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఇంకో 50 వేల కోట్ల అప్పు కోసం బ్యాంకర్ల చుట్టూ కంపెనీల చుట్టూ అప్పుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చిప్పలు పట్టుకుని తిరుగుతున్నారని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి శంఖుమొగురం యంత్ర ప్రతిష్టాపన,భూమిపూజ



కొడిమ్యాల జనవరి 31.తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది.ముఖ్య అతిథులుగా కొండగుట్టు గిరిప్రదక్షిణ వ్యవస్థాపకులు శ్రీ సురేష్ ఆత్మరామ్ మహారాజ్ పాల్గొన్నారు. వేదగమ వాస్తు పండితులు బ్రహ్మ శ్రీ సిపెల్లి బ్రహ్మచార్యులు ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ నిర్మాణానికి శంఖుమొగురం యంత్ర ప్రతిష్టాపన,భూమిపూజ అన్నదానం చేయడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. రామాలయ నిర్మాణానికి దాతలు విరాళాలు ధన రూపేనా వస్తురూపేణ ఇవ్వవలసిందిగా రామాలయ కమిటీ సభ్యులకు కోరుతున్నారు.

## మందమర్రి మున్సిపాల్ కమిషనర్ గా తుంగపిండి రాజలింగు




చెన్నూర్/జనవరి 31 (తెలంగాణ పత్రిక): మందమర్రి మున్సిపల్ నూతన కమిషనర్ గా తుంగపిండి రాజలింగు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన ఎన్ వెంకటేశ్వర్లు ను మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి మున్సిపల్ కమిషనర్ గా బదిలీ కాగా ఆయన స్థానంలో రామగుండం కార్పొరేషన్ లో అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రాజలింగును మందమర్రి మున్సిపల్ కమిషనర్ గా నియమిస్తూ మున్సిపల్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ను కార్యాలయం అధికారులు కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా పట్టణంలోని పలు రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, మున్సిపల్ రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లు కమిషనర్ ను సన్మానించారు.

## 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి: కలెక్టర్



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 31డిచ్పల్లి మండలం సిద్దరం గ్రామంలో జెడ్పి హై స్కూల్ పాఠశాలలను నిజాంబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం తనిఖీ చేశారు.10వ తరగతి క్లాస్ రూమ్ కి వెళ్లి విద్యార్థులు గ్రాండ్ టెస్ట్ పరీక్షలు రాస్తున్న తీరును పరిశీలించారు. గత ఏడాది టెన్త్ లో వచ్చిన ఫలితాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది నూరు శాతం ఉత్తీర్ణత సాధించే లా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



ముస్తాబాద్ జనవరి 31 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు శుక్రవారం ముస్తాబాద్ శివలయం లో ఘనంగా జరిగాయి.వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకున్నారు. ఆర్యవైశ్య కుల బాంధవులందరూ పాల్గొన్నారు.

## మెమో పోయింది

గరిడేపల్లి,జనవరి 31,(తెలంగాణ పత్రిక):గరిడేపల్లి మండలం కోదండరాంపు రం గ్రామానికి చెందిన మచ్చ శ్రీలత తండ్రి గురవయ్య అను నేను మా ఊరి నుండి గరిడేపల్లి వెళ్ళి వస్తున్న సమయంలో నా యొక్క పదవ తరగతి,ఇంటర్మీడియట్ ఒరిజినల్ మెమోలు జారీ పోయాయి.దొరికిన వాళ్లు 63054 32359 నెంబర్ కి సమాచారం ఇవ్వాలని కోరారు. తగిన ప్రోత్సాహం ఉంటుందన్నారు.



## పిఏసిఎస్ సిబ్బంది పదవి విరమణ



గరిడేపల్లి,జనవరి 31(తెలంగాణ పత్రిక):శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయిని గూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గత 40 సంవత్సరాల నుండి పనిచేస్తున్న సిబ్బంది కేశగాని వెంకటేశ్వర్లు పదవి విరమణ పొందినారు.వెంకటేశ్వర్లు తన ఉద్యోగం అనుభవాన్ని పంచుకున్నారు.చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ సంఘం సీఈవో నిడిగొండ కనకయ్య, డైరెక్టర్లు మంగళగిరి కృష్ణ, చనగాని సాంబయ్య,బానోత్ సైదులు,జాల వీరస్వామి, కామల్ల సుకన్య,బోల్లేపల్లి రామనాథం,పెమ్మగాని వెంకటేశ్వర్లు,కడప రజిత, సిబ్బంది పాలెల్లి అంజయ్య, నకిరికంటి సాయిలు,హరీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, ఉద్యోగుల బకాయిలు చెల్లించండి

### టి పి టి యూ రాష్ట్ర అధ్యక్షులు రాధాకృష్ణ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 31 ఈ– కుబేర్ లో పెండింగ్ లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయల బకాయిలను వెంటనే చెల్లించాలని టిపిటియూ రాష్ట్ర అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం నాడు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..గత సంవత్సర కాలంగా ఉపాధ్యాయుల సప్లమెంటరీ బిల్స్ జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ తదితర ఆర్థిక ప్రయోజనాల బిల్లులు విడుదల గాక అనేక ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే అట్టి బిల్లులను విడుదల చేయాలన్నారు. పెన్షనర్ల బకాయిలను విడుదల చేయాలని,ఉపాధ్యాయ ఉద్యోగలకు రావలసిన ఐదు డిఏలను మంజూరు చేసి పిఆర్సి ని అమలు పరచాలని అన్నారు.ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ తో కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యులతో వైద్య సదుపాయం తక్షణమే అందేలా విధాన రూపం కల్పన చేయాలని కోరారు.టి పి టి యూ రాష్ట్ర అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు జి మాధవరెడ్డి డి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల్లో గత పదేళ్లుగా జరిగిన పనులు ఎక్కడా జరగలేదు : కేటీఆర్



కొత్తగూడెం ఆర్.సి జనవరి 31 తెలంగాణ పత్రిక: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీల్లో గత పదేళ్లుగా జరిగిన పనులు ఎక్కడా జరగలేదని,బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తాజా మాజీ మున్సిపల్ ఛైర్మెన్లు, వైస్ ఛైర్మన్లను తెలంగాణ భవన్లో పార్టీ తరపున కేటీఆర్ సన్మానించారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన మాజీ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్ ను కేటీఆర్, మాజీమంత్రి సత్యవతి రాథోడ్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర రావు తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతు దేశ జనాభాలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పంచాయతీ, మున్సిపాల్టీలకు సంబంధించి 30 శాతం అవార్డులు దక్కించుకుందన్నారు. ఇతర రాష్ట్రాలు తెలంగాణ ఘనతను చూసి ఆశ్చర్యపోయేవన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కలిసిన అనిల్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 31, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా శుక్రవారం మనోరాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెట్టిపల్లి అనిల్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు నందకుమార్, పిట్ల రాజు, మహబూబ్, సల్మాన్, నదీమ్, భరత్ రెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 31, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నరసారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సారెడ్డి వెంట బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దనం నాగేందర్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జెడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా అభివృద్ధి గురించి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై, ఎన్నికల్లో విజయం సాధించాలని అనుసరించాల్సిన వ్యూహంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించినట్లు నర్సారెడ్డి తెలిపారు.



# ప్రత్యేక పూజలు నిర్వహించిన మైనంపల్లి హనుమంత రావు, చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి, జనవరి31(తెలంగాణ పత్రిక):దక్షిణ కాశీగా పిలవబడే అక్బర్ పేట– భూంపల్లి మండలంలోని కూడవెల్లి రామలింగేశ్వర స్వామిని శుక్రవారం మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాఘమాస అమావాస్య రోజు కూడవెల్లి రామలింగేశ్వర ఆలయంలో వైభవంగా జరుపుకోవడం ఆన వాయితీ అన్నారు.వివిధ జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చిన మాండవ్య నదిలో పుణ్య స్నానాలు చేసి స్వామి వారిని దర్శించుకుంటే సకల పాపాలు తొలుగుతాయన్నారు.జాతర ముగిసే వరకు ఆలయ ప్రాంగణంలో ఏలాంటి అవాంచనీయ సంఘ టనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు, పకడ్బందీగా ఉత్సవ ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ చైర్మన్ ఉషయ్యగారి రాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సంకేత శర్మ, కమిటీ సభ్యులు వెలుపుల యాదయ్య, పుద్దోజు ప్రభాకర్ చారి, కమటం లతా మల్లేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పని భారం తగ్గించాలి...

### -ఎంపీడీవో కు పంచాయతీ కార్యదర్శుల విజ్ఞప్తి



నంగునూరు, జనవరి 31(తెలంగాణ పత్రిక):ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో భాగంగా పంచాయతీ కార్యదర్శులపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించాలని ఎంపీడీవో లక్ష్మప్పకు శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నాలుగు పథకములకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్ల జాబితా లో అర్హులు, అనర్హుల నిర్ణయించే ప్రక్రియలో కేవలం పంచాయతీ కార్యదర్శులను మాత్రమే బాధ్యులను చేయడం సరికాదన్నారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలులో భాగంగా అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా పథకాల అమలులో అర్హుల ఎంపిక ప్రక్రియ నుంచి పంచాయతీ కార్యదర్శులకు మినహాయింపు ఇవ్వలన్నారు. రేషన్ కార్డులు అప్లికేషన్ లను సంబంధిత రెవెన్యూ శాఖకు అప్పగించాలన్నారు. రెవిన్యూ సిబ్బందితో మాత్రమే ఫీల్డ్ వెరిఫికేషన్ చేపించగలరని కోరారు. గత ఎడాది కాలంగా స్పెషల్ ఆఫీసర్ పీరియడ్ లో పంచాయతీ కార్యదర్శులు ఒక్కో గ్రామానికి రూ 50 వేల నుంచి రెండు లక్షల వరకు తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టడం జరిగిందని తెలిపారు. సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పెండింగ్ బిల్లులు వచ్చేలా కృషి చేయాలని కోరారు. మిషన్ భగీరథ స్పెషల్ డ్రైవ్ లో ఏలాంటి సామాగ్రి అయినా, కనీసం బ్లీచింగ్ పౌడర్ కొనాలన్న ఇబ్బందిగా ఉఒదన్నారు. డబ్బులు ఖర్చు పెట్టె విషయంలో పంచాయతీ కార్యదర్శులను మినహాయించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వి.చంద్రకళ, గౌసోద్దీన్, రవీందర్, సురేశ్ రెడ్డి, దేవేందర్, అర్షద్, సౌమ్య, కృష్ణవేణి, సృజన, లలిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో విచ్చలవిడిగా

# బెల్ట్ షాపుల దందా...?

**- బెల్ట్ షాపుల పై చర్యలు తీసుకోవాలని అంటున్న అశ్వాపురం మండల ప్రజలు.- అంతా మా ఇష్టం అన్నట్లు వ్యవహరిస్తున్న సిండికేట్ మాఫియా - సిండికేట్ వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి**





పినపాక నియోజకవర్గ ఇంచార్జ్,, జనవరి 31,,తెలంగాణ పత్రిక :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలంలో మందుబాబుల బలహీనతతో అక్రమ దోపిడీకి పాల్పడుతున్నారని బడి, గుడి అనే తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడ బెల్ట్ షాపుల ద్వారా అక్రమ మద్యం అమ్మిస్తున్నారని విచ్చలవిడి మద్యం అమ్మకాలను వెంటనే అరికట్టాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. సాధారణ వ్యక్తి తాను కష్టపడి సంపాదించే రోజు కూలీలో అధిక భాగం మద్యానికే కేటాయిస్తుండటం, బెల్ట్ షాపుల నిర్వాకంతో జేబులు గుల్ల అవుతుండటం పరిపాటిగా మారింది.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల పేరు మీద మద్యం టెండర్లు వేసి గిరిజనేతర్లు బినామీ పేర్లతో మద్యం షాపులు నడుపుతున్నారని అశ్వాపురం మండలలో బినామీ పేర్ల మీద మద్యం షాపులు నడిపేవారు సిండికేట్ గా ఏర్పడి మద్యం సిండికేట్ ఆఫీసులో సామాన్యులు త్రాగే కొన్ని బ్రాండ్ల మద్యాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ రేట్లకు బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు. బెల్ట్ షాపులు ద్వారా మద్యం అమ్మే వారు అదనంగా రూ. 50 లు ఎక్కువ రేటు తో సామాన్య ప్రజలను దోచు కుంటున్నారు.బెల్ట్ షాపులు బహిరంగంగా రాత్రి, పగలు తేడా లేకుండా అమ్మకాలు జరపడంతో యువత మద్యం మత్తులో జోగుతున్నారు.. ప్రతి మండలానికి 500 బెల్ట్ షాపులు తగ్గకుండా వాడవాడలో వీధి వీధిలో గుడి బడి అని తేడా లేకుండా ఉదయం తెల్లవారుజాము నుంచి రాత్రి రెండు గంటల వరకు యదేచ్ఛగా బెల్ట్ షాపులు నడుస్తూ ఉంటాయి. ఈ బెల్ట్ షాపుల వల్ల దేవాలయాలకు వెళ్లాల్సినవారు స్కూలుకు వెళ్లాల్సినపసి పిల్లలు హాస్టల్ దగ్గర్లో బెల్ట్ షాపులు ఉండటం వల్ల మహిళలు విద్యార్థులు చిన్న పిల్లలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. బెల్ట్ షాపులు నిర్వహించడమే కాకుండా ఒరిస్సా, సతీష్గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు మద్యం సరఫరా జరుగుతుంది. మద్యం షాపులు కౌంటర్లలో ఉండే వ్యక్తులు ఒక కొత్త దోపిడీకి తెర లేపారు. మద్యం బ్రాండ్లు దొరకకపోవడమే కాకుండా కల్తీ మద్యం పేరుతో నడిచే ఈ అక్రమ మద్యం వ్యాపారాన్ని వెంటనే నిలిపి వేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# మున్సిపాలిటీల్లో గత పదేళ్లుగా జరిగిన పనులు ఎక్కడా జరగలేదు : కేటీఆర్

### కొత్తగూడెం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్ ను సన్మానించిన కేటీఆర్.



కొత్తగూడెం టౌన్ జనవరి 31 ( తెలంగాణ పత్రిక)కొత్తగూడెం ( ) తెలంగాణ మున్సిపాలిటీల్లో గత పదేళ్లుగా జరిగిన పనులు ఎక్కడా జరగలేదని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తాజా మాజీ మున్సిపల్ ఛైర్మెన్లు, వైస్ ఛైర్మన్లను తెలంగాణ భవన్లో పార్టీ తరపున కేటీఆర్ సన్మానించారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన మాజీ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్ ను కేటీఆర్, మాజీమంత్రి సత్యవతి రాథోడ్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర రావు తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతు దేశ జనాభాలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పంచాయతీ, మున్సిపాల్టీలకు సంబంధించి 30 శాతం అవార్డులు దక్కించుకుందన్నారు. ఇతర రాష్ట్రాలు తెలంగాణ ఘనతను చూసి ఆశ్చర్యపోయేవన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.



దుబ్బాక ప్రతినిధి, జనవరి31(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం దుబ్బాక మండలం పద్మ నాభునిపల్లి గ్రామానికి చెందిన యాదయ్యకు రూపాయలు 60000/- చెక్కును దుబ్బాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంగరి రవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొంగరి రవి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం అన్నారు.ప్రభుత్వము చేపడుతున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కదుతూరి నరేందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గడిల జనార్దన్ రెడ్డి, ధనుంజయ్, సంపతి రాజేందర్, ప్రవీణ్ కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అపోహలు వద్దు నంగునూరు వైద్యాధికారి డాక్టరు అంజలి....




నంగునూరు, జనవరి 31(తెలంగాణ పత్రిక):కుష్టు వ్యాధిపై అపోహలు తొలగించుకొని వైద్యుల సూచనలు పాటించాలని నంగునూరు వైద్యాధికారి డాక్టరు అంజలి రెడ్డి, డా. రాజేందర్ సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేటలో శుక్రవారం కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా కుష్టు వ్యాధి నివారణకు ప్రతిజ్ఞ చేశారు. కుష్టు వ్యాధి సోకిన వారు జాగ్రత్త పడి వైద్యుల సలహాలు సూచనలు తీసుకొని అందుకు అనుగుణంగా మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ భాస్కర బట్లు, నంగునూరు మండల మెడికల్ సిబ్బంది ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పుల్లగూర్ల మధు, పంగ శేఖర్ రెడ్డి, మహీంద్రా చారి, ఉడుత దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



నిజామాబాద్ తెలంగాణపత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 31బోధన్ పట్టణంలోని ఏక చక్రేశ్వర నగర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సబ్ కలెక్టర్ వికాస్ మహతో తనిఖీ చేశారు. సెంటర్లోని రికార్డు లను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. రోగులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశిం చారు.

## విద్యతో పాటు క్రీడలు అవసరం - మాజీ కౌన్సిలర్ దేవలక్ష్మీ సంజీవరెడ్డి



దుబ్బాక ప్రతినిధి, జనవరి31(తెలంగాణ పత్రిక):దుబ్బాక మున్సిపల్ పరిధిలో ని చెల్లాపూర్ వార్డులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గోనేపల్లి సంజీవరెడ్డి తండ్రి స్వర్గీయ గోనేపల్లి అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి తల్లి మట్ట గాలవ్వ జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి మాట్లాడుతూ పోటీలలో గెలుపు ఓటములు సహజం అన్నారు.విద్యార్థులు విద్యతో పాటు వ్యాయమం, ఆటలు ఆడుతూ జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఆటలు ఆడి ఉరికి మంచిపేరు తీసుకురావాలన్నారు.పదవి ఉన్నా లేకున్నా ప్రజలకోసమే ప్రజల మధ్యలో ఉంటామన్నరు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి

( తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 31: ప్రజాయుద్ధనౌక గద్దర్ 77వ,జయంతి జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో మండల కేంద్రం నెల్లికుదురు అంబేద్కర్ సెంటర్లో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జెఎంఎం జాతీయ కార్యదర్శి యశోద భాస్కర్, జిల్లా అధ్యక్షులు చిట్టి మల్ల మహేష్ లు మాట్లాడుతూ.. ప్రజా గొంతుక గద్దర్ ఆశయ సాధన పోరాడుదామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నేత చిర్ర వెంకన్న గౌడ్, సీనియర్ జర్నలిస్టు బొడ్డు అశోక్,కారం ప్రశాంత్, మద్దెల రమేష్,సంజీవ,సంద అనిల్,చెదల యాకాంతం,సాయిలు,అనిల్, వెంకటమల్లు, వెంకన్న,సుధాకర్,రమేష్,యాకన్న ఆశోద ప్రవీణ్ సిపిఐ నాయకులు చిర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## వైరా గోడౌన్ ను పరిశీలించిన రాయల నాగేశ్వరరావు



తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా (జనవరి 31) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు సన్న బియ్యం అందించడం అభినందనీయమని సీఎం రేవంత్ రెడ్డి పేదలకు, మధ్యతరగతి ప్రజలకు వచ్చేనెల నుంచి సన్న బియ్యం అందిస్తున్నామని అందులోనూ వైరాల్లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సందర్శించారు గోడౌన్ లో ఉన్న నిల్వలను పరిశీలించారు గిడ్డంగుల సంస్థ గోడౌన్ లో మిల్లర్లు అప్పగిస్తున్న బియ్యాన్ని నిల్వ చేస్తున్నాము అని అన్నారు.

## గంగారం ఎస్సై రవికుమార్ కుమార్తె పుట్టినరోజు వేడుకకు హాజరై, చిన్నారిని ఆశీర్వదించిన



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 31. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గంగారం ఎస్సై రవికుమార్ కుమార్తె ఫంక్షన్ కు హాజరై, చిన్నారిని ఆశీర్వదించిన,
మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ కుమార్ నాయక్. వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు షాజహాన్, కాంత చారి, తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం జాతీయ అధ్యక్షుడు తేజస్వి సూర్య హైదరాబాద్ పర్యటన

### శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం

### - తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్

తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరోభారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) జాతీయ అధ్యక్షుడు శ్రీ తేజస్వి సూర్య హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈరోజు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్, జాతీయ నాయకుడు సాయి ప్రసాద్ సహా రాష్ట్ర నేతలు, కార్యకర్తలు ఆయనకు భారీ స్వాగతం పలికారు.స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నవారు.బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు %-% సేవెళ్ల మహేందర్,జాతీయ నాయకుడు సాయి ప్రసాద్,తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర నాయకులు, కార్యకర్తలుతేజస్వి సూర్య పర్యటనలో ముఖ్య కార్యక్రమాలు.బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర నాయకులతో ప్రత్యేక సమావేసం,పార్టీ బలోపేతంపై కీలక చర్చలు,రాష్ట్రంలోని యువత, కార్యకర్తలతో భేటీ,ఈ కార్యక్రమంలో బీజేవైఎం నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం.తెలంగాణ బీజేపీ భవిష్యత్



కార్యాచరణపై కీలకంగా మారనున్న ఈ పర్యటనలో తేజస్వి సూర్య,పార్టీ వ్యూహంపై నేతలకు మార్గదర్శనం చేయనున్నారు.

## సెలవుల్లో రెంజల్ ఎస్సై..




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 31కమిషనరేట్‌లోని రెంజల్ స్టేషన్ ఎస్సై సాయన్న సెలవులపై వెళ్లారు. ఆయన తిరిగి విధుల్లో చేరకపోవచ్చని తెలుస్తోంది. ఇటీవల ఠాణా పరిధిలో జరిగిన పరిణామాలతో పాటు ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వెలువెత్తాయి. దీంతో ఉన్నతాధికారులు ఎస్సై సాయన్నపై గుర్రుగా ఉన్నారు. ఈ కారణంగానే ఆయన సిక్ చేసి వెళ్లినట్లు తెలుస్తోంది. తిరిగి రావడం అనుమానమే. మరోవైపు పక్షం కిందటే ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ సైతం ఇలాగే సిక్ చేసి వెళ్లారు. బోధన్ సర్కిల్ పరిధిలో రెంజల్, ఎడపల్లి, బోధన్ రూరల్ స్టేషన్లుండగా.. ఇద్దరు ఎస్సైలు లాంగ్ లీవ్‌లో వెళ్లిపోయారు. త్వరలోనే ఆయా స్థానాల్లో కొత్తవారిని నియమించే అవకాశాలున్నాయి. అప్పటి వరకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌బాబు ఇన్‌ఛార్జి బాధ్యతలు చూడనున్నారు.

## హాస్టల్ విద్యార్థులను పట్టించుకోని అధికారులు

టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్

ప్రజాక్షేత్రం, రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 31.. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని కాళీ మందిర్ హాస్టల్లో ఎస్సీ హాస్టల్ బిల్డింగ్ ఓనర్ ఎస్సీ హాస్టల్ విద్యార్థులను ఖాళీ చేయాలని తెలపడంతో. విద్యార్థులు టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ కు ఫోన్లో సమాచారం ఇవ్వడంతో లక్ష్మి నివాస్ హాస్టల్ దగ్గరికి వెళ్లి బిల్డింగ్ ఓనర్ తో మాట్లాడారు.ఓనర్ అద్దె రావట్లేదని అనేకసార్లు అధికారులకు సూచించిన పట్టించుకోవడంలేదని అందుకే నేను కాళీ చేస్తున్నానని ఎలక్ట్రికల్ బిల్లు రావడంలేదని అధికారులకు ఎంత అడిగినా పట్టించుకోవడంలేదని శుక్రవారం నాడు హాస్టల్ కాళీ చేయాలని ఓనర్ విద్యార్థులతో తెలిపినట్లు భవనం ఓనర్ తో లక్ష్మీనివాస్ మాట్లాడి గడువు ఇప్పించారు.డిడి కి కాల్ చేసి మాట్లాడితే డిడి వచ్చి మాట్లాడుతామని విద్యార్థులకు నచ్చ చెప్పారు.విద్యార్థులను భయభ్రాంతులకు గురించేయొద్దని ప్రభుత్వం ఇకనైనా పేద విద్యార్థుల పైన



మమకారం చూపాలని విద్యార్థులకు చదువుకు దూరం చేసే కుట్రలో భాగమేనని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రఘు ముదిరాజ్ .ఏ సంపత్. సుధాకర్. టి ఎస్ ఎస్ ఓ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిపై వీధి కుక్కల దాడి.

రాజేంద్రనగర్ ప్రతినిధి,జనవరి 31,తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ డైరీ ఫామ్ గోల్డెన్ హైట్స్ కాలనీ లో ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారి పై వీధి కుక్కలు దాడి చేశాయి.విచక్షణారహితంగా చిన్నారిని రెండు కుక్కలు గాయపరిచాయి.భయం తో వణికి పోయి చిన్నారి కింద పడిపోయింది.కింద పడ్డ చిన్నారి కాళ్లను పట్టుకొని వీధి కుక్కలు రోడ్డు పైకి ఈడ్చుకుంటూ వెళ్లాయి . పలుసార్లు చిన్నారిని కలచడంతో తీవ్రంగా గాయలాయ్యాయి . చిన్నారి అరుపులు విని భయపడి తల్లి వెళ్లి చూడగా చిన్నారిని కుక్కలు గాయపరచడంతో ఆవీది కుక్కలను వెళ్లగొట్టి తల్లి. హుటాహుటిన చిన్నారిని ఆసుపత్రి కి తరలించింది. వెంటనే ఆసుపత్రికి చేర్చడంతో పెను ప్రమాదం తప్పింది.

### వసంత పంచమి పేరుతో ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించిన

## కార్పొరేట్ స్కూలు,కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

### -ఎ ఐ ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ గౌడ్

రంగారెడ్డి జిల్లా జనవరి 31 (తెలంగాణ పత్రిక):-వసంత పంచమి పేరుతో ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించిన కార్పొరేట్ స్కూలు,కాలేజీలపై చర్యలు తీసుకోవాలి అని ఎ ఐ ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ స్కూల్లో కాలేజీలో వసంత పంచమి పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తూ వింత వింత ఆఫర్లతో వారిని మభ్యపెడుతున్నారనీ అన్నారు.అకాడమిక్ సంవత్సరం పూర్తి కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ స్కూలు,కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే వాటి గుర్తింపు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.సామాజిక సేవా దృక్పథంతో నడిపించాల్సిన పాఠశాలలు కాలేజీలు ఇవాళ కేవలం ధనార్జన ధ్యేయంగా పనిచేస్తున్నాయని అన్నారు.విద్యా హక్కు చట్టాన్ని పూర్తిగా విస్మరించి వాటి నియమ,నిబంధ




నలను తుంగలో తొక్కుతూ ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు వివరిస్తున్నారని వారు అన్నారు.ఆకర్షణీయమైన బంపర్ ఆఫర్ల పేరుతో విద్యార్థులను మోసం చేస్తూ వారి తల్లిదండ్రుల నుండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారనీ తెలిపారు.కావున వెంటనే విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి తక్షణమే తనిఖీలు చేపట్టి కార్పొరేటర్ స్కూళ్లు,కాలేజీలపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిలభారత యువజన సమాఖ్యగా వారు డిమాండ్ చేశారు.

# పేదల పెన్నిధిభూక్య జంపన్న, ఉచిత కంటి ఆపరేషన్ విజయవంతం



ఏటూరునాగారం(ములుగు) జనవరి31 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: బిఆర్ఎస్ ములుగు జిలీలలు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో గత బుధవారం రోజు జరిగిన ఉచిత కంటి శిబిరం బిపి షుగర్ కంటి వైద్య శిబిరానికి
దాదాపు 370 మంది పైగా ఓ పి చూపించుకోగా 74 మంది కంటి సమస్యతో బాధపడుతున్నారని డాక్టర్లు గుర్తించగా వారిని బుధవారం రోజున హైదరాబాద్లోని గల శంకర ఆసుపత్రికి తరలించగా వారికి గురువారం రోజున ఉచితముగా కంటి ఆపరేషన్ విజయవంతంగా చేయడం జరిగింది. వారిని ఈరోజు అనగా శుక్రవారం రోజు న హైదరాబాదు నుండి క్షేమముగా ములుగు నియోజకవర్గ కొత్తగూడ మండలం యందు సురక్షితంగా చేర్చడం జరిగింది. వారితోపాటు బి.ఆర్.ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నా యకులు భూక్య జంపన్న బస్సు ప్రయాణము చేసి వారి ఆపరేషన్లగురిం చిమాట్లాడుతూ వారి యోగక్షేమాలు తెలుసుకొని ఉచిత కంటి ఆపరేషన్ తరువాత వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆపరేషన్ చేయించుకున్న వారికి వివరిస్తూ కొత్తగూడ మండలంలో సురక్షితంగా వారి వారి ఇంటికి పంపించడం జరిగింది. భూక్య జంపన్న మాట్లాడుతూ పేదలకు పెద్దలకు నిరుపేదలకు ఇలాంటి క్యాంపు ల ద్వారా ఉచిత కంటి ఆపరేషన్ చేయడం నాకు ఎంతో మనశ్శాంతిని ఇచ్చి, అలాగే ఈ పెద్దల ఆశీర్వాదం నాకు ఎల్లప్పుడూ ఉండేలా కోరుకుంటున్నానని అన్నారు.
తదుపరి క్యాంపు కొత్తగూడ మండలం మరియు గంగారం మండలాలలో త్వరలోనే నిర్వహిస్తామని తెలియజేశారు.

# జిహెచ్ఎంసి గల్లా పెట్టే నిండుగా ఉండేది బల్దియాను దివాలా తీయించింది మీరు కాదా?

### - బీఆర్ఎస్ కార్పొరేటర్ లను ప్రశ్నించిన రజత పరమేశ్వర్ రెడ్డి,

### - సీఎం రేవంత్ రెడ్డి రాకతోనే రాష్ట్రంలో ప్రతి చోట అభివృద్ధి జరుగుతుంది,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 31 ( తెలంగాణ పత్రిక ): బల్దియాను దివాలా దీయించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని రూ. 7000 కోట్ల అప్పులు చేసి నేడు గొప్పలు చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. కనీసం రాష్ట్రంలోని ఉద్యోగులకు జీతాలు చెల్లించలేదని, వివిధ పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వని ప్రభుత్వం అని విమర్శించారు. జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం సందర్భంగా బీఆర్ఎస్ కార్పొరేటర్ల ను ఉద్దేశించి కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 2014కు పూర్వం జిహెచ్ఎంసికి ఫిక్సుడు డిపాజిట్లు ఉండేవని గుర్తు చేశారు. జిహెచ్ఎంసి గల్లపెట్టే నిండుగా ఉండేదన్నారు. అప్పుడు ఏడాదికి రూ. 400 కోట్లకు పైగా నిధులు విడుదల అయ్యేవి. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక జిహెచ్ఎంసిని సైతం అప్పుల కుప్పగా మార్చారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక నిర్జీవంగా ఉన్న జిహెచ్ఎంసికి పునర్జీవం పోస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.1000 కోట్ల నిధులను జిహెచ్ఎంసీకిచ్చి ఆదుకున్నారని గుర్తు చేశారు. ఇదే కాకుండా రాష్ట్ర బడ్జెట్లోనూ మరో రూ.10 వేల కోట్ల నిధులను కేటాయించిందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో రూ .200 కోట్లతో అభివృద్ధి గత బి.ఆర్ ప్రభుత్వంలో ప్రతిపక్షం ఉన్నచోట్లా రూపాయ నిధులు కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఆ నియోజకవర్గాలకు నిధులు రాక, అభివృద్ధి పనులు జరుగక అనాథలుగా మిగిలిన
విషయాన్ని మరిచిపోవద్దన్నారు. కానీ రేవంత్ రెడ్డి అందుకు భిన్నంగా రాష్ట్ర అభివృద్ధిని చేస్తున్నారని చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎంపీ లు లేరన్నారు అయినప్పటికీ ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 200 కోట్లకు పైగా నిధులను కేటాయించి అభివృద్ధి పనులను చేయిస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో పేదల కోసం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కానీ ఇప్పుడు పెద్ద పెద్ద మాటలు చెబుతున్నారని దుయ్యబట్టా రు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కట్టుబడి ప్రతిపక్షం ఉన్నా , అధికారపక్షం ఉన్నా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు.

# శ్రీశ్రీశ్రీ పెబ్బేరు చౌడేశ్వరి దేవి అమ్మవారి జాతర



### అంతర్రాష్ట్ర బండలాగుడు ఎద్దుల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి

పెబ్బేరు వనపర్తి జిల్లా,జనవరి31 ( తెలంగాణ పత్రిక): పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి జాతర సందర్భంగా,బండలాగుడు పోటీలతో పండగ వాతావరణం నెలకొని ఉంటుందని సాంస్కృతి సాంప్రదాయాలకు ఈ బండలాగుడు పోటీలు చిహ్నాలుగా నిలుస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరు మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బండలా గుడు పోటీల కార్యక్రమానికి శుక్రవారం ఆయన హాజరై సీనియర్ విభాగానికి సంబంధించిన పోటీలను ప్రారంభించారు.
ఆయన మాట్లాడుతూ ఈ బండలాగుడు పోటీలతో వనపర్తి నియోజక వర్గంలోని పెబ్బేరు పట్టణ ప్రాముఖ్యత నలుమూలల వ్యాప్తి చెందుతుందని ఈ పోటీలు నిర్వహించిన రైతు సంఘం నిర్వాహకులందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. పోటీలను ప్రారంభించిన ఆయన తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అంతర్రాష్ట్ర బండలాగు పోటీలలో పెబ్బేరు పట్టణానికి కూడా స్థానం ఉండేలా చూడాలని చూడాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సీనియర్ విభాగంలో గెలు పొందే విజేతలకు ఎమ్మెల్యే మొదటి బహుమతిగా 2,20,000 అందజేయాలని సూచిస్తూ నిర్వాహకులకు నగదును అందజేశారు అదేవిధంగా, పెబ్బేరు మండల పరిధిలో శేరుపల్లి గ్రామానికి చెందిన . రామస్వామి యాదవ్ తను ప్రతిభతో ఎద్దుల బండి ప్రతిమను ఎమ్మెల్యే మెగా రెడ్డికి బహూకరించడం జరిగింది. ఎమ్మెల్యే ఇలాంటి కళ ఖండాల ను ఎన్నో రూపొందించాలని సంతోషం వ్యక్తపరుస్తూ సన్మానం చేశారు. రైతు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కార్యక ర్తలు,పశు పోషకులు,నిర్వాహకులు,రైతు సంఘం నాయకులు,మండల పరిధిలోనిగ్రామా లరైతులు, నాయకులు ప్రజలు,తదితరులు,భారీగా పాల్గొన్నారు

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**- రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)** జనవరి 31రోడ్డు భద్రతా నియమాలు పాటించి,రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమానికి జిల్లా రెవిన్యూ అధికారి వీరా రెడ్డి,జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,ఏ సి పి ప్రభాకర్ రెడ్డి, జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా రవాణా అధికారి సాయికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..మారిన ఆధునిక కాలంలో ప్రజల కొనుగోలు శక్తి పెరగడంతో ఇప్పుడు ప్రతి ఇంట్లో బైక్ ,కారులు ఉండడం సహజమని ఆయన అన్నారు. ప్రభుత్వాలు కూడా రోడ్లను బాగా విస్తరింప జేస్తున్నాయాన్ని,సింగిల్ రోడ్డు డబుల్ రోడ్డుగా,డబుల్ ను ఫోర్ లైన్ గా,ఎక్స్ ప్రెస్ రోడ్లుగా విస్తరణ చేస్తున్నప్పటికీ రోడ్డు ప్రమాధాలు జరుగుతున్నాయని దీనికి కారణం వాహనం నడిపే వారి నిర్లక్ష్యంవే అని ఆయన తెలిపారు.వాహనాలు వేగంగా నడపడం ముఖ్యం కాదని అప్రమత్తంగా,నిబంధనలు పాటిస్తూ నడపక పోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. రోడ్లు ఎంత పెద్దగా ఉన్నా డ్రైవింగ్ లో క్రమశిక్షణ లేకపోతే యాక్సిడెంట్ లు, సంభవిస్తాయని అన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ ఎల్లప్పుడూ ప్రమాదమే,వాహనం నడిపే వారితో పాటుగా రోడ్డు మీద వెళ్ళే ఇతరులకు కూడా ప్రమాదాలు జరగుతాయని,గత కొన్ని సంవత్సరాలుగా సెల్ ఫోన్ డ్రైవింగ్ తో యాక్సిడెంట్ లు బాగా జరుగుతున్నాయని,ముఖ్యంగా యువకులు ఫోన్ మాట్లాడుతూ,వాట్సప్, ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్లు లు చూస్తూ ఏకాగ్రత లేక యాక్సిడెంట్ లకు గురవుతున్నారని అన్నారు. యాక్సిడెంట్ అంటే అది ఒక వ్యక్తికి సంబందించినది కాదు అది ఆ కుటుంబంపై ప్రభావం చూపుతుంది,పూడ్చలేని బాధ, కష్టం అని పేర్కొన్నారు.యూరప్, అమెరికా వంటి దేశాలలో ప్రమాధాలు తక్కువగా జరుగుతాయి,కారణం అక్కడ డ్రైవింగ్ చేసేవారు నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తారని , మన దేశంలో కూడా రోడ్డు నియమాలు, ట్రాఫిక్ రూల్స్ ఉన్నాయి. అయితే మనవాళ్ళు సరిగ్గా పాటించడం లేదని,టూ వీలర్ నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్ దరించాలని స్పీకర్ సూచించారు. సర్వే ప్రకారం బైక్ ప్రమాదాల మరణాలలో 70 శాతం తలకు దెబ్బ తగలడంతోనే మరణిస్తున్నారని,హెల్మెట్ వాడితే ఈ మరణాలను



తగ్గించవచ్చని అదేవిదంగా కారు నడిపే వ్యక్తే కాదు కారులో ప్రయాణిస్తున్న అందరు సీట్ బెల్ట్ లు దరించాలన్నారు. సీట్ బెల్ట్ దరిస్తే కారు యాక్సిడెంట్ కు గురైనా,బోల్తా పడినా వెంటనే ఎయిర్ బెలూన్ లు తెరుచుకుని అందులోని వారిని రక్షిస్తాయాన్నారు. విద్యార్థులకు చిన్నప్పటి నుండే రోడ్డు భద్రతపై అవగాహన కల్గించాలని ,ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మనందరి భాద్యత అని అప్పుడే ప్రమాధాలు జరగకుండా నివారించవచ్చని ఆయన తెలిపారు. విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించడం జరిగింది.రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా వివిధ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన పాఠశాలలకు మరియు , ఇప్పటి వరకు ఎలాంటి యాక్సిడెంట్లు చేయకుండా ఆర్టీసీలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ లకి సర్టిఫికెట్ల ను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, ట్రాఫిక్ సిఐ మధుసూదన్, , రెడ్ క్రాస్ చైర్మన్ పురుషోత్తం ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి రిమాండ్



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 31** నందిపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని రిమాండ్?కు తరలించినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. నందిపేటకు చెందిన నాగనాథ్ అలియాస్ నగేశ్ కూలీ పనికి వచ్చిన బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్?కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణ పత్రిక జనవరి 31** రాయికోడ్ మండల పరిధిలోని జంబికే గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు మాజీ సర్పంచ్ నవీన్ కాంగ్రెస్ యువ నాయకులు దత్తు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని అంతం చెయ్యాలి

**- జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 31 (తెలంగాణ పత్రిక):** జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని అంతం చెయ్యాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల వినియోగ నివారణకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో శుక్రవారం నిర్వహించినసమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లో అంతం చెయ్యాలని ముఖ్యంగా ఏక్కడినుండి రవాణా అవుతుందో నిఘా పెట్టాలని పోలిస్ అదికారులకు తెలిపారు. సోషల్ మీడియాలో డ్రగ్స్ అవేర్నెస్ వీడియోలు, పోటోలలతో ప్రచారం చెయ్యాలని సూచించారు. విద్యాసంస్థలలో డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. విద్యాసంస్థల ముందు డ్రాపౌట్ విద్యార్థులు మరియు ఇతరులు కాని డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలిస్ అధికారులకు తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన, పిల్లల ప్రవర్తన లో తెడా వచ్చిన వారి గుర్చి తెలియడానికి టోల్ ప్రి నం.1908 దయల్ చెయ్యాలని మరియు జిల్లా అసుపత్రి లో డి-అడిక్షన్ సెంటర్ కి పంపించాలని సూచించారు. ఆర్టీసి కండక్టర్ మరియు డ్రైవర్ లకు సైతం డ్రగ్స్ రవాణా జరగకుండా బస్సు లో గుర్తించే చర్యల గూర్చి పోలిస్ అధికారులు శిక్షణ ఇవ్వాలని జిల్లాలో బయటి ప్రాంతాల



నుండి మత్తుపదార్థాల తరలింపు జరగకుండా తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ రహదారుల వెంబడి అనధికారిక డివైడర్ కటింగ్స్ లను ముసి వెయ్యాలని అలాగే ఇతర గ్రామాల నుండి రహదారి కలిసే ప్రాతంలో స్పీడ్ బ్రేకర్లు వెయ్యాలని హెచ్ కె ఆర్ అధికారులకు తెలిపారు. రహదారుల వెంబడి డ్రంక్ అండ్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ లపై అధికారులు కఠినంగా వ్యవహరించడం మాత్రమే కాకుండా, కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆర్టీసీ, పోలిస్ సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి డీఈ వెంకటేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస మూర్తి,జిల్లా వైద్యాధికారి డా. పల్విన్ కుమార్, డీడబ్ల్యూవో లక్ష్మి కాంత్ రెడ్డి, డిఏఓ రాధిక, సిద్దిపేట గజ్వేల్ హుస్నాబాద్ ఎసిపిలు మధు, పురుషోత్తం, సతీష్, ఇన్స్పెక్టర్ సిసిఎంబి రామకృష్ణ, ట్రాపిక్ సిఐ గజ్వేల్ మురళి, జిజిఎచ్ సూపరిండెంట్ శాంతి, ఆర్టీసీ ఎఎం మహేశ్వరి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మారి సంవత్సర కాలం గడిచిన ప్రభుత్వ విద్యా వ్యవస్థ లో మార్పు ఏ మాత్రం లేదు ఎందుకు ఇంత నిర్లక్ష్యం విద్యా వ్యవస్థ పైన ఈ ప్రభుత్వానికి?

**-ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ల షోపూ టప్పు సభలు కాదు? చేయాల్సింది విద్యా అభివృద్ధి భూమి లేని నిరుపేదలందరికి ఉపాధి హామీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్**

**తెలంగాణ పత్రిక :-షాద్నగర్ జనవరి 31** బి ఎస్ పి షాద్ నగర్ ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్ ఫరూక్ నగర్ మండలం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో బాగంగా ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న కానీ అవీ అమలు కానీ నాలుగు పథకాలలో భూమిలేని నిరుపేదలకు ఇచ్చే 12 వేలు రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఎలాంటి షరతులు లేకుండా నిరుపేదలందరికీ ఇవ్వాలని అదే విధంగా నియోజవర్గం ప్రతి గ్రామంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ చాలా దినమైన స్థితిలో ప్రభుత్వం మారినా కూడా అదే స్థితిలో కొనసాగుతుంది. ప్రభుత్వాలు మారిన పాలన మాత్రం ఏక్కడి గొంగడి అక్కడే? విద్య వ్యవస్థను మార్చటం చేతకాకపోతే రాజకీయం చేయటం మానేయండి అగ్రకుల రాజకీయనాకుల్లరా. మరీ అత్యంత పేదరికం అనుభవించిన బహుజన కులంలో నుండి ఎమ్మెల్యేలు గా గెలిచిన ఈ షాద్ నగర్ నియోజకవర్గంలో ఇంకా అదే దినమైన, దుర్బులమైన పరిస్థితుల్లో విద్య వ్యవస్థ అభివృద్ధి కి నోచుకోకుండా కొనసాగుతుంది. మరీ షాద్ నగర్ ఎమ్మెల్యే గారు కూడా ఇంకా ఏమీ తోచన్నటూ వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా విద్య, వైద్య వ్యవస్థలను బాగు చేయని రాజకీయనాకులు అసమర్థులు మరీ ఇలాంటి అసమర్థ నాయకులు



మనకు అవసరమని బి ఎస్ పి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలలో భూమి లేని పేదలని ఉపాధి హామీ పథకంలో గత ఆర్థిక సంవత్సరంలో వరుసగా ఇరువై రోజుల పనిదినాలు చేసిన వారినే లబ్ధిదారులుగా గుర్తించడం దారుణమని అన్నారు.ఉపాధి హామీ పథకంలో రోజువారీ కూలీ కేవలం 100 రూపాయలు రావడంతో రోజువారీ కనీస అవసరాలు కూడా సరిపోయే పరిస్థితి లేకపోవడంతో ఇతర కూలీ పనులకు వెళ్లడంతో అనర్హులుగా గుర్తించడం సరైంది కాదన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో లక్షలాది పేదలు ఉన్న ఉపాధి హామీ పథకం అమలు లేకపోవడం వలన లక్షలాది మంది పేదలు ఈ పథకం పొందలేకపోతున్నారని, ఇలాంటి షరతులు పెట్టడం వలన నిజమైన పేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని, ఎలాంటి షరతులు లేకుండా పేదలందరికి పథకం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉద్యోగుల సమస్యలు త్వరగా పరిష్కరించండి

**తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా (జనవరి 31)** వైరా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనం అభివృద్ధి పనులను మండల అధ్యక్షులు పి .సత్యనారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న విశ్రాంత రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వంనకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగస్తుల సమస్యలను కృషి చేస్తానని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు ఈ క్రమంలో విశ్రాంతిభవనం శంకుస్థాపనకు వచ్చిన క్రమంలో పెన్షనర్లు వినతిపత్రం అందజేశారు సమస్యలు పరిష్కరించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబుఈ కార్యక్రమానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ ఉపాధ్యక్షులు బొర్రా రాజశేఖర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు కట్ల రంగారావు,రాయల నాగేశ్వర రావు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట నర్సిరెడ్డి,వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుఏదునూరి సీతరాములు, బోళ్ల గంగారావు,రిటైర్డ్ ఉద్యోగులు




సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేదర మెట్ల సుబ్బయ్య గారూ హాజరై శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల నాయకులు కె జగన్నాథరావు,చల్లా కృష్ణా రావు, యస్ పెంటయ్య వాసుదాస్, షేక్ వలీ జాన్, సి హెచ్.ప్రసాద్, జి.సుబ్బయ్య, యస్.వెంకటేశ్వరరావు,కట్టా నరసింహారావు, ఎం.శారద, బి పంతులు,కొంగర నాగేశ్వరరావు ,కృష్ణారావు తదితరులు హాజరైనారు.

## నిత్య కృషివలుడు మీలా

**చకిలం రాజేశ్వరరావుపిసిసి అధికార ప్రతినిధి**

**అవిశ్రాంత పారిశ్రామికుడు మీలా**

**కక్కిరేణి శ్రీనివాస్మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్**

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 31జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మీలా సత్యనారాయణ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, శ్రమయేవ జయతే అనే సిద్ధాంతాన్ని నమ్మి సుధాకర్ పివిసి పైపుల కంపెనీని స్థాపించి అనతికాలంలోనే పెద్ద పారిశ్రామికవేత్తగా ఎదిగి, రెండు సార్లు సూర్యాపేట పట్టణ పురపాలక సంఘం చైర్మన్ గా పనిచేసి, పట్టణ అభివృద్ధి కి కృషి చేసి, చివరిదాకా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పరితపించి, ప్రతిష్ఠాత్మక రాష్ట్రపతి అవార్డును పొందిన మీలా గారి



జయంతి సందర్భంగా వారిని ఘనంగా స్మరించుకుంటూ, మా నివాళు లు అర్పించినట్లు తెలిపారు.జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్,మాజీ కౌన్సిలర్ రాపర్తి శ్రీను, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు రుద్రంగి రవి, నాగుల వాసు, సేవదాల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు గార్లపాటి వెంకట్ రెడ్డి, పందిరి మల్లేష్ గౌడ్, సాజిత్, దంతాల సాయి నవీన్,ఇజ్రార్ అహ్మద్, మధుకర్ రెడ్డి,కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ హెచ్ ఎఫ్ సి రెస్టారెంట్ ప్రారంభించిన నుడా చైర్మన్






**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 31**నిజామాబాద్ నుండి హైదరాబాద్ వెళ్లే రహదారిలో హెచ్ ఎఫ్ సి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ను శుక్రవారం నుడా చైర్మన్ కేశ వేణు ప్రారంభించారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ.. హెచ్ ఎఫ్ సి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ప్రారంభం అవ్వడం ఎంతో సంతోషదాయకమని, ప్రజలకు నాణ్యమైన ఫుడ్ ను అందించే విధంగా అందుబాటులో ఉంచారన్నారు. నగర ప్రజలు అందుబాటులో ఉన్న హెచ్ ఎఫ్ సి ను సంప్రదించి టెస్ట్ చేయాలని సూచించారు. అదేవిధంగా హెచ్ ఎఫ్ సి ద్వారా నిరుద్యోగ యువతకు, ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ముందుకు సాగుతున్నారని అదేవిధంగా ఎవరైనా బిజినెస్ చేయాలని ఆలోచన ఉన్న సతీష్ ని సంప్రదిస్తే ఏ విధంగా బిజినెస్ పెట్టుకోవాలో చెప్పి కృషి చేస్తారని తెలిపారు.కేశవ వేణు అన్నారు. 22వ అవుట్ లెట్ ను, నిజామాబాద్ నగరానికి చెందిన, డికొండ సతీష్ తీసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ ఎఫ్ సి నిజామాబాద్ ఫ్రాంచ్యాసి యజమాని ఢీకొండ సతీష్ మాట్లాడుతూ.. హెచ్ ఎఫ్ సి రెస్టారెంట్లో, నాణ్యతకు కూడిన, వెజ్, నాన్ వెజ్ డిషెష్ లు అందుబాటులో ఉంటాయని, ఎప్పటికప్పుడు, ఫ్రెష్ డిషెస్ అందుబాటులో ఉంటాయని, ధరల విషయంలో కూడా ఎకనామికల్ గా ఉంటాయని, నాణ్యతతో కూడిన మంచి ఫుడ్ ఐటమ్స్ తమ వద్ద అందుబాటులో ఉంటాయని ఢీకొండ్ సతీష్ అన్నారు. ఈ సందర్భంగా హెచ్ ఎఫ్ సీ ఈఓ సిహెచ్ . సతీష్ మాట్లాడుతూ.. నిజామాబాద్ పరిసర ప్రాంతాలలో ఎవరైనా ఫ్రాంచేసి కోసం ఆసక్తి గలవారు ఉంటే, నిజామాబాద్ లో డీమార్ట్ నుంచి హైదరాబాద్ వచ్చే రహదారిలో హెచ్ ఎఫ్ సి అవుట్లెట్ కు వచ్చి టేస్ట్ చేసి, డికొండ సతీష్ ను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎఫ్ సి సిబ్బంది, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులుతదితరులు పాల్గొన్నారు.

## పదవీకాలం ముగించుకున్న 36 వార్డ్ కౌన్సిలర్ బీమా శ్రీవల్లికి ఘన సన్మానం

**కొత్తగూడెం టౌన్ జనవరి31 ( తెలంగాణ పత్రిక)**కొత్తగూడెం మున్సిపాలిటీలోని 36వ వార్డులో మాజీ కౌన్సిలర్ శ్రీవల్లి, భీమ శ్రీధర్ దంపతులను వార్డు ప్రజలు వారి యొక్క సేవలను గుర్తు చేస్తూ వారిని ఈరోజు భీమ శ్రీవల్లి శ్రీధర్ స్వగృహం నందు 36వ వార్డులో గల మహిళలు ఘనంగా పూలమాల, శాలువా, మరియు మెమొంటోలతో సత్కరించినారు ఈ యొక్క కార్యక్రమంలో 36 వ. వార్డు ఆర్పి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మరియు వార్డు మహిళలు పాల్గొన్నారు వారిని భీమా శ్రీధర్ శ్రీవల్లి దంపతులు పసుపు కుంకుమ, మరియు చీర సారెలు, పెట్టి కృతజ్ఞతలు తెలిపినారు



## పేకాట రాయులను అరెస్టు చేసిన వెల్దుర్తి ఎస్ఐ రాజు

**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం జనవరి 31 తెలంగాణ పత్రిక**వెల్దుర్తి మండల కేంద్రంలోని అంగడిపేటలో పేకాటరాయులను పోలీసులు అరెస్టు చేశారు నమ్మదగిన సమాచారంతో పోలీసులు రైడ్ చేసి నలుగురు పట్టుబడ్డారు వారి నుంచి రూ 26,5 70 పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు మండలంలోని అసాంఘిక కార్యక్రమాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వెల్దుర్తి ఎస్ఐ రాజు హెచ్చరించారు



# రిటైర్మెంట్ అనేది వర్కింగ్ ప్రొఫెషనల్ జీవితంలో ఒక ప్రధాన అంశం

**వృత్తి పరమైన జీవితంలో ఒత్తిడి నుండి ఉపశమనం పొంది తన కోసం సమయాన్ని కేటాయించే సమయమే పదవి విరమణ**

**సూర్యనారాయణ జీవితం తెరిచిన పుస్తకం**

**తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా**



**సూర్యపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 31**విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ సూర్యాపేటజిల్లా అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండల అదనపు గిర్దావర్ పోటు సూర్య నారాయణ– జ్యోతి పదవీ విరమణ సందర్భంగా తహశీల్దార్ నాగార్జున రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా,సభ్యులు కొల్లుజు నాగేంద్ర చారి, కొత్తపల్లి మధుసూదన్, భీమపంగు వెంకటేశ్వర్లు, నందిగామ నాగేంద్ర కుమార్, షేక్ నవాబ్ జాని లతో కలిసి పాల్గొని పోటు సూర్య నారాయణ– జ్యోతి దంపతులకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసి శాలువా తో సన్మానం చేసి పూలమాలలతో సత్కరించి మెమంటో అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సైదా మాట్లాడుతూ రిటైర్మెంట్ అనేది వర్కింగ్ ప్రొఫెషనల్ జీవితంలో ఒక ప్రధాన అంశమని పదవీ విరమణ చేసే వ్యక్తికి సంతోషకరమైన మరియు విచారకరమైన మిశ్రమ భావాల క్షణాలు రెండూ కండ్ల ముందు మెరుస్తాయన్నారు. వృత్తి పరమైన జీవితంలో ఒత్తిడి నుండి ఉపశమనం పొంది తన కోసం సమయాన్ని కేటాయించే సమయమే రిటైర్మెంట్ అని అన్నారు. పోటు సూర్యనారాయణ గత 40 ఏళ్ల ఉద్యోగ జీవితంలో ఎక్కువ కాలం హుజూర్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ గా జీవితం మొదలుపెట్టి రిటైర్మెంట్ సమయంలో మండల అదనపు గిర్ధవర్ గా తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేస్తూ తన పనితో పని పాటు అందరు పనిని తన పనిగా భావించి పని చేసే వారిని తోటి సిబ్బందితోనూ ప్రజలతోనూ స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించారని సూర్య నారాయణ జీవితం తెరిచిన పుస్తకము అని సేవలను కొనియాడారు.

# రహదారి భద్రత మాసోత్సవ ముగింపు సమావేశం,



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31**.కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా రహదారి మాసోత్సవాల అవగహన సదస్సులు దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు ఎంపీ లతో మొదలుకొని గ్రామ ప్రజాప్రతినిధుల సహకారంతో. కామారెడ్డి కలెక్టర్ నుంచి మొదలుకొని అందరి ప్రభుత్వ అధికారుల భాగస్వామ్యతో. విద్యార్థుల నుంచి మొదులుకొని హెవీ వెహికల్ డ్రైవర్స్ వరకు. ఆర్టీసీడ్రైవర్స్ మొదలుకొని ఆటో డ్రైవర్స్ వరకు..అన్ని వర్గాలవారిని కలుపుకొని అందరికి చైతన్యం కలిగించేల అవగాహనా కార్యక్రమలు నిర్వహించం అన్నారు. రహదారి భద్రత ముగింపు సమావేశంలో జిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి ఆర్. టి. ఏ. కార్యాలయం లో సభను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలను, క్విజ్, డిబేట్,ముగ్గుల పోటీ విజేతలను, రోడ్ భద్రత మాసోత్సవలలో అత్యుతమ ప్రదర్శన చేసిన పోలీస్ కళాబృంద సభ్యులను, రవాణా శాఖ సిబ్బందిని ప్రశంసాపత్రాలు, హెల్మెట్ ద్వారా సత్కరించారు. మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాస్ ప్రసంగిస్తు రహదారి భద్రత ముగింపు సమావేశాలు సజావుగా జాగరగటానికి సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృత్ఞతలు తెలిపారు.

# వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

**- మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, 44 వ వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్**



**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 31** వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని, నాణ్యమైన బ్రాండెడ్ దుస్తుల అమ్మకం ద్వారా మంచి పేరు సంపాదించాలని మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నాడు 44 వ వార్డులో కొత్త బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆర్ లియన్ న్యూ ట్రెండ్స్ వస్త్ర దుకాణాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం రద్దిగా వుండే ఎంజి రోడ్ లో యువత మరియు పిల్లల కోసం ఆధునిక బ్రాండెడ్ షోరూం ప్రారంభించడం హర్షణీయమని అన్నారు. వ్యాపార వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా వుంటుందని అన్నారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ షోరూం యజమానులు వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా పట్టణంలోనే షోరూం ఏర్పాటుచేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎడ్ల వీరమల్లు గంగా భవాని, దుకాణ యజమానులు అక్కినపల్లి జానకిరాం, బత్తుల సుభాషిణి రెడ్డి, రేపాల సుధీర్ రెడ్డి, రేపాల దేవేందర్ రెడ్డి, ఎల్గూరి వెంకటేశం గౌడ్, కొప్పుల రాంరెడ్డి, జంగిలి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరిన వరి నారు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



**చెన్నూర్/జనవరి 31 (తెలంగాణ పత్రిక):** మందమరి మండలంలోని శంకర్ పల్లి గ్రామ శివారులో వరి నాట్లు వేస్తున్న పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి సందర్శించారు. పొలాలలో వరి నాట్లు వేస్తున్న మహిళ కూలీలకు ముదిరిన వరి నారును నాటే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరిన వారి నారును నాటుకు వాడుతున్నప్పుడు దగ్గరగా దగ్గరగా అనగా వారి మొక్కకు మొక్కకు మధ్య ఐదు నుంచి ఆరు ఇంచుల దూరం పాటించాలని ఒక దుబ్బకు రెండు నుంచి మూడు కుదుళ్ల కంటే ఎక్కువ వాడ రాదని అదే విధంగా నారు కొనలను చుంచి నాటు వేసుకున్నట్లయితే మొగి పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చని ఖర్చు తగ్గడమే కాకుండా పర్యావరణహితంగా ఉంటుందన్నారు. జింకు లోపం మొగిపురుగు అధికంగా వచ్చే అవకాశం ఉంటుందని కావున తగిన చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు అంజయ్య రాజిరెడ్డి మహిళా కూలీలు పాల్గొన్నారు.

# ఈనెల రెండవ తేదీనఅమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

**-.ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయ సిబ్బంది**



**రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 31, తెలంగాణ పత్రిక..**రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం లొ బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి రెండవ తేదీ నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆలయ సిబ్బంది శుక్రవారం నాడు ఎమ్మెల్యే నివాసంలో కలిసి ఆయనను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల మాజీ జడ్పిటిసి శ్రీమతి శ్రీ నీరటి తన్వి రాజు ముదిరాజ్,ఆలయ డైరెక్టర్లు సందనవెల్లి శ్రీనివాస్,నీరటి అశోక్ ముదిరాజ్, గుండాల లావణ్య విశ్వనాథం, ఆలయ ఈఓ రామశర్మ, ఆలయ అర్చకులు చేగొమ్మ సత్యనారాయణ మూర్తి, అవినాష్ శర్మ, రక్షిత్ గౌడ్, నీరటి నరసింహ ముదిరాజ్,వికాస్ గౌడ్, అఖిల్, శశి కుమార్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమం

**- మందకృష్ణ మాదిగ సాంస్కృతిక ప్రదర్శన సభ**



**గరిడేపల్లి,జనవరి 31(తెలంగాణ పత్రిక):**లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి నాయకులు తరలి వెళ్ళారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పిట్ట పిచ్చయ్య మాదిగ ఆధ్వర్యంలో కళా ప్రదర్శనలు వందమంది డప్పు కళాకారులతో మందకృష్ణ మాదిగ సాంస్కృతిక ప్రదర్శన సభకు సూర్యాపేట తరలి వెళ్ళారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు కడప దేవదానం,మంద భిక్షం మాదిగ,సీనియర్ నాయకుడు ఎడవల్లి బాటసారి,వీరస్వామి డప్పు కళాకారులు అమరవరపు సతీష్, వీరబాబు,శోభన్,కల్పనా, అపర్ణ,స్వరూప,సుజాత, ఎలీషా ,రేణుక,రాణి, చంద్రకళ, అనురాధ,సంధ్య,రమణ, లక్ష్మి, వీరమ్మ ,సంధ్య,కుమారి,

# బీసీల యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ

**హలో బిసి చలో వరంగల్**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టౌన్ జనవరి 31 (తెలంగాణ పత్రిక )** ఫిబ్రవరి నెల రెండవ తారీకు ఆదివారం నాడు వరంగల్ నందు జరుగు బి సి రాజకీయ యుద్ధభేరి సభ ను విజయవంతం చేయాలని కోరుతూ మన కొత్తగూడెం లోని రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర ఎన్టీఆర్ విగ్రహం ఎదురుగాయన్న బీసీ కార్యాలయం నందు ఈరోజు సాయంత్రం మూడు( 3 ) గంటలకుఅన్ని బీసీ కులసంఘాల మరియు బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ నాయకులు మల్లెల రామనాథం మాట్లాడుతూమన జెండాలు వేరైనా మన ఎజెండా బిసి .మన సంఘాలు వేరైనా మన సంగతి బిసి. మన కులాలు వేరైనా మన కుటుంబం బిసి. మన పార్టీలు వేరైనా మన పాలసీ బీసీ.కావున కొత్తగూడెం బీసీ లందరం ఫిబ్రవరి 2న జరిగే బీసీ యుద్ధభేరి సమావేశంలో పాల్గొని మన బాధ్యతను మన ఐక్యతను సమాజానికి తెలియజేద్దాం రండి నీపేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మల్లెల రామనాథం ,మిట్టపల్లి సాంబయ్య, అంకినీడు ప్రసాద్ , కురిమెళ్ళ శంకర్ , కాసోజు రామాచారి , తూముల శ్రీనివాస్ కౌటగాని శ్రీనివాస్ శ్రీనివాసు నాయుడురియాజ్ హైమద్ నాజర్ అహ్మద్ మెట్టెల సైదిబాబు బుర్ర జయమ్మ కొచ్చర్ల కమల రాణి పసుపులేటి వీరబాబు బిసి జిల్లా నాయకులు ఫాల్గుణ కుమారుతదితర బిసి ఉద్యమ నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు

# 10 మంది హెడ్ కానిస్టేబుల్ లకు ఏ.యస్.ఐ లుగా పదోన్నతి

**పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి**

**పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్)**



**తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 31**:పదోన్నతి పొందిన ఏ.యస్.ఐ లకు పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో 10 మంది హెడ్ కానిస్టేబుల్ లకు , ఏ.యస్.ఐ లుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ స్టార్ లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పని చేసి ప్రజల యొక్క మన్ననలు పొందే విధంగా పని చేయాలి అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యల అడిగి తెలుసుకొని బాధితులకు సరిఅయిన న్యాయం జరిగే విదంగా పనిచేయాలని అన్నారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని, దానిని పెంపొందే దిశగా పనిచేసి నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్,సిబ్బంది పాల్గొన్నారు.

# గంగారం ఎస్సై రవికుమార్ కుమార్తె పుట్టినరోజు వేడుకకు హాజరై, చిన్నారిని ఆశీర్వదించిన

**మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్**



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– జనవరి 31. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–** మహబూబాబాద్ జిల్లా, గంగారం ఎస్సై రవికుమార్ కుమార్తె ఫంక్షన్ కు హాజరై, చిన్నారిని ఆశీర్వదించిన, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ కుమార్ నాయక్. వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు షాజహాన్, కాంత చారి, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరంలా మారిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు



**రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 31, తెలంగాణ పత్రిక..**రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం నర్కుడ గ్రామానికి చెందిన అనంతుల(సాకలి,) వెంకటయ్య కొద్ది కాలం క్రితం అనారోగ్య పరిస్థితుల వల్ల ఆసుపత్రిలో చికిత్స పొంది అట్టి బిల్లులను సీఎం రిలీఫ్ ఫండ్ కు అర్జీ పెట్టుకోగా అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అతని తరఫున వతన కుమారుడికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు వరంలో మారాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో అందరికీ తెలియజేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల మాజీ జడ్పిటిసి సభ్యులు నిరాటి రాజు, మాజీ ఎంపీటీసీ సందనవెల్లి శ్రీనివాస్, అమ్మపల్లి ఆలయ డైరెక్టర్లు నీరటి అశోక్, గుండాల లావణ్య విశ్వనాథం, రక్షిత్ గౌడ్, నీరటి నరసింహా, వికాస్ గౌడ్, అఖిల్, నర్కుడ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండలంలో దోపిడి దొంగల హల్చల్ దొంగతనాలు చేయద్దు

**ఉపాధి కల్పిస్తా జీవితాన్ని మార్చుకోండి మీ కుటుంబాలు మీ పైనే ఆధారపడి ఉంటాయని పలుమార్లు చెప్పిన మండలం స్థానిక ఎస్సై**

**దొంగతనం చేసిన ఓ వ్యక్తి రిమాండ్ కు తరలింపు**



**ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, జనవరి 31**ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో మదేలయ్య స్వామి ఆలయం వద్ద వ్యవసాయ విద్యుత్ వైర్ ను చోరీ చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించామని ఎస్సై రమాకాంత్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రజక కులానికి చెందిన మదేలయ్య స్వామి ఆలయం వద్ద ఆలయానికి మంచినీటి కోసం కుల సంఘ సభ్యులు 8000 రూపాయల ఖర్చు చేసి 100 గజాల విద్యుత్ వైర్లు అమర్చారు. ఈనెల 28వ తారీఖున ఎవరో గుర్తుతెలియ వ్యక్తులు చోరీ చేశారని ఆలయ చైర్మన్ దీటి నరసయ్య ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో భాగంగా ఎల్లారెడ్డిపేట లోని రెండవ బైపాస్ లో వాహన తనిఖీలు చేస్తుండగా గంభీరావుపేట మండలం గజ సింగవరం రాజరాజేశ్వర కాలనీకి గ్రామానికి చెందిన శివరాత్రి శ్రీనివాస్ అనే వ్యక్తి విద్యుత్ వైర్ తో పట్టుపడ్డాడు. అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా ఎల్లారెడ్డిపేట గ్రామ మదేలయ్య స్వామి ఆలయం వద్ద చోరీ చేశానాని ఒప్పుకున్నాడు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# మైలారం బిక్షపతిని సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 31,తెలంగాణ పత్రిక..**తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26న ఇసిఐయల్ మల్లాపూర్ లో జరిగిన కార్యక్రమంలో దాదాపు 600 మంది పోటీ దారులు పాల్గొనగ శంషాబాద్ మండలం కాచారం మాజీ సర్పంచ్ మైలారం బిక్షపతి స్టేట్ 4 వ స్థానం లో నిలిచారు. ఈ సందర్భంగా మైలారం బిక్షపతిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సన్మానించారు . ఈ కార్యక్రమంలో కె చంద్రారెడ్డి,కే మహేందర్ రెడ్డి, నీరటి రాజు ముదిరాజ్, డి వెంకటేష్ గౌడ్ , బండి గోపాల్ యాదవ్, ప్రవీణ్ గౌడ్ , సందన వెల్లి శ్రీనివాస్ , నీరటీ అశోక్ ముదిరాజ్ , గుండాల విశ్వనాథం , రక్షిత్ గౌడ్, ముఖ్తర్ హుస్సేన్ లు పాల్గొన్నారు

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
### తల్లి బిడ్డల సంక్షేమం కోసం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి





**తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 31:**కేతేపల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది పనితీరు బాగుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, కేతేపల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు.సిబ్బంది అందరూ సకాలంలో ఆసుపత్రికి రావాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఆస్పత్రి ద్వారా నిర్వహిస్తున్న వైద్య సేవలపై ఆమె ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్చనతో ఆరా తీశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలతో పాటు, సాధారణ డెలివరీలు, మాతా, శిశు సంరక్షణ తదితర అన్ని అంశాల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేస్తూ బాగా పనిచేస్తుండటం పట్ల ఆసుపత్రి వైద్యులు ,సిబ్బందిని అభినందించారు. కేతపల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి అవసరమైన లేబర్ రూమ్ ను మరింత పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటామని, డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చే రహదారి వెంట లైట్లు ఏర్పాటు చేసేందుకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. ప్రసవాలకు సంబంధించి ఈ డి డి రిజిస్టర్ ను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. హై రిస్క్ కేసులు, కవలలు ,ఇతర రిస్క్ ఎక్కువగా ఉన్న కేసులను మాత్రమే ఏరియా ఆసుపత్రులు, నల్గొండ జిల్లా ఆస్పత్రికి పంపించాలని, తక్కిన వాటికి ఇక్కడే వైద్యం చేసే విధంగా చూడాలన్నారు. గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండేలా అలాగే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా పుట్టేందుకు సలహాలు, సూచనలు ఇవ్వాలని, వారు ఆకుకూరలు, బెల్లం తదితరాలు తీసుకునే విధంగా ప్రోత్సహించాలని ఆమె డాక్టర్లకు సలహా ఇచ్చారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులు, ఇతర వైద్య పరికరాలు తదితర అంశాలన్నింటిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు .అనంతరం జిల్లా కలెక్టర్ మండలంలోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్న పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర బరువు తూచే యంత్రాలు, పిల్లల వివరాలు అన్నింటిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె చిన్న పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అక్కడే విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అర్చన, డాక్టర్ దివ్య, తహసిల్దార్ మధుసూదన్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

# పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 31 పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మధ్యాహ్న భోజనాలు సిద్ధం చేసే గది, వండే విధానాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారో ఆరా తీశారు. కూరగాయలు పప్పు, కోడిగుడ్లు సిద్ధం చేస్తుండగా, నాణ్యతను తనిఖీ చేశారు. ఈ రోజు ఎందరు విద్యార్థులు, టీచర్లు హాజరయ్యారో ఆరా తీయగా, మొత్తం 84 మంది విద్యార్థులు, అందరూ టీచర్లు వచ్చారని కలెక్టర్ దృష్టికి ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ తీసుకెళ్లారు.

**విద్యార్థులకు బోధన**

స్కూల్ లోని 6వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు గదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా 10 వ తరగతి లో మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీ పాఠాలు బోధించారు. విద్యార్థులకు మ్యాథ్స్ ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. విద్యార్థులను ఉత్తేజ పరిచారు.పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను సిద్ధం చేయాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ప్రతి పాఠ్యాంశాన్ని క్షుణ్ణంగా వివరించాలని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ కూలి మృతి



**ఎలిగేడు, జనవరి31, (తెలంగాణ పత్రిక) –** మద్యానికి బానిస అయినా ఓ కూలి పురుగుల మందు తాగి మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఎలిగేడు మండల, సుల్తాన్ పూర్ లో శుక్రవారం చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు ఎస్సై సనాత్ కుమార్ తెలిపిన సమాచారం మేరకు ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ కు చెందిన గోస్కి అంజయ్య (29) అనే వ్యక్తి కరీంనగర్ లో ఓ పౌల్ట్రీ ఫారం లో కూలీగా పని చేస్తున్నాడు. అంతకుముందు సుల్తాన్ పూర్ లో ఉన్న ఆయన కొద్దికాలం మద్యానికి బానిసై ఏ పని చేయకుండా డబ్బుల కోసం ఇంట్లో అమ్మతో గొడవ పడేవాడు. కరీంనగర్ లో పౌల్ట్రీ ఫారం లో పనిచేస్తున్న ఆయన అన్న శంకర్ తమ్ముడు అంజయ్యను కరీంనగర్కు తీసుకువెళ్తే మారుతాడని అక్కడికి తీసుకువెళ్లారు. అక్కడ కూడా మద్యానికి బానిసై అంజయ్య ఎవరితో మాట్లాడకుండా ముభావంగా ఒంటరిగా ఉండేవాడని ఈనెల 29న స్వస్థలం ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ కు చెందిన అంజయ్య అదే రోజు రాత్రి ఇంట్లో మద్య మత్తులో పురుగుల మందు తాగి ఆత్మయత్నం చేసుకున్నాడు. ఉదయాన గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడు. అన్న శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పసుపు బోర్డు చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పల్లె గంగారెడ్డి..



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 31** జాతీయ పసుపు బోర్డు చైర్మన్గా పల్లె గంగారెడ్డి శుక్రవారం ఢిల్లీలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి సమక్షంలో ఆయన తొలి సంతకం చేయగా ఎంపీ ఆయనను అభినందించారు పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పసుపు రైతుల సంక్షేమం కోసం పాటుపడతానని పేర్కొన్నారు.

# నార్కోటిక్స్ డ్రగ్ స్నైపర్ డాగ్ తో తనిఖీలు



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 31:**జిల్లా ఎస్పీ ఆదేశాలతో మిర్యాలగూడ డీఎస్పీ సూచన మేరకు శుక్రవారం సాయంత్రం మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా కేంద్రం నుండి వచ్చిన ప్రత్యేక నార్కోటిక్స్ డ్రగ్ స్నైపర్ డాగ్ (జాగిలం) తో కలిసి అనుమానాస్పద ప్రాంతాలలో ఆర్టీసీ బస్టాండ్, లాడ్జి,వాహనాల తనిఖీ లు చేయడం జరిగింది.ఇందులో యస్.ఐ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఉన్నత విద్యా మనుగడను ప్రశ్నార్థకం చేస్తూ వ్యవహరిస్తున్న తీరును నిరసనగా

### రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా పార్క్ నుండి ప్రభుత్వ తీరుకు నిరసనగా మహా ర్యాలీ
### తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ కళాశాల యాజమాన్యాల ప్రతినిధి తెడ్ల ధనుంజయ



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 31:**రాష్ట్రంలో ఉన్నత విద్యా మనుగడను ప్రశ్నార్థకం చేస్తూ వ్యవహరిస్తున్న తీరును నిరసనగా ఫిబ్రవరి ఒకటో తేదీన రాష్ట్ర రాజధాని లో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన మహా ర్యాలీని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ప్రతినిధి తెడ్ల ధనుంజయ కోరారు. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ ఫీజు బకాయిల గురించి ప్రభుత్వ పెద్దలతో సంప్రదిస్తూ, నాయకులను, అధికారులకు పలు రకాలుగా విన్నవించినప్పటికీ ఫలితం లేకపోయిందని కళాశాలలు బంద్ ప్రకటించి మా నిరసన వ్యక్తం చేసిన తరుణంలో ప్రభుత్వ అధికారుల సూచన మేరకు ఉ పముఖ్యమంత్రి హామీ మేరకు ప్రకటించిన బందును ఉ పసంహరించుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా యాజమాన్యాలతోటి సమావేశం నిర్వహించి డిసెంబర్ 20 , 2024 లోపు ఫీజు బకాయిలు అందరికీ చెల్లిస్తానని, ఏ కళాశాలను కూడా వదలకుండా ఇస్తామని హామీ ఇచ్చారని ఆ వాగ్దానం నేటి వరకు అమలు కాలేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల్లో మూడు సంవత్సరాల ఫీజు బకాయిలు పేరుకుపోవడంతో యాజమాన్యాలు దిక్కుతోచని పరిస్థితిలో కళాశాలలు నిర్వహించలేక చతికిలబడుతున్నప్పటికీ ప్రభుత్వము కనికరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,ఫీజు బకాయిలను ఇచ్చి ఇవ్వనట్టుగా కేవలం 25% యాజమాన్యాలకి ఐదు శాతం ఫీజులు చెల్లించి 75 శాతం యాజమాన్యాలకి ఏమి చెల్లించకుండా కాలయాపన చేస్తూ అటు విద్యార్థుల భవిష్యత్తును, ఇటు యాజమాన్యాల భవిష్యత్తును అయోమయంలో ఉంచి రాష్ట్రంలో ఉన్నత విద్యా మనుగడను ప్రశ్నార్థకం చేస్తూ వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ఇచ్చిన పిలుపును అందరూ స్పందించి ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

# ఎస్ఐ గా సి.హెచ్ వెంకటయ్య పదవి విరమణ

### ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్)



**తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 31:**జిల్లా పోలీస్ శాఖలో యస్.ఐగా పనిచేస్తున్న సి. హెచ్ వెంకటయ్య పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ శాఖ లో 41 సంవత్సరాల పాటు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు.మీ యొక్క సేవలు అనుభవాలు పోలీస్ శాఖ కు చాలా అవసరం ఉంటాయని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు.అనంతరం వారికీ అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేసినారు.ఈ కార్యక్రమంలోపోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాదుల నుంచి పైపుల ద్వారా వస్తున్న నీటిని విడుదల చేసిన

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట జనవరి 31 (తెలంగాణ పత్రిక) మేడపల్లి మామిండ్ల చెరువు ల అయకట్టు రైతులకు యాసింగి పంటకి నీళ్లు ఇవ్వాలని రైతులు నర్సంపేట శాసనసభ్యులు మాధవరెడ్డి ని కోరగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులను వెంటనే రైతులకు నీళ్లు ఇవ్వాలని ఆదేశించగా వారం క్రితం పనులు ప్రారంభమై నేడు ఆయకట్టు రైతులకు యాసంగి పంటకు నీరు విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు నల్లబెల్లి మండల నాయకులు గ్రామ నాయకులు మెగా ఇంజనీర్లు ఆదినారాయణ శివకుమార్ ఆయకట్టు గ్రామాల రైతులు పాల్గొన్నారు



# శ్రీ సరస్వతి విద్యా నిలయంలో సామూహిక అక్షరాభ్యాసం ను విజయవంతం చేయండి




**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 31** వసంత పంచమి, చదువుల తల్లి సరస్వతి దేవి పుట్టిన రోజు సందర్భంగా సోమవారం సూర్యాపేట పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యా నిలయంలో సామూహిక అక్షరాభ్యాసం మరియు సరస్వతి మాత పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నామని శ్రీ సరస్వతీ విద్యా నిలయం కరస్పాండెంట్ యానాల వెంకట్ రెడ్డి అన్నారు. ఉదయం వేద బ్రాహ్మణోత్తములచే గణపతి పూజా, శ్రీసరస్వతీ మంత్ర ప్రయుక్త ఏకాదశీ,శ్రీగాయత్రి యజ్ఞం నిర్వహించమడును. ఇట్టి విశిష్ట పర్వదినోత్సవం నాడు నిర్వహించే పూజా కార్యక్రమం లో మీ చిన్నారులను భాగస్వాములను చేసి సరస్వతీమాత సంపూర్ణ అనుగ్రహంతో పాటు ఉత్తమ సంస్కారాలు అందించగలరని కోరుచున్నామని అన్నారు.అనంతరం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించి బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో అర్చన చేయించిన కుంకుమ మరియు అమ్మవారి ఫోటో చిన్నారులకు అందజేస్తామని,పిల్లలకు అక్షరాభ్యాసం చేయించే తల్లిదండ్రుల గోత్ర నామాలతో తమ యొక్క సమాచారం సెల్ 9848033287,9441252663 ఈ నెంబర్లు కు అందించగలరని కరస్పాండెంట్ యానాల వెంకట్ రెడ్డి తెలిపారు .

# రాష్ట్రప్రభుత్వం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



**సూర్యాపేట జిల్లా తెలంగాణ పత్రిక జనవరి 31**ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బండారు రాజా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని, అధికారికంగా నిర్వహిస్తూ పెనుగొండ క్షేత్రంలోని శ్రీ వాసవి మాతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించడం అభినందనీయమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం వాసవి మాత ఆత్మార్పణ చేసుకున్న రోజును అధికారికంగా నిర్వహించి ఆర్యవైశ్యులను గౌరవించాలన్నారు. త్వరలో జరగబోవు మున్సిపల్ గ్రామపంచాయతీ, జిల్లా పరిషత్తులో ఆర్యవైశ్యులకు ఎక్కువ స్థానాల కేటాయించాలని కోరారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తుల ఏర్పాట్లు పరిశీలన

### రూరల్ ఎస్ఐ లోకేష్



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 31:**మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామంలో ఫిబ్రవరి మూడోతేదీన జరిగే వెంకటేశ్వరస్వామి వారి 45వ వార్షిక శాంతి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ వారు భక్తుల కోసం నిర్వహిస్తున్న ఏర్పాట్లను శుక్రవారం మిర్యాలగూడ రూరల్ ఎస్సైలు లోకేష్ , వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సందర్శించి స్వామి వారి కళ్యాణం మండపం.. అన్న ప్రసాదం పంపిణీ జరిగే ప్రాంతాన్ని, వాహనాల పార్కింగ్ ప్రదేశాన్ని పరిశీలించారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుక్కడపు రామ్మూర్తి, ఈవో రామచంద్ర ప్రసాద్, ఎఎస్సై ఉమాపతి,రైటర్ సైదా నాయక్, గ్రామపెద్దలు తుమ్మల

# పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ

## -తెలంగాణబీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

**తెలంగాణ పత్రిక,హైదరాబాద్ జనవరి 31**:విదేశీ పెట్టుబడులకు తెలంగాణ స్వాగత గుమ్మంగా మారిందని తెలంగాణ స్టేట్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రానున్న రోజులలో హైదరాబాద్ మహా నగరాన్ని ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రైల్ మధ్యలో రేడియల్ రోడ్లు పారిశ్రామిక క్లస్టర్లు ఇలా అనేక అంశాలకు సంబంధించి తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలకు ముఖ్య మంత్రి రేవంత్ దావోస్ వేదికగా ఆవిష్కరించారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ 1,78,950 కోట్ల విలువచేసే పెట్టుబడులను తెలంగాణకు రావడం అంటే ఆశామాశి కాదని వీటితో దాదాపు 50 వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలు లక్ష్యాలను ప్రపంచ దిగ్గజాల ముందు ముఖ్యమంత్రి రేవంత్ స్పష్టంగా ఆవిష్కరించారని కమ్యూనికేషన్ రంగంలో శరవేగంగా వచ్చిన మార్పులను అందిపుచ్చుకోవడంలో రాజీవ్ గాంధీ సరళీకృత ఆర్థిక విధానాలతో, దేశానికి మార్గ నిర్దేశకులైన, పీవీ నరసింహారావు, అలాగే హైదరాబాదు ఐటీ రంగ విస్తరణకు చంద్రబాబు నాయుడు, తీసుకున్న చర్యలు హైదరాబాద్ ఒక మహానగరంగా విస్తరించడానికి విస్తృతమైన మౌలిక సదుపాయాలు కల్పించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి లాంటి నేతలు చూపిన బాటను కొనసాగిస్తామని దేశాన్ని ఐదు ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దాలని ప్రధానమంత్రి సంకల్పానికి తెలంగాణ వంతుగా నిలబడతామని దావోస్ లో రేవంత్ రెడ్డి స్పష్టం చేయడం స్వాగతిస్తున్నామని అన్నారు. సరిహద్దు రాష్ట్రాలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి విషయంలో ప్రపంచంలో పోటీ పడతామని రేవంత్ రెడ్డి ప్రకటించడం అభినందనీయమని అన్నారు. అది ఒక ఎత్తు అయితే మూడు రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక అభివృద్ధి చెందాలని ఆకాంక్షించిన మూడు ప్రాంతాలలో గలగల పారే కృష్ణా గోదావరి నదులతో పోలుస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందాలని రేవంత్ రెడ్డి అనడం ఆయన అభినందనీయులని అన్నారు. పెట్టుబడులను ఆకర్షించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక స్పీడ్ అసెట్, అని కితాబు ఇచ్చారు. ముఖ్యమంత్రి దూర దృష్టితో ప్రజా ప్రభుత్వం గత ఏడాది కాలంలో అమలు చేస్తున్న ప్రణాళికలు పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగిస్తున్నాయని కొత్తగా డేటా సెంటర్లు ఏర్పాటు లేదా విస్తరణకు ఆయా సంస్థలు చొరవ చూపడానికి అది ఒక కారణం అని అన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో శరవేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అందరికన్నా ముందుగా



అందిపుచ్చుకునే హైదరాబాదులో, ప్రపంచ స్థాయి సదస్సు నిర్వహించడమే కాకుండా ప్రత్యేకంగా ఏ.ఐ. సిటీ నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆ రంగంలో విస్తరించాలని సంస్థలలో విశ్వాసాన్ని పెంచిందని హైదరాబాదు కేంద్ర బిందువుగా డేటా సెంటర్లను నెలకొల్పడానికి ఐటి కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయంటే అందుకు ప్రభుత్వ ప్రోత్సాహకం గా నిలుస్తున్న తీరు ఆయా సంస్థలకు నమ్మకం కలిగిస్తుందని అన్నారు. పొల్యూషన్ లేని హైదరాబాద్:రానున్న రోజులలో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలులో హైదరాబాద్ ముందుంటుందని ఎలాంటి వాయు కాలుష్యం లేని ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్డు టాక్స్ రిజిస్ట్రేషన్ చార్జీల మినహాయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మంచి ఫలితాలు అందిస్తోందని ఎలక్ట్రికల్ వాహనాల అమ్మకాలు పెరగడం కాలుష్యకారక వాహనాలు తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఎంతగా కట్టుబడి ఉందో అర్థం అవుతుందని, మూసి ప్రక్షాళన

కూడా హైదరాబాద్ నగర భవిష్యత్తుకు ఒక బృహత్తరమైన ప్రణాళిక, అని కొందరు కావాలని కూల్చివేతలుగా చిత్రీకరించే ప్రయత్నాలు చేసినప్పటికీ మరో వంద సంవత్సరాల పాటు హైదరాబాదు కాలుష్య రహిత పర్యావరణహితమైన నగరంగా విలసిల్లాలని చేపట్టిందే మూసి పునర్జీవన కాలుష్య కాసారంగా మారిన మూసిని ప్రక్షాళన చేసి ఈ మహానగర నీటి అవసరాలను తీర్చడమే కాకుండా నల్లగొండ జిల్లా ప్రజల సాగునీరు వంటి విషయాలతో ముడిపడిన అంశంగా దావోస్ వేదికపై ముఖ్యమంత్రి వివరించడం అమోఘం అని నూతి శ్రీకాంత్ పేర్కొన్నారు. తమిళనాడులో ఆ రాష్ట్రానికి సంబంధించిన ఏదైనా ఒక సమస్య తెరమీదికి వస్తే ఆ రాష్ట్రంలో రాజకీయ పార్టీలన్నీ ఒకే వేదికపై వస్తాయని తెలంగాణలోనూ ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధి పునర్నిర్మాణంలో కలిసి రావాలని అనుభవంతో కూడిన అభిప్రాయాలు సలహాలు

సూచనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ప్రతిసారి అంటుంటారని, ప్రపంచ పటంలో తెలంగాణ హైదరాబాద్ లు ఉండాలని అందరూ ఆకాంక్షించాలి. పెట్టుబడులు వస్తున్నాయి అంటే హర్షించాలి. పోటీ ప్రపంచంతో ఈ మాట అనాలంటే ఎంతో దూర దృష్టి ధైర్యం కావాలి. మార్గ నిర్దేశం చేసే శక్తి సామర్థ్యాలు ఉండాలి తెలంగాణ అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధించడానికి జరుగుతున్న ప్రయత్నాలను మనస్ఫూర్తిగా స్వాగతిద్దాం. "కలిసి రాని వారిని ఏం చేస్తాం వారి ఇష్టం వారు కేవలం ఫామ్ హౌస్ లకే పరిమితం". పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ మారుతున్నది. అనేదానికి మనం గర్వపడదాం. తెలంగాణ పునర్నిర్మానణికి అంకితం అవుదామని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

# గసగసాలతో గంపెడు ప్రయోజనాలు..

## వీటితో ఎన్నో సమస్యలు పరార్?



సాధారణంగా అందరి వంటింట్లో మసాలా దినుసులు తప్పకుండా ఉంటాయి. ఇవి వంటలకు రుచి అందించడమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగిస్తాయి. మసాలా దినుసుల్లో ఒకటి గసగసాలు. ఇవి మంచి పోషక విలువలను కలిగి ఉంటాయి. రోజు వారి ఆహారంలో భాగంగా గసగసాలను చేర్చుకోవడం అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. శరీరంలోని కణాల వాపు తగ్గడానికి, గుండె ఆరోగ్యం పనితీరు మెరుగుపరచడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. ఇన్ని లాభాలు ఉన్న గసగసాల గురించిన మరిన్ని ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

భారతీయులు గసగసాల ప్రత్యేకత తెలుసు. వంట రుచిని ఇవి మార్చేస్తాయి. గసగసాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వంటగదిలో గసగసాలు అందరికీ సుపరిచితమే. కానీ గసగసాలు వంట చేయడానికి మాత్రమే ఉపయోగపడతాయనుకుంటాం.. కానీ గుండె జబ్బులు, జీర్ణక్రియ, జుట్టు, చర్మ సమస్యలు, నిద్రలేమి, మధుమేహం, ఎముక అసాధారణతలు, నరాల సమస్యలు వంటి అనేకవ్యాధులకు చికిత్స చేసే ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటాయి గసగసాలలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు, పోషకాహారాలు ఉన్నాయి. 100 గ్రాముల మొత్తం గసగసాలలో కింది పోషకాలు ఉంటాయి.. పోషకాల మొత్తం శక్తి 536 కేలరీలు, ప్రోటీన్ 21.43 గ్రాములు, లిపిడ్ (కొవ్వు) 39.29 గ్రా, కార్బోహైడ్రేట్ 28.57 గ్రాములు, ఫైబర్ 25 గ్రాములు, చక్కెర 3.57 గ్రాములు, కాల్షియం 1,250 మిల్లీగ్రాములు, ఐరన్ 9.64 మి.గ్రా, మెగ్నీషియం 357 మి.గ్రా, జింక్ 8.04 మి.గ్రా ప్రధానంగా 3 రకాల గసగసాలు ఉన్నాయి. అవి తెల్ల గసగసాలు (వంట కోసం ఉపయోగించే ఆసియా లేదా భారతీయ గసగసాలు అని పిలుస్తారు), బ్లూ గసగసాలు (యూరోపియన్ గసగసాలుగా పిలుస్తారు, బ్రెడ్, ఇతర మిఠాయిలో ఉపయోగిస్తారు), ఓరియంటల్ గసగసాలు (ఓపియం గసగసాలు అని పిలుస్తారు.

**నిద్రలేమి నుండి ఉపశమనం :** గసగసాలలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఒత్తిడి ఉపశమనం, ప్రశాంతమైన నిద్రకు దారితీస్తుంది. పడుకునే ముందు పాలలో గసగసాల టీ లేదా గసగసాల పేస్ట్ వేసి తాగడం వల్ల శరీరంలో మెటబాలిజం పెరిగి నిద్ర వస్తుంది. ఇది నిద్రలేమి వంటి సమస్యను నయం చేస్తుంది.

**మహిళల్లో వంధ్యత్వం :** స్త్రీలలో వంధ్యత్వాన్ని నివారించడంలో గసగసాలు, దాని నూనె చాలా మేలు చేస్తాయి. బ్లైడ్ ఫెలోపియన్ ట్యూబ్స్ ఫలదీకరణ గుడ్డు గర్భాశయ గోడకు అటాచ్ చేయకుండా నిరోధిస్తుంది. గసగసాలతో ఫెలోపియన్ ట్యూబ్‌లను ఫ్లష్ చేయడం ద్వారా,ఏదైనా శిధిలాలు లేదా శ్లేష్మ కణాలు కరిగి, అడ్డంకిని తొలగిస్తాయి. తద్వారా సంతానోత్పత్తి అవకాశాలు పెరుగుతాయి. గసగసాలలోని నార కామోద్దీపన లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది లిబిడోను పెంచుతుంది. లైంగిక జీవితాన్ని మెరుగుపరుస్తుంది.

**జీర్ణక్రియలో సహకరిస్తుంది :** ఫైబర్ పుష్కలంగా ఉండే గసగసాలు జీర్ణక్రియను ప్రోత్సహించడానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఇది ఆహారం నుండి పోషకాలను గ్రహించడాన్ని పెంచుతుంది. ఇది మలబద్ధకాన్ని నయం చేస్తుంది. మలద్వారం ద్వారా వ్యర్థ పదార్థాలను సులభంగా వెళ్లేలా చేస్తుంది.

**గ్రహణ సామర్థ్యాన్ని పెంపొందించడం:** గసగసాలలో ఐరన్ పుష్కలంగా ఉన్నందున, అవి సహజంగా రక్తాన్ని శుద్ధి చేస్తాయి. రక్తంలో ఎర్ర రక్త కణాలు,హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతాయి. మెదడుకు ఆక్సిజన్, ఎర్ర రక్త కణాల తగినంత సరఫరా న్యూరోట్రాన్స్మిటర్ల ఉత్పత్తిని నియంత్రించడానికి, అభిజ్ఞా శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. దీని ద్వారా మతిమరుపు వంటి సమస్యలు తగ్గుతాయి.

**గుండెను ఆరోగ్యంగా ఉంచడం:** గసగసాలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి.మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఇందులోని ఒలీక్ యాసిడ్ రక్తపోటును తగ్గిస్తే, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్ గుండెకు మరింత మేలు చేస్తుంది. ఇది గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం:** గసగసాలలో ఖనిజాలు, జింక్ పుష్కలంగా ఉన్నాయి. ఇవిఎముక ఖనిజ సాంద్రతను పెంచుతాయి, ఎముకలు,బంధన కణజాలాలను బలోపేతం చేస్తాయి. ఎముక పగుళ్ల నుండి రక్షిస్తాయి. ఇందులోని మాంగనీస్ ఎముకలలో కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. తద్వారా ఎముకలు దెబ్బతినకుండా కాపాడుతుంది.

**చర్మం, జుట్టు ఆరోగ్యం :** గసగసాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. చర్మం, జుట్టు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే చర్మం మంట, స్కాల్ప్ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గసగసాలలోని అధిక మొత్తంలో లినోలిక్ యాసిడ్ దురద, కాలిన గాయాలు, స్క్రాప్‌ల చికిత్సలో చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. గసగసాల పేస్ట్‌ను ఫేస్ మాస్క్‌గా ముఖానికి అప్లై చేయడం వల్ల మొటిమలు తొలగిపోయి, శుభ్రమైన, మెరిసే చర్మాన్ని అందిస్తాయి. మీ అందాన్ని మెరుగుపరుస్తుంది.

బరువు తగ్గేందుకు..బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా గసగసాలు తినాలి.గసగసాలలో ప్రొటీన్, ఫైబర్, ఎనర్జీ, కార్బోహైడ్రేట్స్, ఐరన్, కాల్షియం, జింక్, విటమిన్ బి-6, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్, మెగ్నీషియం, ప్రొటీన్ వంటి పోషకాలు ఉన్నాయి. గుండె, జీర్ణవ్యవస్థ, జుట్టు, చర్మం, నిద్రలేమి, మధుమేహం, ఎముకలు, నరాల సమస్యలతో సహా అనేక వ్యాధులలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది.

**ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:** గసగసాలలో కాల్షియం ,కాపర్ ఎక్కువగా ఉంటాయి. మీ ఎముకలు బలహీనంగా ,నొప్పిగా ఉంటే గసగసాలు తినడం మంచిది. గసగసాలు ఎముకలను బలపరుస్తాయి. ఇందులోని మాంగనీస్ ప్రొటీన్ కొల్లాజెన్ ఏర్పడటానికి సహాయపడుతుంది. ఇది తీవ్రమైన ఎముక నష్టాన్ని నివారించవచ్చు.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది :** గసగసాలలో బయోయాక్టివ్ పదార్థాలు ,యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. బలమైన యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలతో, జింక్ జ్వరం, చలి, గొంతు నొప్పి ,ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌లను నివారించడంలో అత్యంత ప్రభావవంతమై నది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. గసగసాలలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

# మరో రైలు ప్రమాదానికి భారీ కుట్ర..?

## ట్రాక్‌పై బరువైన సిమెంట్ దిమ్మెలు



ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో రైలు పట్టాలపై సిలిండర్ పెట్టి రైలును పట్టాలు తప్పించేందుకు దుండగులు యత్నించిన ఘటన మరవక ముందే అలాంటి ఘటనే తాజాగా మరొకటి చోటు చేసుకుంది. రాజస్థాన్‌లోని అజ్మీర్ లో రైలు ప్రమాదానికి దుండగులు భారీ కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. ఫులేరా -అహ్మదాబాద్ రూట్‌లో రైలు ట్రాక్‌పై దుండగులు సుమారు 70 కేజీల బరువైన సిమెంట్ దిమ్మెనుఉంచారు. దీంతో రైలు సిమెంట్ దిమ్మెను ఢీ కొట్టుకుంటూ ముందుకు దూసుకె ళ్లింది. ఈ ఘటనలో రైలు ఇంజిన్‌తోపాటు కొంత భాగం దెబ్బతిన్నది. ఈ ఘటనపై లోకో పైలట్ ఆర్పీఎఫ్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ప్రమాద ప్రాంతంలో విరిగిన సిమెంట్ దిమ్మె భాగాలను గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, రెండురోజుల క్రితం యూపీలో భివాండి-ప్రయాగ్‌రాజ్ కాళిందీ ఎక్స్‌ప్రెస్‌కు కాన్పూర్‌లో పెను ప్రమాదం తప్పిన విషయం తెలిసిందే. ట్రాక్‌పై ఉంచిన గ్యాస్ సిలిండర్‌ను రైలు ఢీకొంది. అయితే రైలుకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. రైలును పట్టాలు తప్పించడానికి జరిగిన విద్రోహ చర్యగా దీనిని భావిస్తున్నామని, ఘటనా స్థలిలో ఒక పెట్రోల్ బాటిల్, అగ్గిపెట్టెను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రి 8.20 గంటలకు రైలు అతివేగంతో వెళ్తుండగా, పట్టాలపై ఎల్పీజీ సిలిండర్ ఉండటాన్ని గమనించిన లోకో పైలెట్ ఎమర్జెన్సీ బ్రేకులు ప్రయోగించారు. అయినప్పటికీ రైలుసిలిండర్‌ను ఢీకొనడంతో అది పట్టాలకు దూరంగా ఎగిరిపడింది. ఘటనపై కేసు నమోదైందని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీస్ అధికారి చెప్పారు.

# కంటి ఆరోగ్యం జాగ్రత్త



అత్యంత ప్రధానమైనవే అయినప్పటికీ రోజువారీ పనుల్లో పడిపోయి కండ్ల ఆరోగ్యం గురించి మనం అంతగా పట్టించుకోం. అయితే, గంటల తరబడి డిజిటల్ తెరలకు అతుక్కుపోవడం, బల్బుల కాంతిలో గడపడం, ఆధునిక జీవనశైలి మన కండ్ల ఆరోగ్యానికి హాని చేస్తున్నాయి. మొదట్లో ఏమంత ఇబ్బందిగా అనిపించకపో యినా ఈ అలవాట్లు దీర్ఘకాలంలో కంటి సమస్యలకు అంటుకడతా యని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కంటి సమస్యలకు కారణమయ్యే కొన్ని అలవాట్ల పట్ల శ్రద్ధ చూపాలని సలహా ఇస్తున్నారు.

**డిజిటల్ తెరల దెబ్బ:** స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల తెరలను గంటల తరబడి చూస్తుండటంతో కండ్లు ఒత్తిడికి గురవుతాయి. దీంతో పొడిబారడం, మంట, చూపులో సమస్యలు మొదలైనవి తలెత్తుతాయి. ఇవన్నీ అలా ఉంచితే తెరల నుంచి సోకే బ్లూ లైట్ మన నిద్రా చక్రం మీద దుష్ప్రభావం చూపుతుంది. డిజిటల్ పరికరాల వాడకం తప్పనిసరి కాబట్టి, 20 20 20 నియమాన్ని పాటించాలి. ప్రతి ఇరవై నిమిషాలకోసారి ఇరవై సెకండ్లు విరామం తీసుకోవాలి. ఓ ఇరవై అడుగుల దూరంలో ఉన్న వస్తువును చూడటమే ఈ విధానం. చిన్నపిల్లలు అదేపనిగా డిజిటల్ తెరలకు అతుక్కుపోతే హ్రస్వదృష్టి సమస్య తలెత్తుతుంది. కాబట్టి, ఆరుబయట ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

**సమస్య నిర్లక్ష్యం:** తలనొప్పి, ఎక్కువ రోజులు కండ్లు పొడిబారడం, అలసిపోయినట్టు ఉండటం మొదలైనవి తీవ్రమైన కంటి సమస్యలకు తొలి సంకేతాలు. వీటిని నిర్లక్ష్యం చేస్తే మరిన్ని సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి కండ్లలో అసౌకర్యంగా ఉన్నా, చూపులో ఇబ్బందిగా అనిపించినా కండ్ల డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. నిర్లక్ష్యం చేయకూడదు.

**రక్తంలో చక్కెర.. రక్తపోటు:** ఆరోగ్యకరమైన శరీరంతోనే ఆరోగ్యకరమైన కండ్లు సాధ్యమవుతాయి. ఒకవేళ మధుమేహం, అధిక రక్తపోటు ఉంటే కండ్ల మీద దుష్ప్రభావం పడుతుంది. మధుమేహ రోగుల్లో కంటి శుక్లాలు, గ్లకోమా, డయాబెటిక్ రెటినోపతీ, కంటి ఇన్ఫెక్షన్లు తలెత్తే ముప్పు ఎక్కువ. కాబట్టి రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయులు, కొలెస్ట్రాల్ స్థాయులను అదుపులో పెట్టుకోవడం అత్యవసరం.

**సొంతవైద్యం వద్దు:** కండ్లకు ఏదైనా ఇబ్బంది వస్తే డాక్టర్ దగ్గరికి వెళ్లకుండా మనకు తెలిసిన వైద్యమో, తెలిసినవాళ్లు చెప్పిందో చేసేసుకుంటూ ఉంటాం. ఇక స్థానిక మందుల దుకాణానికి వెళ్తే కంటిమంట, అసౌకర్యానికి మామూలు డ్రాప్స్ ఇస్తాడు. అయితే, వీటిలో స్టెరాయిడ్స్ ఉండే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంలో ఇవి కండ్లకు హానిచేస్తాయి. కాబట్టి, కంటి డాక్టర్ సూచించిన డ్రాప్స్ మాత్రమే వాడాలి.

**అల్ట్రావయోలెట్ కిరణాలు:** సూర్యుడి కాంతిలో అల్ట్రావయోలెట్ (యూవీ) కిరణాలు కూడా ఉంటాయి. తగిన జాగ్రత్తలు తీసుకోకుండా ఎండలో తిరిగితే కాలం గడిచేకొద్దీ కండ్లలో శుక్లాలు, మాక్యులర్ డిజనరేషన్ (వయసు పెరిగే కొద్దీ తలెత్తే దృష్టిలోపం) లాంటి సమస్యలు తలెత్తుతాయి. సన్ గ్లాసెస్ వాడటం వల్ల అల్ట్రావయోలెట్ కిరణాల నుంచి కండ్లను రక్షించుకోవచ్చు. మనం వాడే సన్‌గ్లాసెస్ కూడా యూవీ ఏ, యూవీ బీ రేడియేషన్ నుంచి కూడా రక్షణను ఇచ్చేవై ఉండాలి.

**సిఫారసు చేయని అద్దాలు:** కంటి చూపు బాగుండాలన్నా, కంటి సమస్యల తొలి సంకేతాలను గుర్తించాలన్నా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలి. అయితే, చాలామంది వీటి గురించి అంతగా పట్టించుకోరు. తమ చూపు బాగానే ఉందనుకుని కంటి అనారోగ్య లక్షణాలను నిర్లక్ష్యం చేస్తారు. మరో విషయం డాక్టర్లు సూచించిన కళ్లద్దాలు వాడకపోతే సమస్య ముదిరిపోతుంది. కాబట్టి, కంటి ఆరోగ్యం కాపాడుకోవడానికి నలభై లోపువాళ్లయితే రెండేండ్లకోసారి, నలభై దాటితే ఏడాదికోసారి పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి.

# కొలొస్ట్రమ్.. గొప్ప ఫుడ్ సప్లిమెంట్!



కొలొస్ట్రమ్ పేరు మనకు అంతగా పరిచయం లేకపోవచ్చు. కానీ, ఆవు ముర్రుపాలు లేదా జున్నుపాలనే ఇంగ్లిష్‌లో కొలొస్ట్రమ్ అంటారు. దూడకు జన్మనిచ్చిన తర్వాత ఆవు పొదుగు నుంచి కొన్ని రోజులపాటు విడుదలయ్యే ముర్రుపాలను 'ద్రవరూప బంగారం' (లిక్విడ్ గోల్డ్)గా భావిస్తారు. ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, యాంటిబాడీస్ పుష్కలంగా ఉండే ఆవు ముర్రుపాలు మన శరీర కణాల మరమ్మతు, గాయాలు మాన్పడం, రోగ నిరోధక వ్యవస్థ, పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయని వివిధ అధ్యయనాల్లో వెల్లడైంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న ముర్రుపాలను భారతదేశంలో వేల సంవత్సరాల కిందటే ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించారు. వీటిపై శాస్త్రీయ అధ్యయనం 1799లో క్రిస్టఫ్ విల్‌హెల్మ్ హూఫ్‌లాండ్ నిర్వహించాడు. మన ఆరోగ్యానికి అండగా నిలిచే ఆవు ముర్రుపాలు ఇప్పుడు పొడి, ట్యాబ్లెట్ల రూపంలో సప్లిమెంట్లుగా దొరుకుతున్నాయి. వీటి మేలు గురించి తెలుసుకుందాం.

అథ్లెట్ల ప్రదర్శన మెరుగుపడటానికి, వాళ్లు గాయాల నుంచి త్వరగా కోలుకోవడానికి కొలొస్ట్రమ్ సాయపడుతుంది. కొలొస్ట్రమ్‌లో ఇమ్యునోగ్లోబ్యులిన్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన రోగ నిరోధక వ్యవస్థకు గొప్పశక్తినిస్తాయి. దీంతో మనం ఇన్ఫెక్షన్ల బారినపడే ముప్పు తగ్గుతుంది. రోజుకు ఒకటి చొప్పున కొలొస్ట్రమ్ సప్లిమెంట్ తీసుకునే 79 శాతం మంది లాలాజలంలో యాంటి బాడీస్ మోతాదు పెరిగినట్టు పరిశోధకులు గుర్తించారు. అలా ఈ సప్లిమెంట్లు మన శ్వాసనాళాన్ని ఇన్ఫెక్షన్ల బారినపడకుండా నివారిస్తాయట. అంతేకాదు.. కొలొస్ట్రమ్‌లో లాక్టోఫెరిన్, లైసోజైమ్ అనే యాంటిమైక్రోబియల్ (సూక్ష్మజీవి నిరోధక) ప్రొటీన్లు ఉంటాయి. ఇవి ఎన్నో ఇతర ఇన్ఫెక్షన్ల నుంచి మనకు రక్షణను ఇస్తాయి. అయితే కొలొస్ట్రమ్ సప్లిమెంట్లను పాలంటే అలర్జీ ఉన్నవాళ్లు కొంచెం ఆలోచించి తీసుకోవాల్సి ఉంటుంది. పైగా వీటికి అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) నుంచి అనుమతులు కూడా రాలేదు. ఇక ఈ సప్లిమెంట్లు మోతాదు మించితే కడుపు ఉబ్బరం, డయేరియా లాంటి జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. చిన్నపిల్లలు, బాలింతలు వీటిని తీసుకోకూడదు. ఎవరైనా సరే డాక్టర్ల సలహా మేరకే సప్లిమెంట్లను తీసుకోవాలి. కొలొస్ట్రమ్‌కు ఇదే నియమం వర్తిస్తుంది.